ఈనాడు
ఖమ్మం
ఆదివారం 31 డిసెంబరు 2017 16 పేజీలు

ఏటా 20 శాతం యువత కొత్తగా మద్యానికి అలవాటు

మత్తులో ముంచే రోజు





నూతన సంవత్సర వేడుకలే అందుకు వేదిక

ఖమ్మం క్రీడలు, న్యూస్‌టుడే

మద్యం మత్తు లక్ష్యాలను దూరం చేస్తోంది.. సరదాగా ప్రారంభమయ్యే ఈ అలవాటు వ్యసనంగా మారుతుండడంతో బంగారు భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేస్తోంది. విద్యార్థి దశలో మద్యానికి అలవాటు పడి చదువులకే దూరమైన వారు కొందరైతే, ఉద్యోగ లక్ష్యాలకు దూరమైన వారు ఇంకొందరు. రంగం ఏదైనా యువత మద్యం అలవాటు తర్వాత ఆయా రంగాల్లోని నిర్ణయించిన లక్ష్యాలకు దూరమవుతున్నారని పలు నివేదికలు తేటతెల్లం చేస్తున్నాయి. విద్యార్థి దశలో ఉన్న వారికి మద్యం ఎలా అలవాటు అవుతోందనే కోణంలో జరిపిన పరిశీలనలో నూతన సంవత్సర వేడుకలు దీనికి వేదికవుతోందనే విషయం అందరినీ విస్తుగొలుపుతోంది. ఆబ్కారీశాఖ లెక్కల

మిగతా 2వ పేజీలో

ఉలిక్కిపడ్డ దమ్మపేట

ఉన్మాది ఘాతుకంతో రెండు కుటుంబాల్లో విషాదం.. 7లో





పాత మధురం.. కొత్త సుందరం

మధ్య పేజీల్లో

నిరంతర విద్యుత్తు

నేటి అర్ధరాత్రి నుంచే ఆరంభం

వ్యవసాయానికి ఇకపై 24 గంటలు సరఫరా

ఖమ్మం అర్బన్, న్యూస్‌టుడే

వ్యవసాయానికి విద్యుత్తు సరఫరా అంటే ఎప్పుడు వస్తుందో... ఎప్పుడు ఉంటుందో... ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి. అర్ధరాత్రి పొలం గట్ల వెంట అన్నదాతలు పడిగాపులు.. అష్టకష్టాలు పడ్డా పంటకు తడి ఇవ్వలేని దుస్థితి. విద్యుదాఘాతాలతో రైతుల మృత్యువాత. గతంలో ఎక్కడ చూసినా ఇవే సంఘటనలు కనిపించేవి.. వినిపించేవి. ఇక నుంచి ఈ పరిస్థితి మారనుంది. నూతన సంవత్సర కానుకగా కేసీఆర్ ప్రభుత్వం నేటి అర్ధరాత్రి నుంచి ఉభయ జిల్లాల్లో వ్యవసాయ

మిగతా 2లో



మత్తులో ముంచే రోజు

(మొదటిపేజీ తరువాయి) ప్రకారం ఉభయ జిల్లాల్లో ఏటా 20 శాతం మంది యువత కొత్తగా మద్యం అలవాటు చేసుకుంటోంది. గత ఐదేళ్లలో ఈ శాతం 15 నుంచి 20 శాతానికి పెరిగింది. కొత్తగా మద్యానికి అలవాటు అవుతున్న యువతకు నూతన సంవత్సర వేడుకలు వేదికవుతున్నాయి. ఈ సమాచారం మేరకు గతేడాది ఆబ్కారీ, పోలీసు శాఖలు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశాయి. అనుమతి లేకుండా వేడుకల్లో మద్యం సరఫరా చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరికలు చేశారు. ఇదే తరహాలో పలు కేసులు నమోదు చేశారు. ఈ ఏడాది ముందస్తుగానే ఇలాంటి హెచ్చరికలు సంబంధిత శాఖల నుంచి వచ్చాయి. మద్యం ద్వారా ఆదాయం పెంచాలనే కోణంలో ఆబ్కారీశాఖ, మందు బాబులు పెరిగితే సమస్యలు తలెత్తుతాయని నియంత్రించే కోణంలో పోలీసుశాఖ తీరు ఉంది. ఈ రెండు శాఖలు గతేడాది విచ్చలవిడి ఈవెంట్లు జరుగుతున్న చోట విస్తృతంగా దాడులు నిర్వహించారు. ఈవెంట్లు నిర్వహించే చోట మద్యం సరఫరా చేయాల్సి వస్తే రూ.5వేలు చెల్లించి అనుమతి పొందినప్పటికీ అక్కడ 20 ఏళ్లలోపు యువత ఉంటే వారిని అదుపులోకి తీసుకునేలా దాడులు నిర్వహించింది. ఈ ఏడాది కూడా ఈ విధానాన్నే అమలు చేయనుంది.

20 ఏళ్లలోపు వారికి మద్యం విక్రయాలు నేరం

20 ఏళ్లలోపు యువతకు మద్యం విక్రయించరాదని ఆబ్కారీ చట్టం చెబుతోంది. ఈ నిబంధన ప్రకారం మద్యం దుకాణాల ఎదుట ఇందుకు సంబంధించిన బోర్డు ప్రదర్శించాలి. 20 ఏళ్లలోపు వారు వాస్తే వారికి మద్యం విక్రయించడం నేరం. అలా విక్రయించిన వారిపై కేసులు నమోదు చేయాలి. ఈ విషయంలో సంబంధిత శాఖ చూసీ చూడనట్లు వ్యవహరిస్తోందనే విమర్శ ఉంది.

పెరుగుతున్న విక్రయాలు

ప్రభుత్వ నివేదికల ప్రకారం మద్యం ప్రియుల్లో యువత శాతం పెరుగుతోంది. ఈ విషయాన్ని గణాంకాలే చెబుతున్నాయి. గతేడాది డిసెంబరులో ఉభయ జిల్లాలో రూ.86 కోట్ల మద్యం విక్రయాలు జరగాయి. ఈ ఏడాది డిసెంబరు 25 నాటికే వైరా లోని మద్యం డిపోలో రూ.80 కోట్ల విక్రయాలు జరిగాయి. మరో ఐదు రోజుల్లో జరిగే విక్రయాల ద్వారా ఈసారి డిసెంబరు విక్రయాలు రూ.90 నుంచి రూ.110 కోట్ల వరకు ఉంటాయనే అంచనాలు ఉన్నాయి.

పార్టీ అంటే మద్యమేనా..

సురేష్‌కుమార్, డీసీపీ ఖమ్మం



పార్టీ అంటే మద్యం అనుకోవడం సంప్రదాయంగా మారింది. ఇలాంటి ఆలోచన నుంచి యువత బయట పడాలి. మద్యం తాగుతున్న వారు, ప్రమాదాల్లో మరణిస్తున్న వారిలో 70 శాతం యువతే ఉంటోంది. ఇది మంచి పరిణామం కాదు. చదువుకునే రోజుల్లో మద్యానికి దూరంగా ఉండే వారు జీవితకాలం దూరంగానే ఉంటారు. మద్యం అలవాటుకు నూతన సంవత్సర వేడుకలు ఒక కారణంగా అవుతున్నాయి. మేము చదువుకునే రోజుల్లోనూ ఇలాంటి ఒత్తిళ్లు వచ్చినా దూరంగా ఉన్నాం. మంచి ఉద్యోగం లక్ష్యంగా శ్రమించి సాధించాం. 'ఒకరినొకరు ఎవరూ చెడగొట్టరు.. వారు చెడిపోతే తప్ప' అనే పెద్దల మాట ఎప్పుడు మదిలో ఉంచుకొని మెలగాలి. ముఖ్యంగా యువత మద్యానికి దూరంగా ఉండాలి.

ఎప్పుడు ఏం చేస్తారో తెలియని పరిస్థితికి చేరుకుంటారు..

జి.సురేష్, న్యూరో సర్జన్



మద్యం, మత్తు మంచివి కావు. మెదడుపై ప్రభావం చూపుతాయి. ఒక రోజు మద్యం తాగిన వ్యక్తి అదుపు తప్పి ప్రవర్తిస్తాడు. అతని మెదడులో ఊహకు అందని ఆలోచనలు మొదలుతుంటాయి. ఈ పరిస్థితిలో వాహనాలు నడిపే వారు అదుపులేని వేగంతో దూసుకెళ్తారు. సహజంగానే ప్రమాదాలకు గురవడమో.. కారణమవ్వడమో జరుగుతుంది. రోడ్డు ప్రమాదాల్లో మరణించే వారిలో ఎక్కువగా మద్యపానమే కారణంగా ఉంటోంది. అదేపనిగా తాగే వారు నరాల సమస్యకు గురవుతారు. యువతలో మద్యం అలవాటు వారి శరీర, మానసిక పరిస్థితిపై ప్రతికూల ప్రభావం చూపుతాయి.

కాస్త భిన్నంగా ఆలోచిస్తే మంచి మార్పు ఉంటుంది: కంభంపాటి నారాయణ, మానసిక వైద్య నిపుణుడు



ప్రతీ పండుగ, పర్వదినాలకు కొన్ని కట్టుబాట్లు ఉన్నాయి. అలాంటి కట్టుబాట్లు లేని పర్వదినంగా జనవరి ఒకటిని మలుచుకుంటూ వచ్చారు. కొందరు వ్యాపార ధోరణిలో ఈ ప్రక్రియను మార్చారు. కొత్తగా ఏదైనా చేస్తే ఒకటో తేదీన చేయాలనే ప్రచారం కూడా ప్రబలింది. మెదడులో రివర్డ్ సిస్టమ్ అనేది ఉంటుంది. మంచి చెడుకు తేడా లేకుండా మనిషి వ్యవహరించేందుకు ఈ ప్రక్రియ మరింత ఊతమిస్తుంది. మనల్ని మనమే కాపాడుకోవాలి. అందుకు మానసికంగా సిద్ధం కావాలి. ఒకరు చెబితే తాగుతారు అంటే అతను ఎవరు ఏదిచెప్పినా చేస్తాడు. ఇలాంటి వారిలో నియంత్రణ ఉండదు. జనవరి ఒకటిన కుటుంబానికి మేలు జరిగే పనిని చేస్తాననిగానీ, ఈఏడాది పరీక్షల్లో మంచి మార్కులు తెచ్చుకొంటాననిగానీ, మంచి కొలువు, ఉపాధిని సాధిస్తానని' లక్ష్యంగా పెట్టుకోవాలేగానీ చెడు మార్గం వైపు పయనించేందుకు వేడుకలను వేదికగా చేసుకోకూడదు. జనవరి ఒకటిన ఏది చేస్తే ఏడాంతా అదే జరుగుతుందనే ప్రచారం ఉంది. అదే నమ్మకంతో తనకు, కుటుంబానికి, సమాజానికి మేలు జరిగే అంశాలను ఎంచుకోవాలి. మానసికంగా దృఢంగా ఉన్నవారు ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటారు.

తెరపై ఈనాడు

నర్తకి	ఖాకీ
వినోద	ఎంసీఏ
శ్రీతిరుమల	టైగర్ జిందాహై
ఆదిత్య	ఒక్క క్షణం
కిన్నెరసాని	2కంట్రీస్
శ్రీనివాస	హలో
శ్రీసుందర్	ప్రాజెక్ట్

చికెన్ ధరలు



వెన్‌కాబ్ (కిలో 1కి రూ.ల్లో)

బ్రాయిలర్ ఫారం ధర	91
రిటైల్ ధర	106
చికెన్ విత్ స్కిన్	148
చికెన్ స్కిన్‌లెస్	175

రామాలయం వేళలు



భద్రాచలం: ఉదయం 4.30 గంటలకు ఆలయం తలుపులు తెరచి రామయ్యకు సుప్రభాతం నిర్వహిస్తారు. ఆ తర్వాత ఆరాధన, సేవాకాలం, నివేదన ఉంటుంది. 7 గంటల నుంచి దర్శనాలు ఉంటాయి. మధ్యాహ్నం 1 గంట నుంచి 3 గంటల వరకు ఆలయం తలుపులు మూస్తారు. ఆ తర్వాత తలుపులు తెరిచాక రాత్రి 9 గంటల వరకు దర్శనాలు ఉంటాయని ఈవో ప్రభాకర శ్రీనివాస్ తెలిపారు.

అభిషేకాలు

ప్రతీరోజు(ఆదివారం మినహా) భద్రుడి మండపంలో స్వామివారి పాదాలకు అభిషేకం ఉంటుంది. ఇది ఉదయం 7 నుంచి 8.30 వరకు జరుగుతుంది. టిక్కెట్ ధర రూ.100. ప్రతీ ఆదివారం మూలవరులకు అభిషేకం జరుగుతుంది. టిక్కెట్ ధర రూ.1100. ప్రతీ శుక్రవారం లక్ష్మీతాయారు అమ్మవారి సన్నిధిలో ఉదయం 8.30 నుంచి 9 వరకు అభిషేకం ఉంటుంది. టిక్కెట్ ధర రూ.100. ప్రతీ మంగళవారం ఆంజనేయస్వామి వారికి అభిషేకం ఉంటుంది. ప్రతీ శనివారం నరసింహస్వామివారి ఆలయంలో ఉదయం 9 నుంచి 10 వరకు అభిషేకం ఉంటుంది. టిక్కెట్ ధర రూ.100.

నేడు జిల్లాలో ఎంపీ పర్యటన

ఖమ్మం బుర్హాన్‌పురం,న్యూస్‌టుడే: ఖమ్మం పార్లమెంటు సభ్యుడు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం జిల్లాలో పర్యటించనున్నారు. ఆదివారం ఉదయం పది గంటలకు మంత్రి తుమ్మలతో కలిసి కల్లూరు మండలంలోని బోడిమల్లెలో బ్రిడ్జిని ప్రారంభిస్తారు. 10.30గంటలకు పోచారం గ్రామంలో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొంటారు. 11.30గంటలకు కొణిజర్ల మండలం పల్లిపాడులో నిర్వహించిన కబడ్డీ పోటీల విజేతలకు బహుమతి ప్రదానం చేసే కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం ఖమ్మం నగరంలోని వాసవీగార్డెన్స్‌లో నిర్వహించే కన్యకాపరమేశ్వరి క్రెడిట్ సహకారం సంఘం మూడో వార్షికోత్సవంలో పాల్గొంటారు.

నిరంతరం విద్యుత్తు

(మొదటిపేజీ తరువాయి) రంగానికి 24 గంటలు విద్యుత్తు సరఫరా చేయనున్నారు.

రూ.24 కోట్లతో ఏర్పాట్లు .. వ్యవసాయానికి 24 గంటల విద్యుత్తు సరఫరా అందించేందుకు ప్రభుత్వం ఖమ్మం సర్కిల్ పరిధిలో రూ.24 కోట్లు కేటాయించింది. ఈ నిధులతో కొత్తగా ఎనిమిది విద్యుత్తు ఉపకేంద్రాలు, తొమ్మిది పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, 86 కెపాసిటర్ బ్యాంకులు ఏర్పాటు చేయనున్నారు. సర్కిల్ పరిధిలోని హైదర్‌సాయిపేట, కొంగర, కొదుమూరు, లచ్చగూడెం, పాపకొల్లు, గుండెపూడి, లక్ష్మీనరసింహపురం, పాతరెడ్డిపాలెంలలో మొత్తం ఎనిమిది ఉపకేంద్రాలు మంజూరు చేశారు. ఒక్కొక్కటి రూ.1.50-2 కోట్ల అంచనా వ్యయంతో వీటిని నిర్మించనున్నారు. త్వరలో వీటి నిర్మాణ పనులు ప్రారంభిస్తారు. మంజూరైన 9 అదనపు పవర్ ట్రాన్స్‌ఫార్మర్లలో ఇప్పటికే 5 నిర్మాణం పూర్తి చేసుకున్నాయి. మిగిలిన నాలుగు మరో వారం రోజుల్లో పూర్తి చేసుకోనున్నాయి. 86 కెపాసిటర్ బ్యాంకులలో 15 ఇప్పటికే ఏర్పాటు చేశారు. మిగిలినవి నెల రోజుల్లో ఏర్పాటు చేసేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు.

పెరగనున్న వినియోగం: నిరంతర విద్యుత్తు సరఫరాతో వ్యవసాయానికి వినియోగం భారీగా పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం సర్కిల్ పరిధిలో రోజుకు 6.3 మిలియన్ యూనిట్ల విద్యుత్తు వినియోగిస్తున్నారు. దీనిలో వ్యవసాయానికి 1.8 మిలియన్ యూనిట్లు వాడుతున్నారు. అయితే వ్యవసాయ విద్యుత్తు వినియోగం తక్షణమే రెట్టింపు అయ్యే అవకాశం ఉందని భావిస్తున్నారు. వారం రోజుల తర్వాత బోర్ల వినియోగం తగ్గి చిన్నగా విద్యుత్తు డిమాండ్ తగ్గవచ్చని అంచనా వేస్తున్నారు.

ఆటో స్టార్టర్లతో తంటా.. విద్యుత్తు ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియదని రైతులు వ్యవసాయ మోటార్లకు ఆటో స్టార్టర్లను వినియోగిస్తున్నారు. నిరంతర విద్యుత్తు సరఫరా ఇవ్వనున్నందున ఇక వీటిని తొలగించాలని అధికారులు కోరుతున్నారు. వీటివల్ల విద్యుత్తు పోయి వస్తే చాలు అవసరం ఉన్నా లేకున్నా మోటార్లు ఆన్‌అవుతాయి. దీంతో లోడ్ పెరిగి విద్యుత్తు నియంత్రికలు కాలిపోయే అవకాశం ఏర్పడుతుంది. అలాగే బోర్లలో నీరు వృథా అవుతుంది. ఒక్కోసారి అవసరం లేకుండా నీరు ప్రవహించి పంట దెబ్బతింటుంది. అలాగే బోర్లలో నీరు తగ్గి మోటార్లు కాలిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఏర్పడుతుంది. అందుకే తక్షణం ఆటో స్టార్టర్లను తొలగించాలని అధికారులు రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. ఆటో స్టార్టర్ల స్థానంలో సెల్‌ఫోన్ స్టార్టర్లను వినియోగించాలని అధికారులు రైతులకు సూచిస్తున్నారు. మోటార్లకు రూ.6వేల ఖర్చయ్యే వీటిని ఏర్పాటు చేయడం ద్వారా అవసరమైనప్పుడు కాల్ చేసి మోటారును ఆన్, ఆఫ్ చేసుకునే అవకాశం ఉంటుంది. తద్వారా నీటి వృథాను, విద్యుత్తు దుబారాను, పంటనష్టం, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవడం వంటి వాటిని నివారించే అవకాశం ఉందని అధికారులు సలహా ఇస్తున్నారు.

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మొత్తం 9,66,362 విద్యుత్తు కనెక్షన్లు ఉన్నాయి. వీటిలో వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లు ఖమ్మం జిల్లాలో 95,280, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 36,689 కనెక్షన్లు మొత్తం 1,31,969 ఉన్నాయి. ఎత్తిపోతల పథకాలకు కూడా దీనిని వర్తింపజేయనున్నారు. హైటెన్షన్ విద్యుత్తు వినియోగించే ఎత్తిపోతల పథకాలు 49, చిన్న తరహా ఎత్తిపోతల పథకాలు 244 ఉన్నాయి. వీటికి కూడా నిరంతర విద్యుత్తు సరఫరా అందించనున్నారు.

రైతులు సద్వినియోగం చేసుకోవాలి

కె.రమేష్, ఎస్ఈ, ఎన్పీడీసీఎల్



నిరంతరం వ్యవసాయ విద్యుత్తు సరఫరాకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. పెరిగే విద్యుత్తు డిమాండ్‌కు అనుగుణంగా అదనపు ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. ఆటో స్టార్టర్లను రైతులు స్వచ్ఛందంగా తొలగించాలి. నిరంతర సరఫరాను రైతులు సద్వినియోగం చేసుకోవాలి.

ఆసుపత్రుల్లో తనిఖీలు

ఖమ్మంవైద్యవిభాగం, న్యూస్‌టుడే : నగరంలోని ప్రైవేటు ఆసుపత్రుల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు శనివారం ఆకస్మిక తనిఖీలు కొనసాగించారు. జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ అలివేలు నేతృత్వంలో ఆరోగ్య శాఖ కార్యాలయ సిబ్బంది ఆసుపత్రులను సందర్శించి లోపాలను గుర్తించారు. ఆదిత్య ఆసుపత్రిలో అపరిశుభ్రవాతావరణం నెలకొంది. శస్త్రచికిత్స గదిలో కాలంచెల్లిన మందులు ఉన్నట్లు గుర్తించారు. నిపుణులైన వైద్య సిబ్బంది లేకుండా శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నట్లు గుర్తించడంతో ఆసుపత్రిని సీజ్‌చేశారు. సన్‌రైజ్ ఆసుపత్రిలో అనుమతులు తీసుకోకుండా వార్డుల్ గదికి మరమ్మతులు చేస్తున్నట్లుగా గుర్తించారు. గంగోత్రి ఆసుపత్రుల నిర్వాహకులు అధికారులు తనిఖీలకు వస్తున్న విషయాన్ని తెలుసుకొని ముందుగానే తాళాలు వేసి పారిపోయారు. దీంతో తాళాలపై అధికారులు సీల్ వేశారు. రాధాకృష్ణ కిడ్నీ సెంటర్లో వైద్యులు, సిబ్బంది ఎవరూ అందుబాటులో లేకపోవడంతో సీజ్ చేశారు. మురళీకృష్ణ ఆసుపత్రిలో వాడిన సిరంజీలను తిరిగి రోగులకు వినియోగిస్తున్నట్లుగా గుర్తించారు. ఆపరేషన్ థియేటర్, ల్యాబ్ నిర్వహణ అధ్వానంగా ఉందని తేల్చారు. దీంతో ఆసుపత్రికి సీల్ వేశారు. తనిఖీల్లో డీఎస్‌వో యుఎాక్, హెచ్ఈ శ్రీనివాస్, హెచ్ఎస్ శ్రీకాంత్, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

ట్రాక్టర్ పైనుంచి పడి వ్యక్తి మృతి

ముదిగొండ, న్యూస్‌టుడే: ట్రాక్టర్‌పై నుంచి పడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని గంధసిరి సమీపంలో శనివారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు... గంధసిరికి చెందిన గండ్రా రవీందర్‌రెడ్డి(45) కమలాపురం నుంచి ట్రాక్టర్ నడుపుతూ ఇంటికి వెళుతున్నాడు. గంధసిరి సమీపంలో ట్రాక్టర్ అదుపు తప్పి పత్తి పొలాల్లోకి దూసుకుపోయింది. దీంతో ట్రాక్టర్ నడుపుతున్న రవీందర్‌రెడ్డి దానిపై నుంచి కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలాన్ని ఎస్ఐ లవణ్‌కుమార్ పరిశీలించి వివరాలను సేకరించారు.



ట్రాక్టర్‌పై నుంచి పడి మృతి చెందిన రవీందర్‌రెడ్డి

వ్యవసాయ మార్కెట్ ధరలు

(క్వింటా రూ.లలో).

సరుకుపేరు	కనిష్ఠ	గరిష్ఠ
పత్తి	4000	5200
పెసలు	2600	3500
కందులు	3900	4150
వేరుసెనగకాయలు	2005	2005
మొక్కజొన్నలు	1050	1050

ఆధునిక పరిజ్ఞానంతో నేరాల నియంత్రణ

2017 వార్షిక నివేదిక విడుదల చేసిన సీపీ

ఖమ్మం నేరవిభాగం, న్యూస్‌టుడే: ఖమ్మం పోలీసు కమిషనరేట్ పరిధిలో నేరాల నియంత్రణకు ఆధునిక పని జ్ఞానం దోహదపడుతుందని ఖమ్మం సీపీ తఫ్సీర్ ఇక్బాల్ పేర్కొన్నారు. కమిషనరేట్ ఆవిర్భావం తర్వాత నేరనియంత్రణలో జిల్లా ముఖచిత్రం మారిపోయిందన్నారు. శనివారం ఇక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో 2017 వార్షిక నివేదికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు స్టేషన్లలో పారదర్శకంగా సేవలు అందించేందుకు ఫ్రీరిజిస్ట్రేషన్ ప్రక్రియను పటిష్టంగా అమలు చేస్తున్నామని చెప్పారు. అందులో భాగంగా ఈ ఏడాది 7,400 పైగా కేసులు నమోదు చేశామన్నారు. జిల్లాలో నేరాల పరిస్థితి, పోలీసు విభాగం తీసుకున్న చర్యలను వెల్లడించారు. ఖమ్మం పోలీసు కమిషనరేట్‌లో 21 లాఅండ్ ఆర్డర్ , ఒక ట్రాఫిక్, ఒక సీసీఎస్, ఒక మహిళా పోలీసు స్టేషన్ ఉండగా శాంతి భద్రతల పరిరక్షణ కోసం 1,538 మంది పోలీసు సిబ్బంది పనిచేస్తున్నారని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా నిత్యం 4,500 వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయని వివరించారు. మహిళలకు, యువతకు వైరా, సత్తుపల్లి, ఖమ్మంగ్రామీణ సబ్‌డివిజన్ల పరిధిలో షీటీమ్‌లను విస్తరించామన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ ఆశయంతో నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారిస్తూ హాక్‌ఐ అప్లికేషన్ ప్రవేశపెట్టామని, 11వేల మంది వినియోగదారులు దీనిని డౌన్‌లోడ్ చేసుకున్నారని తెలిపారు. సైబర్ నేరగాళ్ల మోసాలను అరికట్టేందుకు ఏర్పాటు చేసిన సైబర్ ల్యాబ్ ద్వారా 14కేసులను ఛేదించామని వెల్లడించారు. సమావేశంలో అదనపు డీసీపీ సురేష్ కుమార్, ఏసీపీలు గణేష్, నరేష్‌రెడ్డి, సదానిరంజన్, రామానుజం, వెంకటేశ్వర్లు, ఈశ్వరయ్య, రాజేష్, ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఖమ్మం సీపీ తఫ్సీర్ ఇక్బాల్

ప్రభుత్వానికి, ప్రజలకు వారధులుగా నిలుస్తాం: ఎస్పీ

కొత్తగూడెం నేరవార్తలు, న్యూస్‌టుడే: ప్రభుత్వానికి, ప్రజలకు వారధులుగా నిలుస్తూ రాష్ట్ర అభివృద్ధికి పోలీసులుగా తమ వంతు కృషి చేస్తున్నామని ఎస్పీ అంబర్ కిశోర్‌ఝా అన్నారు. కొత్తగూడెంలోని తన కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2017లో నూతన జిల్లాలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని కేసుల పరిష్కారంలో సఫలీకృతమయ్యామన్నారు. జిల్లా పోలీసు యంత్రాంగం ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని పని చేసినట్లు పేర్కొన్నారు. జిల్లాలో అత్యంత వైభవంగా జరిగిన శ్రీరామ నవమి, ముక్కోటి ఏకాదశి వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా హోంగార్డు దగ్గరి నుంచి పోలీసు ఉన్నతాధికారుల వరకు అందరూ సమష్టి సేవలందించారని ప్రశంసించారు. ఉత్కంఠగా సాగిన సింగరేణి ఎన్నికలను సమర్థవంతంగా నిర్వర్తించామన్నారు. జిల్లా వ్యాప్తంగా పగలు, రాత్రి దొంగతనాలను నిలువరించగలిగామని తెలిపారు. 2017లో రోడ్డు ప్రమాదాల సంఖ్య మాత్రం పెరిగిందని చెప్పారు. రహదారుల నిర్మాణాలు, మరమ్మతుల నేపథ్యంలో ప్రధాన రోడ్డు ప్రమాదాలు సంభవించినట్లు పేర్కొన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజల సమస్యలను సైతం తెలుసుకొని పూర్తిస్థాయి శాంతి, భద్రతలను అందించడానికి శ్రమిస్తున్నట్లు వెల్లడించారు. జిల్లాలో మావోయిస్టుల ప్రభావాన్ని తగ్గించడంలో జిల్లా యంత్రాంగం చేసిన కృషి ఫలించిందని తెలిపారు. రానున్న కొత్త ఏడాదిలో సైతం ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా 'ఫ్రెండ్లీ పోలీసింగ్'ను విస్తృతం చేయనున్నట్లు ప్రకటించారు. ఎప్పటికప్పుడు పోలీసుస్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదులకు సంబంధించిన, వాస్తవంగా తేలిన కేసులను డిజిటలైజేషన్ చేస్తున్నట్లు వివరించారు. సమావేశంలో అదనపు ఎస్పీ(ఆపరేషన్స్) రవీందర్, డీఎస్పీ ఎస్‌ఎం. అలీ, ఎస్‌బీ సీఐ సుబ్బారావు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ అంబర్ కిశోర్‌ఝా

ఘనంగా నిత్యకల్యాణాలు ఆరంభం



రామయ్యకు కల్యాణం నిర్వహిస్తున్న అర్చకుడు

భద్రాచలం, న్యూస్‌టుడే: భద్రాచలం రామాలయంలో ముక్కోటి ఏకాదశి ఉత్సవాల సందర్భంగా ఈ నెల 19 నుంచి నిలిచిపోయిన నిత్య కల్యాణాలు శనివారం ప్రారంభమయ్యాయి. సుప్రభాతం పలికి ఆరాధన జరిపి నామార్చనలు చేశారు. బంగారు తులసి అర్చనలు నిర్వహించారు. క్షేత్ర విశిష్టతపై సాగిన ప్రవచనం ఆధ్యాత్మికతను చాటింది. వైష్ణవ సంప్రదాయం ప్రకారం విష్వక్సేన పూజ చేసి పుణ్యాహవాచనం నిర్వహించి కంకణ ధారణ జరిపారు. కన్యాదానం చేసి ప్రవర పఠించి సీతమ్మకు యోక్త్రధారణ రామయ్యకు యజ్ఞోపవీత ధారణ చేశారు. మంగళ వాయిద్యాలు మార్మోగుతుండగా మాంగళ్యధారణ నిర్వహించి తలంబ్రాల వేడుక జరిపారు. దర్బారు సేవ పరమానందం కలిగించింది. రాపత్తు ఉత్సవాల్లో భాగంగా రామయ్య తండ్రి అంబా సత్రంలోని హరిదాస మండపానికి వేంచేసి పూజలు అందుకున్నట్లు ప్రధానార్చకులు జగన్నాథాచార్యులు తెలిపారు. ఆదివారం వేస్ట్ ల్యాండ్‌లోని వన విహార మండపానికి స్వామివారు వేంచేస్తారు. రేపు బ్రిడ్జి సెంటర్‌లోని అభయాంజనేయ స్వామివారి ఆలయంలోని శ్రీరామ దూత మండపంలో పూజలు జరగనున్నాయి. భక్తులు విశేష సంఖ్యలో తరలి రావాలని కోరారు

3.5 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

బోనకల్లు, న్యూస్‌టుడే: అక్రమంగా తరలిస్తున్న 3.5 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని శనివారం బోనకల్లులో ఎస్సై ఇంద్రసేనారెడ్డి పట్టుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు దాడి చేశారు. ఆటో ఆపి తనిఖీ చేయగా 8 సంచుల్లో తీసుకెళ్తున్న 3.5 క్వింటాళ్ల బియ్యం బయటపడింది. రేషన్ బియ్యం అని తేలడంతో ఆటోని సీజ్ చేసినట్లు చెప్పారు. ఖమ్మానికి చెందిన గాంధారి శ్రీదేవి ఈ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తునట్లు ఎస్సై తెలిపారు.



రేషన్ బియ్యాన్ని పట్టుకున్న బోనకల్లు పోలీసులు

సత్తుపల్లి

ఘనంగా రమణమహర్షి జయంతి

వేంసూరు, న్యూస్‌టుడే : భగవాన్ రమణమహర్షి జయంతి ఉత్సవాలను సత్సంఘం సభ్యులు శనివారం ఘనంగా నిర్వహించారు. రమణమహర్షి జయంతి కేకును ఎస్సై వెంకన్న, సత్సంగం సభ్యులు వై.వెంకటేశ్వర్లు కట్ చేశారు. రమణమహర్షి జీవిత విశేషాలు ఆయన బోధనలను వెంటేశ్వర్లు వివరించారు.

టీజీఏ మండల కన్వీనరుగా పూర్ణచంద్రరావు

వేంసూరు, న్యూస్‌టుడే: తెలంగాణ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ మండల కన్వీనరుగా ముళ్లగిరి పూర్ణచంద్రరావు ఎన్నికయ్యారు. శనివారం సాయంత్రం స్థానిక ఉన్నత పాఠశాలలో నిర్వహించిన తెలంగాణ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ మండల సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బలుసుపాటి వెంకటేశ్ పూర్ణచంద్రరావుకు నియామక పత్రం అందజేశారు.

విద్యార్థులకు అవగాహన సదస్సు



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సామాజికవేత్త అయ్యదేవర విజయభాస్కరరావు

సత్తుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: స్థానిక పాత సెంటర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ముందడుగు స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. వ్యక్తిత్వ వికాస నిపుణులు, సామాజికవేత్త డాక్టర్ అయ్యదేవర విజయభాస్కరరావు మాట్లాడుతూ విద్యార్థులు ఆలోచన, ఆశయంకు తగ్గ సాధన ఉన్నప్పుడే భవిష్యత్తులో లక్ష్యాలను సాధిస్తారని వివరించారు. పరీక్షలకు ఎలా సిద్ధం కావాలో వివరించారు. ప్రధానోపాధ్యాయుడు ఎన్.రాజేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మంజూరైన రుణాల పంపిణీకి రెండేళ్లా : సండ్ర

వేంసూరు, న్యూస్‌టుడే : లబ్ధిదారులకు మంజూరైన రుణాలు పంపిణీ చేసేందుకు ప్రభుత్వానికి రెండేళ్లు పడుతోందంటే సంక్షేమ పథకాల అమలుపై ప్రభుత్వ చిత్తశుద్ధిని అర్థం చేసుకోవచ్చని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో శనివారం నిర్వహించిన ఎస్సీ లబ్ధిదారుల రుణపథకాల గ్రౌండింగ్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. అలివికాని భారీ పథకాల కారణంగా సంక్షేమ పథకాలను ప్రభుత్వం విస్మరిస్తోందన్నారు. లబ్ధిదారులు వడ్డీలకు తెచ్చి బ్యాంకుల్లో డిపాజిట్లు కట్టి సకాలంలో రుణాలు అందక పలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. లబ్ధిదారుల సంఖ్య ఏటికేడు పెరగాల్సి ఉండగా తగ్గిపోతోందన్నారు. అగ్నిప్రమాదంలో ఇళ్లు కోల్పోయిన బాధితులకు ఇందిరా ఆవాస్ యోజన పథకం అమలు చేయడంలేదని, అగ్ని బాధితులకు ప్రమాద స్థలంలోనే డబుల్ బెడ్‌రూముల ఇళ్లు మంజూరు చేయాలని తాను శాసనసభలో డిమాండ్ చేసినట్లు తెలిపారు. ఈమేరకు అగ్నిబాధితుల జాబితాలు తయారు చేయాలని తహసీల్దారును కోరారు. అనంతరం ఎస్సీ లబ్ధిదారులకు రుణపథకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ జగన్నాథం, జడ్పీటీసీ సభ్యుడు బాస్యానాయక్, సర్పంచులు గోపాలకృష్ణ, రాంబాబు, శాంతామణి, సుభద్ర, ఎంపీటీసీ సభ్యులు పోతారావు, సత్యవతి, ఎంపీడీవో గోవిందరావు, తహసీల్దారు ప్రకాశరావు, ఆంధ్రా బ్యాంకు మేనేజరు సుబ్రహ్మణ్యం, డీసీసీ బ్యాంకు మేనేజరు గాంధీ తదితరులు పాల్గొన్నారు.



ఆటో పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

తల్లాడ, న్యూస్‌టుడే: తెలంగాణ ప్రభుత్వం పంపిణీ చేసిన కల్యాణలక్ష్మి చెక్కులను సద్వినియోగం చేసుకోవాలని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సండ్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ కల్యాణలక్ష్మి పథకం కింద నగదును అందిస్తున్నామన్నారు. తల్లాడ మండలంలో 100మంది లబ్ధిదారులకు చెక్కులు మంజూరు అయినట్లు తెలిపారు. వీరిలో 58మందికి చెక్కులను అందించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మూకర ప్రసాద్, సర్పంచి కోట అరుణ, రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, భద్రరాజు, తెలగారం సర్పంచి మురళీధర్‌రావు, ఎంపీటీసీ సభ్యుడు తాళ్ల జోసెఫ్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన సండ్ర

సత్తుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణ శివారు జేవీఆర్ పార్కు ఎదురుగా ఉన్న దేవాలయాలకు వెళ్లే దారిలో చేపట్టిన గ్రావెల్ రోడ్డు నిర్మాణ పనులను సత్తుపల్లి శాసన సభ్యుడు సండ్ర వెంకటవీరయ్య శనివారం పరిశీలించారు. స్థానిక ఆలయాల కమిటీ సభ్యులు రోడ్డుకు గ్రావెల్ వేసి మరమ్మతులు చేయాలని కోరడంతో సండ్ర తన నిధులు వెచ్చించి రోడ్డు నిర్మాణాలు చేపట్టారు.

ప్రతిభా పాటవ పోటీలు

సిద్దారం (సత్తుపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: మండల పరిధిలోని సిద్ధారం ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు వివిధ రకాల ప్రతిభ పోటీలు శనివారం నిర్వహించారు. చిత్రలేఖనం, చిత్రాన్ని చూసి కథ రాయడం, ఆధారాలతో కథ రాయడం, సగం కథ రాసి మిగిలిన కథకు ముగింపు చెప్పడం, క్విజ్, ఉక్తలేఖనం వంటి పోటీలు నిర్వహించారు. డైట్ శిక్షణ పొందుతున్న విద్యార్థినుల శిక్షణ ముగింపు సందర్భంగా ఈ పోటీలు నిర్వహించారు. అనంతరం నూతన సంవత్సర ముందస్తు వేడుకల్లో భాగంగా పాఠశాల ఆవరణను విద్యార్థులు రంగవల్లులతో తీర్చిదిద్దారు.

ప్రైవేటు విద్యా సంస్థలకు కొమ్ముకాస్తున్నారు

కల్లూరు, న్యూస్‌టుడే : తెలంగాణ రాష్ట్రంలో గల ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యాలకు తిరుపతిరావు కమిటీ కొమ్ము కాసేవిధంగా ఉందని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు కొరకొప్పు రామారావు ఆరోపించారు. శనివారం కల్లూరులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రైవేటు ఉపాధ్యాయులకు, ప్రైవేటు పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మేలు చేయాల్సిందిపోయి ప్రైవేటు పాఠశాలలకు మేలు చేసేవిధంగా కమిటీ నివేదిక ఉందని అన్నారు. ఇప్పటికే ఫీజులు చెల్లించలేని విద్యార్థులకు అధిక భారం పడేలా 10శాతం ఫీజు పెంపుదలపై కమిటీ నిర్ణయం ఉండటంపై ఆయన తప్పుపట్టారు. కమిటీ నివేదిక ఆందోళన కలిగిస్తోందన్నారు. కార్యక్రమంలో కాశీం, రాంబాబు, రాధ, అనిత, కృష్ణయ్య, చెన్నారావు తదితరులు పాల్గొన్నారు.

'భవనాలు ఆశచూపి కులాలను విభజిస్తున్న కేసీఆర్'

మర్లపాడు(వేంసూరు), న్యూస్‌టుడే: భవనాల ఆశలు చూపి కులాల మధ్య ఐక్యతను కేసీఆర్ దెబ్బతీస్తున్నారని టీమాస్ మేధావుల సంఘం జిల్లా కన్వీనరు డాక్టర్ బీవీ రాఘవులు అన్నారు. మండల పరిధిలోని మర్లపాడులో శనివారం నిర్వహించిన టీమాస్ మండల సదస్సులో ఆయన మాట్లాడారు. కులాల మధ్య చిచ్చుపెట్టి అధికారాన్ని కాపాడుకోవడమే పాలకుల లక్ష్యంగా మారిందన్నారు. చరిత్రలో నమ్మకూడని వ్యక్తి కేసీఆరేనని ఉదాహరణగా ఆంధ్రా వాళ్లు వెళ్లిపోతే రెండున్నర ఉద్యోగాలు వస్తాయని, దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని కల్లబొల్లి కబుర్లు చెప్పారన్నారు. వ్యక్తుల, ప్రజాసమస్యలను కులసమస్యలుగా పరిగణిస్తే అవి ఎన్నటికీ పరిష్కారం కావన్నారు. టీమాస్‌లో ప్రజా చైతన్యం సత్తుపల్లి ప్రాంతం నుంచే ప్రారంభం కావాలన్నారు. అనంతరం జిల్లా వ్యవసాయ కార్మికసంఘం అధ్యక్షుడు బత్తుల లెనిన్ మాట్లాడుతూ వచ్చే జనవరి నెల మొత్తం ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించి పరిష్కారం కోసం ఆందోళనలు నిర్వహించాలన్నారు. ఈసదస్సులో టీమాస్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు పెద్దపాక నాగభూషణం, వివిధ సంఘాల నాయకులు, సీపీఎం మండల కార్యదర్శి అర్వపల్లి జగన్మోహనరావు, మాజీ కార్యదర్శి గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.



టీమాస్ సదస్సులో మాట్లాడుతున్న రాఘవులు

తిరుప్పావై స్మరణలో మహిళలు

కల్లూరు, న్యూస్‌టుడే: స్థానిక మేజర్ పంచాయతీలోని సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో గోదాదేవి అమ్మవారు రచించి, ఆలపించిన తిరుప్పావైను స్థానిక ఆర్యవైశ్య మహిళలు 25 మంది నెలరోజులుగా నేర్చుకున్నారు. నెల రోజులపాటు పఠించే ఈసేవను శనివారం సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో వారు ప్రారంభించారు. అనంతరం తిరప్పావై నేర్పిన గురువు సౌమిత్రి రామాచార్యులను మహిళలు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సౌమిత్రి మాట్లాడుతూ... నెల రోజులపాటు ఉదయం 4 గంటల నుంచి గోదాదేవి రచించిన తిరుప్పావైలో పాశురాలు పఠించనున్నట్లు తెలిపారు.

పదోన్నతి పొందిన ఎస్.ఐ.కి అభినందన

సత్తుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: స్థానిక ఠాణాలో ఎస్సైగా పనిచేస్తున్న వసంతకుమార్ ఖమ్మం ఎస్‌బీ సీఐగా పదోన్నతి పొందటంతో భాజపా నాయకులు శనివారం ఆయనకు మిఠాయిలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. భాజపా నాయకులు కూసంపూడి రవీంద్ర, భూక్యా శ్యాంసుందర్‌నాయక్, మున్నమిశ్ర, పాలకొల్లు శ్రీను, నరేశ్ పాల్గొన్నారు.

రేజర్ల రామాలయంలో వైకుంఠ ద్వాదశి పూజలు

రేజర్ల (సత్తుపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: రేజర్ల రామాలయంలో శనివారం వైకుంఠ ద్వాదశిని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్త బృందం భజనలు చేశారు. సత్తుపల్లి, కొత్తగూడెం, పుత్రాల, మొండికుంట, లచ్చన్నగూడెంకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

సదాశివునిపాలెం (సత్తుపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: సదాశివునిపాలెం శ్రీకోదండ రామాలయంలో శనివారం ద్వాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలోని పలువురు భక్తులు శుక్రవారం నుండి శనివారం వరకు 24 గంటల పాటు రామనామ జపం చేసి, రామనామ ప్రతులను ఆలయ ప్రాంగణంలోని రామకోటి స్తూపంలో భద్రపరిచారు.



రామాలయంలో భజనలు చేస్తున్న భక్తులు

నూతన సంవత్సరం సంతోషాన్ని పంచాలి

తల్లాడ, న్యూస్‌టుడే: మద్యం సేవించి అతివేగంగా వాహనాలను నడుపుతూ ప్రమాదాలు జరిగి ఇంటి వెలుగు దీపాలు ఆరిపోవడాన్ని చూసి చలించిన చిన్నారులు వినూత్న కార్యక్రమం చేట్టారు. దాసరి వీరభద్రరావు యూత్‌క్లబ్, సేవాసంస్థ ఆధ్వర్యంలో శనివారం తల్లాడ మండలం మల్లవరంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులు మద్యం సేవించి వాహనం నడిపితే జరిగే ఆనర్థాల గురించి వివరించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో నెమ్మికంటి దామోదరప్రసాద్ మాట్లాడుతూ.. మద్యం సేవించిన వేగంగా వాహనాలు నడపడం ప్రమాదాలు జరిగి నూతన సంవత్సరం వేడుకల్లో అనేక కుటుంబాల్లో విషాదం నెలకుంటుందన్నారు. చిన్నారులు విజ్ఞప్తిని సహృదయంతో ప్రతిజ్ఞ క్కరూ ఆచరించి నూతన సంవత్సర శుభవేళ ప్రతి ఇంటిలో సంతోషాన్ని పంచాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిరాలు కోటగిరి రాధ, దుగ్గిదేవర అజయ్‌కుమార్, రాంబాబు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



మద్యం తాగి వాహనాలు నడపొద్దు అంటూ ప్లకార్డులను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

పోడు రైతులకు సీపీఎం అండ

బుగ్గపాడు (సత్తుపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: పోడు రైతులకు సీపీఎం అండగా ఉంటుందని సీపీఎం మండల అధ్యక్షుడు జాజిరి శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని బుగ్గపాడులోని పోడు రైతులతో కలిసి పోడు సాగు భూములను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2005 లోపు పోడు భూముల్లో గిరిజన, దళిత నిరుపేదలు పోడు చేసుకుని జీవనం సాగిస్తుంటే అటవీశాఖ అధికారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. కోర్టులో స్టే ఉన్న భూములకు నోటీసులు ఇవ్వడమే కాకుండా భూములు వదిలిపోవాలని ఆందోళనకు గురిచేయడం సరైన పద్ధతి కాదని, పోడు రైతులు సాగు చేస్తున్న భూముల జోలికి రావద్దని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు బండి వేలాద్రి, మేకపోతుల లాలేశ్వరరావు, యార్లగడ్డ దయానంద్‌లతో పాటు పలువురు రైతులు ఉన్నారు.



భూములను పరిశీలించి మాట్లాడుతున్న జాజిరి శ్రీనివాసరావు

సత్తుపల్లి

రేషన్ డీలర్లకు ఈ-పాస్ యంత్రాలు

పెనుబల్లి, న్యూస్‌టుడే: పెనుబల్లి మండలంలోని చౌకదుకాణాల డీలర్లకు ఈ-పాస్ యంత్రాలు, కాటాలను తహసీల్దార్ శ్రీనివాస్ శనివారం పంపిణీ చేశారు. ఈ యంత్రాల ద్వారా చౌకదుకాణంలోని నిత్యావసర సరకుల పంపిణీలో అవినీతికి అడ్డుకట్ట పడుతుందని పేర్కొన్నారు. మండలంలోని 25 చౌక దుకాణాలకు ఈ యంత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ ఏఎస్‌వో బీఎన్ సరస్వతి, డిప్యూటీ తహసీల్దారు శ్రీరాములు, డీలర్ల సంఘం నాయకులు కేఎన్ఎస్ రాజు, పి.రామారావు, చిన్నం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

వీవోఏలకు వేతనాలు పంపిణీ



చెక్కులను పంపిణీ చేస్తున్న ఎంపీపీ సరికొండ లక్ష్మీపద్మావతి

తల్లాడ, న్యూస్‌టుడే: సెర్ప్ సంస్థలో పని చేస్తున్న వీవోఏలకు విడుదల అయిన నగదును తల్లాడ ఎంపీపీ సరికొండ లక్ష్మీపద్మావతి శనివారం పంపిణీ చేశారు. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో సెర్ప్ సంస్థలో పనిచేస్తున్న వీవోఏలకు గత ఆరునెలల వేతనం రూ.18వేలను చెక్కురూపంలో వీవోఏలకు అందించారు. కార్యక్రమంలో సర్పంచి కోట అరుణ, ఏపీఎం శ్రీనివాసరావు, బి.కల్యాణి, కార్యదర్శి రమాదేవి, పాల్గొన్నారు.

తితిదే డైరీ, క్యాలెండర్ల పంపిణీ

పెనుబల్లి, న్యూస్‌టుడే: సత్తుపల్లి శాసనసభ్యుడు సండ్ర వెంకటవీరయ్య అందజేసిన తిరుమల తిరుపతి దేవస్థానానికి చెందిన డైరీ, క్యాలెంటర్లను మండల తెదేపా నాయకులు శనివారం అధికారులకు పంపిణీ చేశారు. తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో ఆర్వీ సుబ్రహ్మణ్యం, వ్యవసాయధికారిణి వాణిశ్రీ, ఏపీవో పద్మయ్యనాయుడుతో పాటు పలువురు అధికారులకు వీటిని అందజేశారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు భూపాల్‌రెడ్డి, కొప్పుల రంగారావు, కొత్తగుండ్ల అప్పారావు, మల్లెల సతీశ్ తదితరులున్నారు. 30ఎస్‌పీ44: మండల వనరుల కేంద్రంలో పీఆర్టీయు కాలనిర్ణయ పట్టికను ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో సుబ్రహ్మణ్యం

పీఆర్టీయూ కాలనిర్ణయ పట్టిక ఆవిష్కరణ

పెనుబల్లి, న్యూస్‌టుడే: పెనుబల్లి మండల వనరుల కేంద్రంలో శనివారం పీఆర్టీయూ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశంలో పీఆర్టీయు 2018 కాలనిర్ణయ పట్టికను మండల అభివృద్ధి అధికారి ఆర్వీ సుబ్రహ్మణ్యం ఆవిష్కరించారు. పీఆర్టీయు మండల అధ్యక్ష, కార్యదర్శులు టీవీ రామారావు, వనమా నాగేశ్వర్‌రావు, షేక్ సత్తార్, కొల్లయ్య, నాళ్ల సురేశ్, కె.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం

సత్తుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం సత్తుపల్లిలో ఘనంగా నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ పతాకాన్ని జిల్లా ఉపాధ్యక్షుడు పాలపాటి గోవర్ధన్ ఆవిష్కరించారు. ఎస్ఎఫ్ఐ నాయకులు శివ, విజయశ్రీ, సంధ్య, నివాస్, వరలక్ష్మి పాల్గొన్నారు.

పౌరహక్కులను కాలరాస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్

తల్లాడ, న్యూస్‌టుడే: పౌరహక్కులను కాపాడతానని నమ్మబలికిన కేసీఆర్ అధికారం చేపట్టిన తర్వాత పౌరహక్కులను కాలరాస్తూ ప్రజాస్వామ్యానికి హాని కల్గిస్తున్నారని టీమాస్ ఫోరం జిల్లా కన్వీనర్ యర్రా శ్రీకాంత్ విమర్శించారు. శనివారం తల్లాడలో టీమాస్ మండల సమావేశం తమ్మిశెట్టి శ్రీను అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో యర్రా శ్రీకాంత్ మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ, దొడ్డా కొమరయ్య భవనాలకు శంకుస్థాప చేయకుండా, గొల్ల, కురుములకు భవనాల శంకుస్థాపన ఆర్భాటంగా చేశారని విమర్శించారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లాఉపాధ్యక్షుడు తాతా భాస్కరరావు, శీలం సత్యనారాయణరెడ్డి, భూక్యా అంజయ్య, సాహెబ్ పాల్గొన్నారు.

వాసవీక్లబ్ రీజియన్ ఛైర్మన్‌గా కొత్తూరు

సత్తుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: వాసవీక్లబ్ 2018 ఇంటర్నేషనల్ రీజియన్ ఛైర్మన్‌గా సత్తుపల్లికి చెందిన వాసవీ క్లబ్ మాజీ అధ్యక్షుడు కొత్తూరు కోటేశ్వరరావును నియమించారు. జిల్లా గవర్నర్ చిదిరాల లింగయ్య నుంచి ఆయనకు ఉత్తర్వులు అందాయి. ఆయన ఎన్నిక పట్ల నగర పంచాయతీ వైస్ ఛైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావులతో పాటు పలువురు హర్షం తెలిపారు.

తాళ్లపెంటలో భూప్రక్షాళన!

తాళ్లపెంట(పెనుబల్లి), న్యూస్‌టుడే: తాళ్లపెంట రెవెన్యూలో అస్తవ్యస్తంగా ఉన్న సర్వే నంబర్లను లెక్కించి వాస్తవంగా ఆ భూములలో ఉన్న రైతుల వివరాలు నమోదు చేసే కార్యక్రమం శనివారం ప్రారంభమైంది. ఇటీవల అసెంబ్లీ సమావేశాలలో ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య తాళ్లపెంటలో రెవెన్యూ రికార్డులలో నమోదైన సర్వే నంబర్లు కాకుండా నూతనంగా వేరే నంబర్లతో వీఆర్వోలు నమోదు చేసి రికార్డులను తారుమారు చేశారని, ఆ గ్రామంలో సర్వే చేయాలని ప్రస్తావించారు. దీంతో కలెక్టర్ ఆదేశాల మేర పెనుబల్లి, కల్లూరు, తల్లాడకు చెందిన సర్వేయర్ల బృందం సర్వే ప్రారంభించింది. వాస్తవంగా 1918లో అప్పటి నిజాం కాలంలో సర్వే చేసి తయారు చేసిన నక్ష ప్రకారం 1 నంబర్ నుంచి 356 సర్వే నంబర్లలో 8440.18 ఎకరాలు ఉండాలి. కానీ ప్రస్తుతం 1 నుంచి 148వ సర్వే నంబర్ వరకు నమోదు చేస్తూ ఆ తరువాత వరుస క్రమం కాకుండా 257, 366, 370, 650 ఇలా సర్వే నంబర్లు సృష్టిస్తూ ఉన్న భూమిని వాస్తవంగా లేని సర్వే నంబర్లలో రికార్డులలో నమోదు చేస్తున్నారని ఇటీవల రెవెన్యూ గ్రామసభల్లో స్థానిక రైతులు ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య దృష్టికి తీసుకువెళ్లటంతో ఈ సమస్య వెలుగుచూసింది. దీంతో సర్వే ఆరంభించారు. దాదాపు 700 మంది రైతులు తమ భూములలో సర్వే నంబర్లు తప్పు ఉన్నాయని వాటిని సరి చేయాలని దరఖాస్తు చేశారు.



తాళ్లపెంటలో సర్వే చేస్తున్న సర్వేయర్ల బృందం

మేట్ల తొలగింపు జీవోను ఉపసంహరించుకోవాలి : వ్యకాస



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న వ్యకాస నాయకులు

పెనుబల్లి, న్యూస్‌టుడే: మేట్లను తొలగింపు ప్రక్రియను తక్షణమే నిలిపివేసి జీవో 1786ను రద్దు చేసి, పెండింగ్‌లో ఉన్న ఉపాధి బకాయిలను విడుదల చేయాలని సీఐటీయు జిల్లా కార్యదర్శి చలమాల విఠల్‌రావు డిమాండ్ చేశారు. వ్యకాస మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట వ్యకాస కార్యకర్తలు ధర్నా నిర్వహించి తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. విఠల్‌రావు మాట్లాడుతూ... పదేళ్లుగా జిల్లా వ్యాప్తంగా ఉపాధి హామీలో సుమారు 3 లక్షల మంది మేట్లు పని చేస్తున్నారన్నారు. వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి జీతాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో చిమటా విశ్వనాథం, కుంజా రాములు, కుంజా రాజమ్మ, ఎట్టి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఫీజులు పెంచుకునే అవకాశం కల్పించడం తగదు

సత్తుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రయివేటు విద్యాసంస్థల్లో 10శాతం ఫీజులు పెంచుకోవచ్చని పేర్కొనడాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని పీడీఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు శరత్ డిమాండ్ చేశారు. ఇందుకు నిరసనగా శనివారం సత్తుపల్లిలో ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తిరుపతిరావు కమీషన్ వేసిందని, ఈ క్రమంలో ఆ కమీషన్ ప్రయివేటు విద్యాసంస్థల్లో 10శాతం ఫీజులు పెంచేలా నివేదికను ప్రభుత్వానికి అందజేసిందన్నారు. ఫీజు నియంత్రణ చట్టాని పకడ్బందిగా అమలు చేయాలని, లేకుంటే ఉద్యమాలు ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు ఆదినారాయణ, సునీల్, అనీల్, విజయ్ పాల్గొన్నారు.



ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

వైభవంగా పుష్పయాగం

తల్లాడ, న్యూస్‌టుడే: స్థానిక శ్రీహనుమత్ పద్మావతీ సమేత వేంకటేశ్వస్వామి దేవాలయంలో శనివారం రెడ్డిసంఘం ఆధ్వర్యంలో మహా వైభవంగా పుష్పయాగం నిర్వహించారు. వేంకటేశ్వర స్వామికి 25రకాల సుగంధ పుష్పాలు, తులసీ దళాలతో అర్చకులు, భక్తులు పుష్పయాగంను నిర్వహించారు. దేవాలయంలో వేదమంత్రాలతో స్వామివారికి పుష్పాలను సమర్పించారు. అర్చకుల ఆధ్వర్యంలో పుష్పయాగం(హోమం) నిర్వహించారు. ఈ పుష్పయాగంలో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. దేవాలయంలో అర్చకులు పరాంకుశం విఖనసాచార్యులు, బాలకృష్ణచార్యులు, భాస్కరాచార్యులు, కార్తీకేయచార్యులు, దీవి సీతారామాచార్యులు, పుష్పయాగం జరిపించారు. కార్యక్రమంలో ఆలయకమిటీ ఛైర్మన్ గుర్రం శేషగిరిరావు, నంబూరి నారాయణరావు, దగ్గుల కృష్ణారెడ్డి, శ్రీనివాసరెడ్డి, చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.



వేంకటేశ్వర స్వామి దేవాలయంలో పుష్పయాగం

మాగ్రాజుకు సన్మానం



మాగ్రాజును సత్కరిస్తున్న ఎంపీపీ, ఎంపీడీఓ, ఈవోఆర్డీ

కల్లూరు, న్యూస్‌టుడే: కల్లూరు పంచాయతీ కార్యదర్శి రుద్రరాజు మాగ్రాజు ఉద్యోగ విరమణ సందర్భంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఆయనను ఘనంగా సన్మానించారు. ఎంపీడీవో శివకుమారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎంపీపీ వలసాల జయలక్ష్మి, పలువురు అధికారులు హాజరై ఆయనను సత్కరించారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు మాగ్రాజు దంపతులకు శాలువాలు కప్పి సన్మానించారు. ఈవోఆర్డీ గోపాలరావు, వైస్ ఎంపీపీ కొండపల్లి ఇందిర, ఈఓ శ్రీధర్‌రెడ్డి, పలువురు కార్యదర్శులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలు ఆధిరోహించాలి

తల్లాడ, న్యూస్‌టుడే: క్రమశిక్షణ, పట్టుదల, కృషి, ధైర్యం ఉంటే జీవితంలో ఉన్నత శిఖరాలను ఆధిరోహించవచ్చునని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. శనివారం తల్లాడ మండలం నారాయణపురం గ్రామంలోని లూర్థుమాత ఉన్నత పాఠశాల ఆవరణలో జాతీయ నృత్యకళాకారుడు షేక్ జానీమియా అభినందన సభను నిర్వహించారు. జానీమియా అభినందనసభ ప్రధానోపాధ్యాయిరాలు సిస్టర్ ఎలిజబెత్ తుమ్మా అధ్యక్షతన నిర్వహించారు. అభినందనసభలో ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ తెలుగు మహాసభల్లో జానీమియా నృత్య ప్రదర్శనతో అందరిని ఆకట్టుకున్నాడని వివరించారు. అనంతరం జానీమియాను శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మూకర ప్రసాద్, తెరాస మండల అధ్యక్షుడు వీరమోహన్‌రెడ్డి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, లక్ష్మారెడ్డి, సర్పంచి లక్ష్మణరావు, పాల్గొన్నారు.

విద్యార్థులకు కంచాలు పంపిణీ

కాకర్లపల్లి (సత్తుపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: మండల పరిధిలోని కాకర్లపల్లి బోడు ప్రాథమిక పాఠశాలలో శనివారం ప్రధానోపాధ్యాయుడు పానెం శ్రీనివాసరావు విద్యార్థులకు కంచాలు పంపిణీ చేశారు. తన కుమారుడు ఆదిత్య జన్మదినం సందర్భంగా ఆయన వీటిని అందజేశారు.

EENADU THE WAY CLASSIFIEDS



సిరులు కురిపించే శ్రీగంధం, ఎర్రచందనం మొక్కలను మీ పిల్లలకు ఆస్తిగా ఇవ్వండి. అన్ని రకాల శ్రీగంధం, ఎర్రచందనం మొక్కలు అతి తక్కువ ధరకే లభించును. ✆ 9177773683



Sai Kakatiya Auto Services Hyundai Authorised Service Center, GopalaPuram, Wyra Road, Khammam Since 1991. Phone: 08742-227536, Call: 9848440844

VEHICLES FOR SALE

2017 NEW ASHOK Leyland 51 Seaters 15,25,000/-. 2011 Leyland 210 Wheel Base 51 Seater 7,95,000/-. 2012 Swaraj Mazda 32 Seaters 6,95,000/-. Finance 75% available. ✆ 95333 31111.



BUSINESS OFFER

అతితక్కువ పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మిషన్‌లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం. కుమార్ ఎంటర్‌ప్రైజెస్, Rjy, ✆ 93933 32227, (నో ఛార్జెస్).

LED Lights తయారుచేస్తూ రోజూ అధిక ఆదాయం సంపాదించండి. రా మెటీరియల్ ఫ్రీ. బైబ్యాక్ అగ్రి 2yrs. No Processing Fee ✆ 7840075254/ 7210864919

కేవలం 5,000 రూ॥ హెల్త్‌కేర్, బ్యూటీకేర్, హోమ్‌కేర్ వ్యాపారాన్ని ప్రారంభించి ప్రతినెలా 20,000 to 35,000/- వరకు సంపాదించే అవకాశం. మాది భారతదేశంలోనే అతి పెద్ద సంస్థ. మా వద్ద ఎటువంటి ఫీజులు ఉండవు. ఫ్రీ ట్రైనింగ్. A.భవాని 7396892252

CCTV

** CC TV Camera Offer 4-Cameras + DVR + 1 TB HDD + BNC/DC Jacks + Power + 1 Bundle Wire + 1 Yrs. Wrty. Rs. 15,999/- Brand CP Plus, HIKVISION కంపెనీలలో లభించును. Cell: 9666285554, ఖమ్మం.*

CELLPHONES

A.R. మొబైల్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్. సెల్‌ఫోన్ హార్డ్‌వేర్ & సాఫ్ట్‌వేర్ రిపేర్ నేర్పబడును. 100% ట్రైనింగ్, సర్టిఫికెట్ ఇవ్వబడును. వినోద థియేటర్ రోడ్, ఖమ్మం. సెల్ 9963273987

READYMADE & TEXTILES

సూరత్ టెక్స్‌టైల్ హోల్‌సేల్. మావద్ద అన్నిరకముల సూరత్ సిల్క్స్, ఫ్యాన్సీ, వర్క్ శారీస్, డ్రస్ మెటీరియల్స్, నైటీస్, పెట్టీకోట్స్, బ్లౌజ్‌లు, లైనింగ్, పాల్స్, టాప్స్, లెగ్గిన్స్, ESSA బనియన్స్, డ్రాయర్స్, లుంగీలు, టవల్స్, దుప్పట్లు లభించును. సెల్ 9542737379, ఖమ్మం.





HOME TUTIONS

Venu Home Tutions. I to Inter All Subjects. EMCET, IIT, JEE, Spoken English Welcome to Tutors. Cell: 9581090860, 9059397379

DISTANCE EDUCATION

Guidence for 10th, 12th, Degree, PG, MBA, MCA, B.Ed, D.Ed, B.Tech, ITI, LLB, M.Ph, PHD St. Aloysius March Exams ✆ 9160081597/ 7093266087

Acharya Nagarjuna University Center for Distance Education B.A, B.Com, B.Sc, M.A, M.Sc, MSW, BLISC, MLISC, M.Com Sri AIMS Educational Consultancy, Wyra Road, Khammam.Cont: 9704405505

A N U C D E, B.A, B.Com, B.Sc, MA, M.Com, M.Sc, MCA, MBA, J.M.C, IT, BLISC, MLISC, MSW & All Competitive Coaching Center, MEE Acadamy, N.T.R Circle, Khammam. 9490519191, 9848460142



OLD AGE HOME

మీ ఇంటివద్ద వృద్ధులను చూసుకొనుటకు ఇంటిపని, వంటపని చేయుటకు ఆడవాళ్ళని మగవాళ్ళని 24 గం॥లు సర్వీస్సు ఇవ్వగలము. హైదరాబాద్. ✆ 97043 71576, 72860 26405.

సత్యనారాయణ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవచేయుటకు ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 96035 47766, 96035 87766.

విజయ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు ఆయా/ అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99121 73322, 99124 53322.

భవాని ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99120 68855, 99121 08855.

అమరావతి ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 97057 89955, 97058 69955.



FLAT FOR SALE

2 Bed Room flat for sale. 2 Bed Room, Flat No: 501, Aditya Enclave, Jayanagar Khammam. Contact: M.A.Khan. Cell: 73821 18999.

నవ్యాంధ్ర రాజధాని అమరావతి నందు గేటెడ్ కమ్యూనిటీలో 1BHK 10 లక్షలు, 2BHK 14 లక్షలు, 15 లక్షలు, 18 లక్షలు ఎమినిటీస్ + ✆ 81010 10169, 81010 10168.

HOUSE FOR SALE

ఖమ్మం – బల్లేపల్లి దగ్గర ఇల్లందు రోడ్‌లో 35 – 50 లక్షలు, రాపర్తినగర్ దగ్గర గణేష్‌నగర్‌లో 50 లక్షల ధరలో ఇండిపెండెంట్ హౌసెస్. 200 – 240 చ॥గ॥ ప్లాట్లలో నిర్మాణంలో గలవి అమ్మబడును. 9248123419

ఖమ్మం టౌన్‌లోని TNGO కాలనీ మరియు సాయిగణేష్ నగర్ మధ్యలో కట్టడం పూర్తి కావచ్చిన ఇల్లులు అమ్మకానికి సిద్ధంగా ఉన్నాయి. D.S. Construtions. సం॥ప్ర॥ 9866287453.

***కొత్తగూడెం** DTCP Layout నందు Reg మరియు Loan సౌకర్యంతో ఇల్లులు అమ్మకానికి కలవు. సం॥ప్ర: 9866266111, 9866200200*

***ఖమ్మం,** HYD రోడ్డులో కోదాడ క్రాస్ రోడ్ దగ్గర 200 చదరపు గజములలో నిర్మాణంలో ఉన్న హౌజెస్ 90% బ్యాంక్ లోన్‌తో అమ్మబడును. Cell: 7075802900, 7287926920*

***ఖమ్మం శ్రీసాయి** ఆదిత్య టౌన్‌షిప్‌లో (మహబూబాబాద్ వైపు) 155 గజాలు (నార్త్ ఫేసింగ్), 200 గజాలు (ఈస్ట్ ఫేసింగ్) హౌజెస్ 27 మరియు 33 లక్షలకే బ్యాంక్ లోన్‌తో అమ్మబడును. Cell: 7731054616*

కొత్తగూడెంలో 35 లక్షలు, 17 లక్షలు, 12 లక్షలు రిజిస్ట్రేషన్ ల్యాండ్ 200 గ॥, 400 గ॥ అమ్మబడును. బిల్డింగ్‌లు, ఇండ్లు, అపార్ట్‌మెంట్స్, స్థలములు, పొలములు, అమ్మాలనుకునేవారు, కొనాలనుకునేవారు. సం॥ప్ర॥ శివరావు 9395149706

ఇల్లెందు పాత బస్టాండ్‌కు దగ్గరలో No-2 బస్తి యందు మూడు బెడ్ రూములు ఇల్లు అన్ని వసతులతో కూడిన ఇల్లు అమ్మబడును. వెంటనె సంప్రదించండి. సెల్: 9100835103, 9704231345

ఖమ్మం బస్టాండ్‌కు కిలోమీటరు దూరంలో కాల్వొడ్డు దగ్గరలో 66 గజములలో గల 4 గదుల ఇల్లు దారితో కలుపుకుని మొత్తం 87 గజాలు రిజిస్ట్రేషన్ కలది 9 లక్షలకు అమ్మబడును. (నోబ్రోకర్స్) సెల్: 9618170959, 9989687686

ఖమ్మం–వరంగల్ 'x' రోడ్ మారుతి కార్ షోరూం ఎదురుగా రోడ్డుకు అతిసమీపంలో 133 గజాలు గల ఇల్లు అమ్మకమునకు కలదు. సెల్ 9492440300

ఖమ్మం రోటరీనగర్, మధురానగర్‌లో 155 గజాలు ఉత్తరం ఫేసింగ్ గల ఇండ్లు అమ్మకానికి కలవు. సెల్ 9492440300

ఖమ్మం (నాయుడుపేట సర్కిల్) Opp: PVR ఫంక్షన్ హాల్, కరుణగిరి, బైపాస్ రోడ్ గ్రేటెడ్ కమ్యూనిటీ వెంచర్ నందు 200 గజాలు గల తూర్పు ఫేసింగ్ గల Deluxe Independent Houses, 37 లక్షలు, బ్యాంకు లోన్ సౌకర్యం కలదు. నో బ్రోకర్స్. Cont: 9490408333

ఖమ్మం పాకబండ బజార్ ఉత్తర ఫేస్ 64 గజాలు మెయిన్‌రోడ్డ్ ప్లాటు అమ్మబడును. మరియు ముస్తాఫానగర్ పెట్రోల్ బంక్ ఎదురుగా పడమర ఫేస్ 96 గజాలు 2 గదుల బిల్డింగ్ ధర 14లక్షలు అన్ని సౌకర్యాలు గలది. అమ్మబడును. నో బ్రోకర్స్. సెల్: 9989915786

సువర్ణావకాశం మాజ్ కన్‌స్ట్రక్షన్స్ వారి అతి తక్కువ ధరలో 27X48, 144 చ॥గ॥లలో 2 BHK ఇండిపెండెంట్ హౌజెస్ (900 చ॥అ॥ 13 లక్షల 99 వేలు మాత్రమే. BVNR కాలనీ, ఖమ్మం నుండి కామంచికల్ రోడ్డు, మహ్మద్ ఆజరుద్దీన్, సెల్: 9440160486

ఖమ్మం PSR రోడ్, రజక వీధి నందు 170 చదరపు గజముల ఇల్లు అమ్మబడును. వివరాలకు సంప్రదించండి: 9440120594



LAND FOR SALE

ఖమ్మంజిల్లా దమ్మపేట మం॥ లింగాలపల్లి గ్రా॥లో తారు రోడ్‌కు ఆనుకొని 10 సం॥రాల వయస్సుగల 4 ఎ॥టేకు తోట (బోరు, డ్రిప్, ఫెన్సింగ్‌తో) అమ్మకం. సం॥ప్ర॥ 99490 77264.

ఖమ్మంజిల్లా తల్లాడ దగ్గరలో హైవే ప్రక్కన 4 1/2 ఎకరాలు అమ్మకమునకు కలదు. సంప్రదించండి. ✆ 98851 25422, 79892 22208.

***వైరా నుండి** మధిర వెళ్ళు మెయిన్ రోడ్డులో 1 ఎకరం 26 1/2 కుంటలు గల భూమి అమ్మకమునకు కలదు. సెల్: 9849115853, 8309891592*

134 ఎకరాల పండ్లతోట నెల్లూరు జిల్లా ఒజిలి మండలం ఆర్మేనుపాడు గ్రామం NH 15 కు దగ్గర్లో సూర్యవనం అమ్మకం. 94401 83778, 94917 79999.

PLOT FOR SALE

చెరుకూరి వారి తోట వెనుక 3200 గం॥ నాలుగు వైపుల రోడ్డు మోమినాన్ వీధిలో 147 గం॥ స్థలము అమ్మబడును. కొనగల పార్టీ మాత్రమే. ✆ 9491144619

ఖమ్మం వైరారోడ్, బాబురావు పెట్రోల్ బంక్ వెనుక భాగంలో సెంట్రల్ టవర్స్ (303) 750 sqft సింగిల్ బెడ్‌రూమ్, కప్‌బోర్డ్స్, గ్రౌండ్ వాటర్, కార్ పార్కింగ్ అన్ని వసతులతో అమ్మకానికి కలదు. సెల్ 9963265599

***ఖమ్మం, జహీరపుర** Ags స్కూల్ ఎదురు సందులో 18 వెడల్పు మరియు 32 లోతు గల 66 గజముల N/E ఫేసింగ్ ఖాళీ స్థలం అమ్మబడును. సెల్: 9347609054, 9618895606*

యాదాద్రిలో ప్రప్రథమముగా YTDA లేఅవుట్ L.P.No. 01/2016. 90 ఎక॥ HMDA నామ్స్‌ప్రకారం డెవలప్ చేయబడి 2వ తిరుపతిగా ప్రసిద్ధి చెందుతున్నది. ✆ 7095434655.

యాదగిరిగుట్టకు దగ్గరలో ఆలేరు బస్టాండుకు 4KM దూరంలో ఎర్రచందనం చెట్లు కలిగిన DTCP అప్రూవ్డ్ లేఅవుట్‌లో ప్రకృతి నిలయంలో ప్లాట్లు అమ్మబడును. ✆ 9849851044/ 9951035995

ఖమ్మంలో గల ప్రముఖ డెవలపర్స్ నందు EMI పద్ధతిలో ప్లాట్స్ లభించును. మార్కెట్ ఏజెంట్స్ (ప్రమోటర్స్) స్త్రీ/ పులు కావలెను. 9347636893, 8897540276

హైదరాబాద్ పెద్దఅంబర్‌పేట్, హయత్‌నగర్, కొహెడ, జనచైతన్య, శ్రీమిత్ర, అ॥మెట్, బాటసింగారం, తుర్కయాంజాల్, శంషాబాద్‌లో ప్లాట్లు కొనబడును. ★ రవి 9347454990/ 9849454990

ఖమ్మం, రాపర్తినగర్, రిజిస్ట్రర్డ్ ఆఫీస్ ప్రక్కన రోడ్‌లో మేకల వెంకయ్యనగర్ రోడ్ నందు తూర్పు, దక్షిణం రోడ్డు గల స్థలం 143 గజాలు, పడమర, దక్షిణం రోడ్డు గల స్థలం 200 గజాలు అమ్మకానికి కలదు. 8247334798

హయత్‌నగర్, పెద్దఅంబర్‌పేట్, కొహెడ, పసుమాముల, అబ్దుల్లాపూర్‌మెట్, బాటసింగారం, జనచైతన్య, శ్రీమిత్ర గ్రీన్‌సిటీలో ప్లాట్లు కొనబడును. ✆ 7999080956/ 9666912111

రాపర్తినగర్ IIలో 40 X 80 LRS Full కట్టిన ప్లాటు తూర్పు ఫేసింగ్ మరియు గణేష్‌నగరలో డీలక్స్ హౌస్‌లు అమ్మకానికి ఉన్నవి. Cont: 9440988031

***రాపర్తినగర్ లోపల** తూర్పు ఫేస్ 42 వెడల్పు, 61 పొడవు గల స్థలం అమ్మబడును. Cont: 9701559351*



***ఖమ్మం వైరారోడ్** బాబురావు పెట్రోల్ బంక్ వెనుక మసీదు లైన్‌లో సెకండ్ ఫ్లోర్, ఫర్నీచర్‌తో సహా హాస్పిటల్స్‌కు కాని, ఏదైనా ఆఫీసులకు కాని అద్దెకు ఇవ్వబడును. సెల్: 9912517447*

COMMERCIAL

ఖమ్మం, వైరారోడ్ ICICI బ్యాంక్ & హీరో షోరూం మధ్యగల రెండు అంతస్తులు ఒక్కొక్కటి సుమారు 2600 Sft గల భవనము ఏదైనా వ్యాపారం నిర్వహించుటకు / గోడౌన్స్‌కి విడివిడిగాగాని, మొత్తంగాగాని అద్దెకు ఇవ్వబడును. సెల్: 9347529377, 8886345544

ఖమ్మం రోటరీనగర్ వైరారోడ్ మెయిన్ రోడ్డుకు ప్రక్కన 2000 Sft కలిగిన గ్రౌండ్ ఫ్లోర్ మరియు 1st ఫ్లోర్ 600 Sft బ్యాంకులకు, షోరూమ్‌లకు చిట్‌ఫండ్స్‌కు అద్దెకు కలదు. సంప్ర: 9160428300

ఖమ్మం బస్‌డిపోరోడ్ నందు కళాంజలి ఫ్యాన్సీ స్టోర్స్ పైన 1st Floor (వినాస్ స్పా నందు) 13 x 60 కొలతలతో షాపులకు లేదా ఆఫీస్‌లకు అద్దెకు ఇవ్వబడును. సెల్: 9985287173

ఖమ్మం ZPసెంటర్, అంబేద్కర్ విగ్రహం దగ్గర గ్రౌండ్‌ఫ్లోర్ + ఫస్ట్‌ఫ్లోర్ 1800 sft గల షట్టర్స్ షాపులకు / షోరూమ్‌లకు అద్దెకు ఇవ్వబడును. సెల్ 7382664450

***ఖమ్మం రాజీవ్** గంజ్‌లో కమర్షియల్ షాపులకు, షెట్టర్ అద్దెకు ఇవ్వబడును. సెల్: 8886991997*

ఖమ్మం, బోసుబొమ్మ సెంటర్, D.C.C బ్యాంక్ ప్రక్కన 12 X 25, 13 X 25, 14 X 25 మూడు కలిపి గాని, విడివిడిగా గాని, ఆఫీస్‌లకు గాని, షాపులకు అద్దెకు కలవు. సం॥ 9440160249



ఖమ్మంలోని గట్టయ్యసెంటర్ నందు ప్రముఖ ఫ్యాన్సీ షాపు ఫర్నీచర్, కబోర్డ్స్, సరుకుతో సహా ఏకమొత్తంగా అమ్మబడును. Ph: 9010153335, 9100834363

మంచి రన్నింగ్ కండీషన్‌లో గల కిలోస్కర్ సౌండ్ ప్రూఫ్, 20 KV జనరేటర్ అమ్మబడును. Cont: 9949965229

ఖమ్మం అర్బన్ లోకల్ బస్ డిపోరోడ్ నందు గల ఇంటర్‌నెట్ సెంటర్ అమ్మబడును. Con: 9949660726



హైదరాబాద్ వృద్ధాశ్రమంలో 24 గం॥ పని చేయుటకు ఆయాలు, అటెండర్లు 20 నుండి 50 సం॥రాల వయస్సు గల ఆడ/మగవారు కావలెను. జీ॥ 9-10 వేలు. ✆ 9603571029/ 8143071029

రామకృష్ణ ఓల్డేజ్‌హోం హైదరాబాద్‌లో ముసలివారికి సేవచేయుటకు స్త్రీ/ పు॥ 100 మంది వెంటనే కావలెను. వ: 20-50 సం.లు, మంచి జీతం+ భోజనం వసతి ఉచితం. ఏజంట్లు కూడా కావలెను. మంచి కమీషన్ కలదు. ✆ 95151 19570, 98493 26690.

ప్రముఖ సర్వేసంస్థలో 2 సంవత్సరాల వరకు సామాజిక, రాజకీయ అవగాహన ఉన్న వ్యక్తులు, సంస్థలు కావలెను. Qly: డిగ్రీ & ఎబో సం॥ప్ర॥ 7337409798/ 9640498417

Writen Test లేకుండా ఇంటర్వ్యూ ద్వారా ప్రముఖ లైఫ్ ఇన్సూరెన్స్ కొత్తగూడెం బ్రాంచి నందు డెవలప్‌మెంట్ ఆఫీసర్ అవకాశాలు కలవు. Age: 30 - 50, Q: ఇంటర్ ఆపైన, Sal: 25,000/-. పురుషులకు / స్త్రీలకు ప్రాధాన్యత. Cont: 7032678133

***కొత్తగూడెంలో** Eicher దుర్గాభవాని ట్రాక్టర్ షోరూం నందు పనిచేయుటకు సేల్స్ Executives కావలెను. 2 వీలర్ తప్పనిసరి. సంప్ర: 9550197233, 7032555746*

కొత్తగూడెంలో ప్రముఖ సూపర్‌మార్కెట్‌లో పనిచేయుటకు సేల్స్ గర్ల్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. అకౌంటింగ్ నాలెడ్జ్‌కు ప్రాధాన్యత. Cell: 9246818202, 9290647779

Wanted Marketing Executives and Teli Callers for Idea Postpaid Show Room at Gandhi Chowk, Khammam. Salary: 8 to 15 thousand. Cont: 7661051005/ 7661051008

***న్యూ హరిత** ఎంటర్‌ప్రైజెస్, ఖమ్మం నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Qly: Any Degree. Cont: 9396939363, 9848063080*

పూర్ణబాలాజీ ఫిల్లింగ్ స్టేషన్‌లో (IOC) ముస్తఫానగర్ బంక్ నందు పనిచేయుటకు ఆపరేటర్స్ కావలెను. వేతనంతో పాటు నైట్ డ్యూటీలో భోజన సదుపాయం కలదు. ఆసక్తి గల వారు ముస్తఫానగర్ బంక్ నందు సంప్రదించగలరు.

***ఖమ్మం NTR** సర్కిల్‌లోని IOC పెట్రోల్‌బంక్ నందు పనిచేయుటకు అకౌంటెంట్ మరియు వర్కర్స్ కావలెను. యువతి/ యువకులు వెంటనే కావలెను. జీతం 7 వేలు. 9246901902, 7702418703*

హైదరాబాద్‌లోని ఒక చిన్న కుటుంబానికి ఇంటిలో ఉండి పసిబిడ్డను చూసుకోవటానికి మరియు వంట చేయటానికి ఇద్దరు మహిళలు కావలెను. వయసు 30 సం॥లు, అనుభవం 2-3 సం॥లు, జీతము: 10,000 - 12,000, 9848069663కు కాల్ చేయండి.

ITI Freshers ఫిట్టర్స్ & ఎలక్ట్రీషియన్స్ అర్జంటుగా కావలెను. జీతం: 10,000 - 15,000/- Contact : 9949987087/ 8466999982

ఆయా, వార్డ్‌బాయ్స్, ANM & GNM లు హైదరాబాద్‌లో గల అభయ ఓల్డేజ్ హోంలో పనిచేయుటకు కావలెను. జీ॥ 8 వేల నుండి. + భోజనం+ వసతి 9391771029/ 9603571029

ఖమ్మంలో ISO గుర్తింపు వున్న ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు టెలికాలర్స్, మేనేజర్స్, మార్కెటింగ్ ఏజెంట్స్, లీడర్స్ కావలెను. జీతం, కమిషన్‌తో పాటు అలవెన్సులు కలవు. 7032782276, 9949652230

ప్రముఖ హాస్పిటల్ నందు ANM, GNM, B.Sc. నర్సింగ్ మరియు Other Staff కావలెను. సంప్ర: 9912994955, 9848228470

మా సంస్థచే TSRTC నందు AC బస్సులలో అటెండర్స్‌గా పనిచేయుటకు 8 లేదా 10వ తరగతి పాస్ అయిన పురుష అభ్యర్థులు వెంటనే కావలెను. సం॥ప్ర॥ 8186910302

A reputed E/M School in Khammam requires Teachers to teach Telugu, Maths, Physics, English, Hindhi for Primary and High School and also Lady PET. Contact immediately Cell: 9492410140

ఖమ్మంకు 15 కి.మీ. దూరంలో తారురోడ్డు ప్రక్కన గల టేకుతోటలో నివాసం ఉండి అన్ని వ్యవసాయ పనులు చేయుటకు 40 సం॥ లోపు భార్యభర్తలు కావలెను. జీతం నెలకు రూ. 10,000/-, గది, కరెంటు ఉచితం. సెల్ నెం: 9440243653

ఖమ్మంలోని మా యొక్క వాటర్ ప్యూరిఫైర్ కంపెనీ నందు మార్కెటింగ్ చేయుటకు ఉత్సాహవంతులైన యువకులు కావలెను. సం॥ప్ర॥ 9393930770

విజయవాడలోని ప్రముఖ డిజిటల్ కలర్‌ల్యాబ్‌కు భద్రాచలంలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కావలెను. Q: 10th పాస్/ ఫెయిల్. జీతం: 10 వేలు + ఇన్సెంటివ్స్ + అలవెన్స్. 2 వీలర్ మస్ట్. భద్రాచలం వారికి ప్రాధాన్యత. ✆ 96039 48999.

Lee Phone మైబెల్ కంపెనికి ఏరియాల వారిగా డిస్ట్రిబ్యూటర్స్ వెంటెనే కావలెను. సంప్ర: 9948586730, 7013968182

***ఫార్మసిస్ట్ కావలెను.** ఖమ్మం టౌన్ వారికి ప్రాముఖ్యత రోహిని మెడికల్స్ కాల్వఒడ్డు - ఖమ్మం, 8886991997*

***కన్‌స్ట్రక్షన్ కంపెనీలో** పనిచేయుటకు సివిల్ ఇంజనీర్స్, సూపర్ వైజర్స్ కావలెను. ఎక్స్‌పిరియన్స్ 1 or 2 Years. Cont: 9160846666, 7075458263*

MARKETING / SALES

సేల్స్ ఏజెంట్స్ కావలెను. ఆధునికంగా మన సంస్కృతిని కాపాడుకుందాం అన్ని శుభకార్యాలకు వేద ఆశీర్వచనాన్ని మీ సందేశంతో పాటు వీడియోద్వారా పంపించండి. FB/ వాట్సప్‌లో షేర్‌చేసుకోండి. Ph: 9701763388

FACULTY / TEACHERS

అనూస్ IIT/ MEDICINE అకాడమీ హైస్కూల్, జూనియర్ కళాశాలలో పనిచేయుటకు అనుభవం కలిగిన Foundation Teachers, Lecturers (MPC-BiPC) కావలెను. Sal: 25K-1 Lakh. 30 ఎకరాల హాస్టల్ క్యాంపస్‌లో భోజన వసతి. Resume: careersatannus@gmail.com Ph: 8985555585.

MEDICAL

Wanted M.S. Ortho Surgeon and B.Sc GNM or ANM Nurses for 50 Bed Multi Speciality Hospital Accommodation with Attractive Salary. Cont: 91820 95551.

TELECOM SERVICES

ప్రముఖ మొబైల్ షోరూం నందు మొబైల్ సర్వీస్ & సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ముస్తఫానగర్, ఖమ్మం ✆ 7661930966



18/1 & 13/2 కాశి 1/2 గంగా సాగర్ & కామఖ్య 16/2 & 23/3 రామేశ్వరం 19/2 పంచ ద్వా॥ 20/2 & 6/3 దివ్య దే॥ 5/2 & 13/3 కేరళ + శబరి, 26/4 చార్‌దాం, సాయి చరణ్ ✆ 93983 36779.

గోవా, కర్ణాటక 20 క్షేత్రాల యాత్ర జనవరి 19న జనవరి 29న శిరిడీ+ 5 జ్యోతిర్లింగాలతో 21 క్షేత్రాలు, శివరాత్రికి రామేశ్వరం+ 30 క్షే॥ ఫిబ్రవరి 7న. ✆ 98662 46466.

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గ్రామీణ వైద్యుల సహాయక సంఘం జిల్లా కమిటీ ఎన్నిక

కొత్తగూడెం గణేశ్ టెంపుల్, న్యూస్ టుడే: కొత్తగూడెం రైటర్‌బస్తీలోని పెద్దమ్మగుడి ఆవరణలో శనివారం గ్రామీణ వైద్యుల సహాయక సంఘం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షునిగా బి.వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షునిగా అప్పారావు, ప్రధాన కార్యదర్శిగా పీఎస్ ఎన్.చారి, కోశాధికారిగా ప్రసాద్‌రావు, కార్యదర్శిగా కందుమోరి ఈశ్వర్‌తో పాటు పలువురు కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంఘ నాయకులు జీవీ.రావు, సత్యం, జమీల్, ధనలక్ష్మి, రాణి, విజయలక్ష్మి, కె.సంపత్, రంగారావు, పుల్లారావు, జిల్లాలోని గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

ఉలిక్కిపడ్డ దమ్మపేట

ఉన్మాది ఘాతుకంతో రెండు కుటుంబాల్లో విషాదం

అశ్వారావుపేట, దమ్మపేట, న్యూస్‌టుడే: ప్రేమోన్మాదం తలకెక్కితే దుష్పరిణామాలే సంభవిస్తాయి.. అందుకు నిదర్శనమే నెమిలిపేటలో శనివారం చోటుచేసుకున్న దుర్ఘటన. ఈ ఘాతుకంతో దమ్మపేట ఒక్కసారిగా ఉలిక్కిపడింది. మండల కేంద్రానికి అతి సమీపంలోని నెమిలిపేటలో చోటుచేసుకున్న ఈ ఘటన ఈ ప్రాంతంలో పెద్ద చర్చనీయాంశంగా మారింది. తన ప్రేమను కాదన్నదని యువతిని గొంతులో పొడిచి తనూ ఆత్మహత్యకు పాల్పడిన తీరు ఉన్మాదానికి పరాకాష్టగా కనిపిస్తోంది. ఇంత జరుగుతున్నా గ్రామంలోని వారెవరూ పాఠశాల పరిసరాల్లోకి రాకపోవడం విచిత్రంగా ఉంది.

అశ్వారావుపేటలో నివాసం ఉంటున్న ఊటుకూరి శ్రీనివాసరావు కుమార్తె ప్రవల్లిక(22) ఇక్కడి పాఠశాలలో విద్యా వలంటీరుగా పనిచేస్తోంది. ఏపీలోని కుక్కునూరుకు చెందిన వనమా వెంకటేశ్వరరావు కుమారుడు శ్రీనివాసరావు(24) ప్రవల్లికను ప్రేమించాడు. పెళ్లి చేసుకుంటానని ప్రవల్లిక కుటుంబీకులను అడిగినా అంగీకరించలేదు. దీంతో కక్ష పెంచుకుని ప్రవల్లికను పాఠశాలలోనే హత్య చేసేందుకు పథకం పన్నాడు. తన వెంట తెచ్చుకున్న కత్తితో ఆమె గొంతులో పొడవడమేగాక తానూ పురుగుల మందు తాగి అక్కడే మృతిచెందాడు. ఆత్మహత్యకు పాల్పడ్డ శ్రీనివాసరావు ముందుగానే 'తాము పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకుంటున్నాం' అని లేఖరాసి జేబులో ఉంచుకోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.

చూస్తుండిపోయిన నెమిలిపేట...

పాఠశాల వదిలే సమయంలో శనివారం సాయంత్రం గొడవ ఆరంభమైంది. ఆ సమయంలోనే అక్కడి విద్యార్థులు ఇళ్లకు వెళ్లిపోయారు. అయినా గ్రామస్థులెవరూ ఆ వైపు కన్నెత్తి చూడలేదు. సహజంగా గ్రామీణ ప్రాంతంలో ఏ చిన్న ఘటన జరిగినా వెంటనే స్పందించే గ్రామస్థులు గ్రామంలో ఒక యువతిని కత్తితో పొడిచి చంపే వరకూ వచ్చినా ఎవరూ అక్కడకు వెళ్లకపోవడం గమనార్హం. బాధితురాలుగానీ, ఆమె తమ్ముడుగానీ గ్రామస్థుల్ని పిలవకపోవడంతో ఎవరికీ అనుమానం రాలేదని తెలుస్తోంది. ఏమైతేనేం ఒక వైపే ఉన్న ప్రేమ.. రెండు కుటుంబాలను విషాదంలో ముంచింది.



నెమిలిపేటలోని పాఠశాల వద్ద గుమికూడిన స్థానికులు

ప్రార్థనకు వెళ్తూ... పర లోకానికి..!

మైలవరం, న్యూస్‌టుడే: ఆ ఇల్లాలికి మార్కెట్‌కు వెళ్లాలన్నా భర్త తోడు కావాలి.. ఏదైనా కొనాలన్నా భర్త పక్కనే ఉండాలి. విధి ముందుగానే ప్రమాదాన్ని పసిగట్టిందేమో కానీ.. చర్చిలో ప్రార్థనకు భర్త ముందుగానే బయలుదేరి వెళ్లగా, భార్య బంధువులతో కలిసి వెనుక ఆటోలో బయలుదేరింది. ఆటోలో ఎక్కి వస్తున్నామని భర్తకు ఫోన్ చేసి కూడా చెప్పింది. నిమిషాల వ్యవధిలోనే మృత్యువు ఆమెను వెంటాడింది. అందరూ కలిసి ప్రార్థన చేయడానికి సిద్ధమవుతున్న భర్తకు, భార్యతో పాటు రక్తసంబంధీకులు మరణించారన్న వార్త పిడుగుపాటులా మారింది. హుటాహుటిన మైలవరం ప్రభుత్వాస్పత్రికి చేరుకున్న ఆయన మృతదేహాలను చూస్తూ విలపించిన తీరు చూపరులను కంటతడి పెట్టించింది. అతడ్ని నిలువరించడం ఎవరి తరం కాలేదు. 'తోడు లేకుండా ఎక్కడికీ వెళ్లని దానివి, ఎలా వెళ్లిపోయావంటూ..' రోదిస్తున్న అతడిని చూసి అక్కడున్న వారంతా కన్నీటి పర్యంతమయ్యారు. శనివారం మధ్యాహ్నం మైలవరం విద్యుత్తు ఉపకేంద్రం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో భార్యను కోల్పోయిన భర్త సగ్గురి రాజు రోదనలు మిన్నంటాయి.

బస్ కండక్టర్‌గా పనిచేస్తూ... మండలంలోని పుల్లూరుకు చెందిన రాజు దాదాపు 20 ఏళ్లుగా ఆర్టీసీలో బస్ కండక్టర్‌గా పని చేస్తున్నారు. భార్య లత, ఇద్దరు పిల్లలతో కలిసి మైలవరంలో స్థిరపడి సొంత ఇల్లు నిర్మించుకున్నారు. ప్రతి వారం తమ స్వగ్రామమైన పుల్లూరులో నిర్మించిన సెవెంత్‌డే చర్చిలో కుటుంబ సభ్యులంతా కలిసి ప్రార్థనలు చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఇటీవల క్రిస్మస్ వేడుకలను కూడా అందరూ కలిసి ఘనంగా నిర్వహించుకున్నారు. శనివారం కూడా పెద్ద ఎత్తున ప్రార్థనలు చేయడానికి ఏర్పాట్లు చేసుకున్నారు. రాజు కుటుంబంతో పాటు, అతని వద్దే ఉండే మతి స్థిమితం సరిగా లేని భార్య సోదరి నాగమణి, పిన్ని మందా రూతమ్మ, పిన్ని కూతురు మేరీ, ఇతర బంధువులంతా కలిసి రాజు బావమరిది నాగేశ్వరరావు ఆటోలో పుల్లూరు బయలుదేరారు. అంతా కలిసి సరదాగా మాట్లాడుకుంటూ వెళ్తున్న సమయంలో విద్యుత్ ఉపకేంద్రం వద్ద వంకరలు తిరుగుతూ వేగంగా వస్తున్న కారు కనిపించింది. ప్రమాదాన్ని శంకించిన నాగేశ్వరరావు అప్రమత్తమయ్యే లోగా కారు వచ్చి ఆటోను గట్టిగా ఢీకొట్టింది. ఆటో నుజ్జునుజ్జయ్యింది. లత, నాగమణి, మేరీ అక్కడికక్కడే మరణించారు. నాగేశ్వరరావును చికిత్స నిమిత్తం విజయవాడ తీసుకెళ్లగా.. అక్కడ మృతి చెందాడు. మృతదేహాలను మైలవరం ప్రభుత్వాస్పత్రికి తీసుకువచ్చారు. మృతుల కుటుంబ సభ్యుల రోదనలతో ఆ ప్రాంతంలో విషాదం అలముకుంది. రాజు బావమరిది నాగేశ్వరరావు తనకున్న కొద్దిపాటి వ్యవసాయం చేసుకుంటూనే ఆటో నడిపి జీవనం సాగిస్తున్నారు. తన సోదరి కుటుంబాన్ని మైలవరం నుంచి పుల్లూరు ప్రార్థనలకు తరచూ తీసుకెళ్తుంటారు. అతనికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మరో సోదరి నాగమణి మానసికంగా వికలాంగురాలు కావడంతో ఆమె కూడా అతనితోనే మైలవరంలో ఉంటోంది. ప్రమాదంలో మరణించిన మందా మేరీ (17) మైలవరంలోని ఒక ప్రైవేటు కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతోంది. ఆమె రాజుకు పిన్ని కూతురు కాగా, తల్లి రూతమ్మతో కలిసి ప్రార్థనకు బయలుదేరి మృత్యువాత పడింది. రూతమ్మ తీవ్రంగా గాయపడింది. ప్రస్తుతం విజయవాడలో చికిత్స పొందుతోంది. కుమార్తె మరణించిన సంగతి ఆమెకు తెలియనీయలేదు. అందరూ రక్తసంబంధీకులు కావడం విశేషం. ప్రమాద విషయం తెలుసుకుని పుల్లూరు, మైలవరం నుంచి పెద్ద ఎత్తున ప్రజలు ప్రభుత్వాస్పత్రికి చేరుకున్నారు. ఆయా గ్రామాల్లో విషాదం నెలకొంది. పుల్లూరుకు చెందిన ఏఎంసీ మాజీ ఛైర్మన్ వజ్రాల కుమార్‌రెడ్డి, ఎంపీపీ లక్ష్మి, జడ్పీటీసీ సభ్యుడు రాము, పుల్లూరు సర్పంచి రాములు, సొసైటీ అధ్యక్షుడు రామిరెడ్డి తదితరులు క్షతగాత్రులను, బాధితులను పరామర్శించారు.

గోళ్లపాడు చెక్‌డ్యాం వద్ద విద్యార్థి గల్లంతు

ఖమ్మం గ్రామీణం, న్యూస్‌టుడే: సరదాగా ఈతకెళ్లిన స్నేహితుల్లో ఓ యువకుడు గల్లంతయ్యాడు. ఈ దుర్ఘటన ఖమ్మం గ్రామీణ మండలం మున్నేరులోని గోళ్లపాడు చెక్‌డ్యాం వద్ద శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మంలోని ఆర్జేసీ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న చింతకాని మండలం రామకృష్ణాపురానికి చెందిన దోమకొండ గోపి, ముదిగొండకు చెందిన వంశీ, ఖమ్మానికి చెందిన సాయి, మనోజ్, సందీప్, గణేశ్ మొత్తం ఆరుగురు స్నేహితులు కలిసి గోళ్లపాడు చెక్‌డ్యాం వద్ద మున్నేరులో ఈతకు వెళ్లారు. మత్స్యకారులు చేపలు పట్టేందుకు ఉంచిన తెప్పలను తీసుకొని చెక్‌డ్యాం వద్ద మున్నేటిలో అటుఇటు తిరిగారు. చెక్‌డ్యాం మరమ్మతుల కోసం గత ఏడాది పొక్లెయిన్‌తో పెద్దపెద్ద గుంతలు తవ్వారు. యువకులకు తెప్పలను నడపడం రాక నీళ్లలో జారిపడ్డారు. ఆరుగురిలో అయిదుగురు యువకులు ఈత కొట్టుకుంటూ బయటకు వచ్చారు. గోపి నీళ్లలో మునిగి ఎంతకీ బయటకు రాకపోయే సరికి మిగతా అయిదుగురు స్నేహితులకు భయమేసి వెంటనే తమ బంధువులకు, స్నేహితులకు, పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్సై చిరంజీవి తన సిబ్బందితో సంఘటనా స్థలం వద్దకు చేరుకొని మున్నేటిలో గాలింపు చేపట్టారు. గోపి పొక్లయిన్ తీసిన గోతులలో పడి బుడుగులో ఇరుక్కపోయి ఉండవచ్చవని పోలీసులు అనుమానిస్తున్నారు. శనివారం రాత్రి పొద్దుపోయే వరకు గజ ఈతగాళ్ల సాయంతో గాలింపు చేపట్టారు, కానీ, గోపి ఆచూకీ లభ్యంకాలేదు. సంఘటనా స్థలానికి విద్యార్థి బంధువులు చేరుకొని భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.


గోపి(దాచిన చిత్రం)


గోపి కోసం మున్నేటిలో గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు

కూలీల ఆటోను ఢీకొట్టిన లారీ

- ఒకరు మృతి
- ఎనిమిది మందికి గాయాలు

రామచంద్రారావు బంజర్(పెనుబల్లి), న్యూస్‌టుడే: పెనుబల్లి మండలం రామచంద్రారావు బంజర్ వద్ద మహిళా కూలీలను తరలిస్తున్న ఆటోను వెనుక నుంచి లారీ ఢీకొట్టడంతో ఒకరు మృతి చెందగా 8 మందికి గాయలైన ఘటన శనివారం రాత్రి 8 గంటల సమయంలో చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సింగిశాల రాధను ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తుండగా రాత్రి 10.30 గంటల సమయంలో మృతి చెందింది. రామచంద్రారావు బంజర్‌కు చెందిన 16 మంది కూలీలు కుప్పెనకుంట్లలో నాటువేసి తిరిగి స్వగ్రామానికి చేరుకుంటున్నారు. కూలీలలో ఒకరైన సింగిశాల మేరమ్మ ఇంటి సమీపంలో రహదారి పక్కనే ఆటో నిలిపి ఆమె దిగి రహదారి దాటి వెళుతోంది. ఈ సమయంలో వీఎం బంజర్ నుంచి సత్తుపల్లి వైపు వెళుతున్న లారీ ఆటోను వెనుకనుంచి ఢీకొంది. దీంతో ఆటోలో ఉన్న వారంతా రహదారిపై చెల్లచెదురుగా పడిపోయారు. క్షతగాత్రుల ఆర్తనాదాలతో స్థానికులు ప్రమాద స్థలానికి చేరుకుని క్షతగాత్రులను ఆటోలలో పెనుబల్లి వైద్యశాలకు తరలించారు. బాధితుల బంధువులు, కుటుంబ సభ్యుల రోదనలతో వైద్యశాల ప్రాంగణం మారుమోగింది.


మృతి చెందిన సింగిశాల రాధ

ఒక నిమిషం దాటితే వారు ఎవరిళ్లలో వారు ఆటో దిగేవారు. ఆ సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో మరకాల కృష్ణవేణి, మరకాల లక్ష్మి, పరిగడపు సామ్రాజ్యం, మరకాల నాగరత్నం, మరకాల కుమారి, మరకాల తులసమ్మ, మరకాల బుచ్చెమ్మ, మరకాల కృష్ణవేణికి గాయాలయ్యాయి. ఎస్సై నరేశ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బస్సు ప్రమాద ఘటన..

చికిత్స పొందుతూ యువకుని మృతి

విషాదంలోనూ అవయవదానం

పదేళ్ల క్రితం తండ్రి కాలం చేశాడు. అప్పటి వరకు అతని చిరుద్యోగం ఆ కుటుంబానికి ఆసరా నిచ్చింది. మరణానంతరం ఆ ఉద్యోగం తనయునికి రావాల్సింది. కొత్త సంవత్సర కానుక.. మరో రెండు వారాల్లో ఉద్యోగంలో చేరాల్సిన ఆ యువకుణ్ని ప్రమాదం రూపంలో విధి బలి గొంది. ఓ తల్లికి తీరని విషాదాన్ని మిగిల్చింది. ఈ హృదయవిదారక ఘటన వివరాలిలా ఉన్నాయి.

ఆళ్లపల్లి, న్యూస్‌టుడే

బూర్గంపాడు మండలం అంజనాపురం వద్ద ఇటీవల చోటు చేసుకున్న బస్సు-లారీ ఢీ కొన్న ప్రమాదం మరో ఇంట తీరని విషాదాన్ని నింపింది. సంఘటన జరిగిన రోజే ఇద్దరు మృత్యువాతపడగా.. చికిత్స పొందుతూ మరో యువకుడు శనివారం ప్రాణాలు విడిచాడు. తాను చనిపోతూ మరికొందరికి అవయవదానంతో ఊపిరిపోశాడు. ఆళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన గౌరిశెట్టి విక్టరి సాయిరాం (19) ఐటీఐ చదివాడు. తండ్రి కృష్ణబాబు పోస్టుమాస్టర్‌గా పనిచేశాడు. ఆయన పదేళ్ల క్రితమే మరణించాడు. సాయిరాం ఇద్దరు అక్కలకు వివాహాలు జరిగాయి. తల్లి ఇంటి వద్దే కాలం వెళ్లదీస్తుండగా.. సాయిరాం ప్రస్తుతం కొత్తగూడెంలోని పెద్దమ్మ ఇంటి వద్ద ఉంటున్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 28న సాయంత్రం కొత్తగూడెం నుంచి మణుగూరుకు ఆర్టీసీ బస్సులో వెళ్తుండగా అంజనాపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో సాయిరాం తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అతణ్ని పాల్వంచ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి, అక్కడ్నుంచి మెరుగైన వైద్యం కోసం ఖమ్మంకు తరలించారు. వైద్యులు హైదరాబాద్‌కు సిఫారసు చేయడంతో అతణ్ని బంధువులు వెంటనే యశోద ఆసుపత్రికి తరలించారు. రెండు రోజులుగా చికిత్స పొందుతున్న సాయిరాం శనివారం మధ్యాహ్నం మృతిచెందాడు. వైద్యుల సూచన మేరకు అతని తల్లి ధనమ్మ (45) తనయుడి అవయవాలను దానం చేసేందుకు అంగీకరించింది. తన కుమారుడు భౌతికంగా దూరమైనా.. వెళ్తూ వెళ్తూ మరికొందరు ఆయువు పోశాడంటూ ఆ తల్లి కన్నీరుమున్నీరైంది. 'కొత్త సంవత్సరం వేళ కొడుకు ఉద్యోగంలో చేరుతాడనుకుంటే.. తీరని లోకాలకు వెళ్లిపోయాడని' విలపించింది. సాయిరాం కుటుంబం చేసిన త్యాగం మరువలేమని ఈ సందర్భంగా గ్రామస్థులు అన్నారు.


సాయిరాం (పాతచిత్రం)

వ్యవసాయ మార్కెట్ కమిటీ, కొత్తగూడెం

లేఖ.స.వ్య.మా.క/కె.టి.డి.యం./షాపులు/2017-18 తేది:30.12.2017

బహిరంగ వేలం ప్రకటన

వ్యవసాయ మార్కెట్ కమిటీ, కొత్తగూడెం కార్యాలయం ముందు భాగమున నిర్మించిన 42 దుకాణములను నెలసరి అద్దెపై వాణిజ్యపరంగా కేటాయించుటకు శ్రీయుత మార్కెటింగ్ సంయుక్త సంచాలకులు, వరంగల్ రీజియన్ గారి సమక్షంలో బహిరంగ వేలము నిర్వహించబడును. పీసా చట్టం ప్రకారం షాపుల కేటాయింపు యస్.టి. ధృవీకరణ పత్రం పొందిన వారు మాత్రమే పాల్గొనగలరు. ఆసక్తి గలవారు తమ ఒరిజినల్ యస్.టి. కుల ధృవీకరణ పత్రమును, 2 పాస్‌పోర్టు సైజ్ ఫోటోలు మరియు ఏదైనా ఒరిజినల్ గుర్తింపు కార్డు (ఆధార్ కార్డ్/ రేషన్ కార్డ్/ ఓటర్ గుర్తింపు కార్డ్‌ల)ను దరఖాస్తుతో పాటు జతపరిచి రూ.1000/- నగదు చెల్లించి టెండర్ ఫారము పొందగలరు. టెండర్ ఫారము తేది: 04-01-2018 ఉ॥10.30 గం॥ల నుండి తేది:19-01-2018 సా॥ 5.00 గం॥లకు వరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ, కార్యాలయము కొత్తగూడెం ఆఫీస్ పనిచేయు వేళలో టెండర్ ఫారమ్స్ అమ్మబడును మరియు ఫారమ్స్ స్వీకరించబడును. టెండర్ ఫారమ్ స్వీకరించుటకు ఆఖరు తేది:20-01-2018 ఉ॥10.30 గం॥ల నుండి సాయంత్రం 5.00 గం॥ల వరకు టెండర్ ఫారమ్స్ స్వీకరించబడును. ఒక వ్యక్తికి రెండు షాపులు మాత్రమే కేటాయించబడును.

సం/- కార్యదర్శి, వ్యవసాయ మార్కెట్ కమిటీ, కొత్తగూడెం

సం/- ఛైర్మన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ, కొత్తగూడెం

మైనార్టీ గురుకులం.. క్రీడాకారులే బలం



బహుమతులు పొందిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

ఆట

క్రీడా పోటీల్లో రాణిస్తున్న విద్యార్థులు

ప్రతిభను ప్రోత్సహిస్తున్న పీఈడీ, ప్రధానాచార్యులు

ఇల్లెందు, న్యూస్‌టుడే

వెయిట్ లిఫ్టింగ్, శరీర దారుఢ్య పోటీల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఎన్నో బహుమతులు సాధించిన పీఈడీ పేద విద్యార్థులను మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దుతున్నారు. వివిధ క్రీడాంశాల్లో విద్యార్థులకు మెలకువలు నేర్పుతూ వారిని ప్రోత్సహిస్తున్నారు. ఈయన ప్రోత్సాహంతో విద్యార్థులు వెయిట్, పవర్ లిఫ్టింగ్ క్రీడాకారులుగా తయారవుతున్నారు. విద్యార్థులు కూడా క్రీడల్లో ప్రతిభ చాటి గురువుకు దగ్గ శిష్యులు అనిపించుకుంటున్నారు. అరుదైన రైఫిల్ షూటింగ్, పర్వత అధిరోహణలో ఈ పాఠశాల విద్యార్థులు నైపుణ్యం ప్రదర్శిస్తున్నారు. ఇదీ పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాల తీరు.

క్రీడల్లో విద్యార్థుల ప్రతిభ..

పట్టణంలోని మైనార్టీ గురుకుల ఉన్నత పాఠశాల విద్యార్థులు క్రీడల్లో రాణిస్తున్నారు. ఈ పాఠశాలలో 5వ తరగతి నుంచి 8 వరకు మొత్తం 270మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. విద్యతోపాటు విద్యార్థులు క్రీడల్లోనూ ప్రతిభ కనబరుస్తున్నారు. క్రీడలు, లిఫ్టింగ్, శరీర దారుఢ్యంపై ఆసక్తి, వీటిలో రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఎన్నో బహుమతులు సాధించిన మహ్మద్ నజీముద్దీన్ ఈ పాఠశాల పీఈడీగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ పాఠశాలలో వివిధ తరగతుల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల్లో ఏఏ క్రీడలపై ఎవరికి ఆసక్తి ఉందో గమనించి వారు ఆయా క్రీడాంశాల్లో రాణించేలా తర్ఫీదు ఇస్తున్నారు. అంతేగాకుండా పాఠశాలల్లో అరుదుగా విద్యార్థులకు సాధన చేయించే వెయిట్, పవర్ లిఫ్టింగ్‌లపై విద్యార్థులకు ఆసక్తి పెంపొందించి లిఫ్టర్లుగా రూపొందిస్తున్నారు. పాఠశాలలోని ఆసక్తి గల విద్యార్థులను కబడ్డీ, ఫుట్‌బాల్, లిఫ్టింగ్, అథ్లెటిక్స్‌లో పీఈడీ ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. ఈ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న మహ్మద్ ఆరీఫ్ జాతీయ స్థాయి రైఫిల్ షూటింగ్ పోటీల్లో ప్రతిభ చాటి పాఠశాలకు పేరుతెచ్చాడు.

- ఎస్కే. మజహర్ జాతీయ స్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచారు.
- ఫర్దీన్‌ఖాన్ రాక్ క్లైంబింగ్ సాధనలో భాగంగా భువనగిరి గుట్టలను అధిరోహించారు.
- గత నెల నిర్వహించిన పోటీల్లో ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు చందన్, చాంద్‌పాషా, సమీర్, ఆసిఫ్, లోకేశ్ ఎంపికయ్యారు.
- మంచిర్యాలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బెస్ట్ టోర్నమెంట్ ఆవార్డు అందుకొని మజహర్ అనే విద్యార్థి జాతీయ స్థాయికి ఎంపికయ్యారు.
- వెయిట్, పవర్ లిఫ్టింగ్ పోటీల్లో అధిక బరువులెత్తి ఎండి. రఫీ, చందన్, చాంద్ పాషా, ఖాన్‌పాషా రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారంటే మైనార్టీ పాఠశాల విద్యార్థుల ప్రతిభ అర్థమవుతుంది.



జాతీయ స్థాయి రైఫిల్ షూటింగ్‌లో ఆరీఫ్

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేలా తర్ఫీదు

ముదసీర్‌హుస్సేన్, ప్రధానాచార్యుడు

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేలా తర్ఫీదు అందిస్తున్నాం. క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యాబోధన చేస్తున్నాం. చదువుతోపాటు క్రీడల్లో విద్యార్థులు ప్రతిభ చాటే విధంగా వివిధ క్రీడాంశాల్లో మెలకువలపై శిక్షణ ఇస్తున్నాం. మంచి పౌష్టికాహారం ప్రభుత్వం అందిస్తుంది. పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకుంటున్నాం. విద్యార్థులు జాతీయ స్థాయి పోటీల్లోనూ రాణించాలి.



పీఈడీతో వెయిట్ లిఫ్టర్లు

పాత మధురం 2017 కొత్త సుందరం 2018




తెలుగు వారు ఉగాదినే నూతన సంవత్సరంగా జరుపుకోవాలనే వాదనలు ఉన్నప్పటికీ ఆంగ్ల సంవత్సరాదిని జరుపుకోవడం యువత ఆనవాయితీగా తీసుకుంది. ఈ నేపథ్యంలో రానున్న ఏడాది అంతా మంచే జరగాలంటే ఆధ్యాత్మికతకు మించింది లేదని పలు రంగాల్లోని నిపుణులు చెబుతున్నారు..

భద్రాచలం, కూసుమంచి న్యూస్‌టుడే

ఇది మన సంప్రదాయం కానప్పటికీ..

జగన్నాథాచార్యులు, ప్రధానార్చకులు



జనవరి నుంచి డిసెంబరు వరకు గల సంవత్సరం మనది కాదు. ఉగాదినే మనం నిర్వహించాలి. కొంతమంది దీన్ని ఒకే సారి మానేయలేకపోతున్నారు. ఆధ్యాత్మిక చింతనతో పరోపకారం అలవర్చుకొని ముందుకు సాగాలి. ఇప్పటి వరకు జరిగిందేదో జరిగిందిగానీ ఇకనుంచైనా చిత్తశుద్ధితో చేసే పనిలో రాణించాలి. మనం చేసే పనులు ఇతరులకు మంచి జరిగేలా చూస్తే వారి ఆశీస్సులు అందుతాయి. తొందరపాటు నిర్ణయాలను తీసుకోవద్దు. అనుకోకుండా తప్పిదాలు జరిగితే వెంటనే దాన్ని గుర్తించి అలాంటివి పునరావృతం కాకుండా చూసుకోవాలి. దైవారాధనతో మనస్సు ప్రశాంతంగా ఉంచుకోవాలి.

వ్యక్తిత్వాన్ని సమున్నతంగా మార్చుకోవాలని..

చిగురుమళ్ల శ్రీనివాస్, శతక కవి



సాహిత్యంతో సమాజ సేవ చేయాలి. నిస్వార్థంగా ఉండి సేవాగుణాన్ని అలవర్చుకోవాలి. నిరంతరం గొంతెమ్మ కోర్కెలతో దేవాలయాన్ని సందర్శించడం వల్ల ప్రయోజనం ఉండదు. ఉన్న దానితో సంతృప్తి చెందాలి. లక్ష్యం కోసం ప్రణాళికాబద్ధంగా ప్రయత్నించాలి. పట్టుదల ఉంటే కానిది లేదని గుర్తించి జీవితంలో రాణించాలి. నూతన సంవత్సరంలోకి అడుగు పెట్టడం అంటే ఇప్పటి వరకు సాధించిన అనుభవాన్ని రంగరించి మరో అడుగు ముందుకు వేయడమే.

మంచి, చెడుల వేదిక


కొండ్రు బ్రహ్మం, రచయిత



మంచి, చెడుల వేదికగా సంవత్సరం ముగింపు(డిసెంబర్ 31)ని చెప్పవచ్చు. విదేశీ పాశ్చాత్య సంస్కృతి వల్ల యువతరం చెడు అలవాట్లకు లోనవుతున్నారు. తీపి, చేదు జ్ఞాపకాల వేదికగా ఉండాలి. సంవత్సరం ముగింపులో జీవితంలో సహజంగా ఉండే చెడును దూరం చేసుకొని మంచి నిర్ణయాలతో సంవత్సరం ప్రారంభించాలి. భవిష్యత్తు మంచిబాట వేసుకోవడానికి తీర్మానం చేసుకోవాలి. అవసరం లేని అలవాట్లను వదులుకోవాలి. సంవత్సరం తొలి రోజు భవిష్యత్తు చిగురాశ లాంటిది.

విశ్లేషణ అవసరం

సాదినేని పూర్ణచందర్‌రావు, విశ్రాంత ఉపాధ్యాయుడు



సంవత్సరం ముగింపు రోజు మంచి, చెడుల విశ్లేషణ అవసరం. నూతన సంవత్సరం సంస్కృతి సరైంది కాదు. ఉపాధ్యాయుడికి పాఠశాలల పునఃప్రారంభంతోనే కొత్త సంవత్సరం ప్రారంభమవుతుంది. మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి. ఉపాధ్యాయులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి సమాజానికి, విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలి. నూతన సంవత్సరం రోజును సెలవుగా ప్రకటించడం సరైంది కాదు. ప్రస్తుత రోజుల్లో సంవత్సరం ముగింపు అనగానే యువత పాశ్చాత్య సంస్కృతిని పాటిస్తుండటం విచారకరం.

తనిఖీలున్నాయ్..
తస్మాత్ జాగ్రత్త

నూతన సంవత్సర వేడుకలపై ప్రత్యేక నిఘా

నూతన సంవత్సరం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు ట్రాఫిక్ ఏసీపీ సదానిరంజన్ ప్రకటించారు. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో 10 ప్రధాన కూడళ్లలో డ్రంకన్‌డ్రైవ్ తనిఖీలు చేపడతామని వెల్లడించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే సీజ్ చేసి వాహన చోదకులపై ఒకరోజు జైలు శిక్ష పడేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. తల్లిదండ్రులు డిసెంబర్ 31 రాత్రి తమ పిల్లలకు వాహనాలు ఇవ్వొద్దని సూచించారు. నగరంలోని వసతి గృహాల యాజమాన్యాలు విద్యార్థులు వాహనాలతో బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. వాహనదారులు ఓవర్‌టెక్ చేయడం, అతివేగంగా నడపడం, ట్రిపుల్ రైడింగ్ చేయడం సరికాదని హెచ్చరించారు. సీసీకెమేరాల ద్వారా నిఘా పెట్టి అటువంటి వారిపై కచ్చితంగా చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. ఒకరోజు సంతోషం కోసం యువత ఉజ్వల భవిష్యత్తును విలువైన జీవితాన్ని పాడుచేసుకోవద్దని సూచించారు. వాహనదారులందరూ నిబంధనలు పాటిస్తూ ప్రమాద రహిత నూతన సంవత్సర వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని ఏసీపీ విజ్ఞప్తి చేశారు.

ఖమ్మంనేరవిభాగం, న్యూస్‌టుడే

రోబో టెక్ యుగంతో పోటీ పడాలి

జగన్, కంప్యూటర్ నిపుణుడు




భవిష్యత్తంతా రోబో టెక్ యుగం రానుంది. ఈ యుగంతో పోటీపడేలా విద్యార్థులు, యువత తయారు కావాలి. మున్ముందు ప్రతిభ కలిగిన వారికే ఉద్యోగవకాశాలుంటాయి. సంవత్సరం ముగింపు రోజు కుటుంబంతో ఆనందంగా ఉండాలి. ఆనందోత్సవాలతో కొత్త సంవత్సరానికి ఆహ్వానం పలకాలి. మత్తు పదార్థాల వల్ల అనర్థాలు చోటుచేసుకుంటున్నాయి. కొత్త సంవత్సరం రోజు మంచి ఆలోచనలతో ముందుకుసాగాలి.

సానుకూల దృక్పథంతో సత్ఫలితాలు

గతం మననం..

సానుకూల దృక్పథంతో సత్ఫలితాలు ఉంటాయి. గత ఏడాది చేసిన సానుకూల అంశాలను మననం చేసుకోవాలి. వ్యతిరేక(నెగిటీవ్) ఆలోచనలు ఏం చేశారు? ఏం జాగ్రత్తలు తీసుకుంటే బాగుండేదన్న విషయంపై ఎవరికి వారు చర్చించుకోవాలి. గత ఏడాది ఎంత వరకు పద్ధతిగా మెదిలాం? సంస్కారవంతంగా ప్రవర్తించామా? లేదా? తల్లిదండ్రులను, పెద్దలను ఎంత మేరకు గౌరవించాం? పిచ్చి ప్రేమలు అంటూ కాలం వృథా చేశామా? అనే విషయాలపై దృష్టిపెట్టాలి. ఎన్ని లక్ష్యాలను గత ఏడాది నిర్ణయించుకున్నారు? ఎన్ని విజయవంతం చేశారు? మిగతావి ఎందుకు విజయవంతం చేయలేకపోయారు? విశదపర్చుకోవాలి. గత ఏడాది అనుభవ పాఠాలు వర్తమానానికి బీజాలు అవుతాయి.



ప్రణాళికతో ముందుకు..

ఎక్కువ శాతం మంది డిసెంబరు 31వ తేదీని బాగా ఎంజాయ్ చేయాలనుకుంటారు. మద్యం అతిగా తీసుకుంటారు. అలాగే వాహనాలు నడిపిస్తారు. ఇలా చేయడం వారికే కాకుండా ఇతరులకు ప్రమాదకరం. ఇవే రోడ్డు ప్రమాదాలకు కారణం అవుతున్నాయి. ప్రశాంతంగా ఆలోచించి భవిష్యతు మార్గం ఏర్పర్చుకుంటే బాగుంటుంది. విద్యార్థులు చదువు విషయంలో, యువత లక్ష్యం నెరవేర్చుకొనే అంశంపై ప్రధానంగా దృష్టిసారించాలి. సానుకూల దృక్పథం(పాజిటీవ్ యాట్యుటూడ్)తో ముందుకువెళ్లాలి. ఏదో రాత్రి నిర్ణయాలు తీసుకొని ఉదయాన్నే మర్చిపోకూడదు. కఠినమైన నిర్ణయాలు తీసుకోవాలి. ఉదాహరణకు సమయం వృథా చేయకుండా సద్వినియోగం చేసుకోవడం. సభ్యత, సంస్కారం అలవర్చుకోవడం. 'కొత్త సంవత్సరంలో నేను చేస్తాను. సాధించగలను' అన్న నమ్మకంతో కృషి చేయాలి. ఆ దిశగా అడుగులు వేస్తే నూతన ఏడాదిలో ప్రతి ఒక్కరి దశ మారుతుంది.

సతీశ్‌బాబు, మానసిక వైద్య నిపుణులు, ఖమ్మం

ఖమ్మం, ఈనాడు

లక్ష్యం నిర్దేశించుకొని సాధన చేయాలి

సునందకోరి, జాతీయ క్రీడాకారిణి



కొత్త సంవత్సరం రోజున క్రీడాకారులు లక్ష్యం నిర్దేశించుకొని క్రీడల సాధన చేయాలి. పాత సంవత్సరం గెలుపోటములను పట్టించుకోవద్దు. నూతన సంవత్సరంలో క్రీడల్లో గెలుపొందడానికి అవసరమైన సాధన చేయాలి. క్రీడల్లో గెలుపోటములు సహజం. నేటి ఓటమి రేపటి గెలుపుకు నాందిగా భావించాలి. క్రీడాకారులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి. లక్ష్య సాధనకు కృషి చేయాలి. కొత్త సంవత్సరం రోజు గెలుపునకు తొలి అడుగులా ఉండాలి.

సవాలుగా తీసుకొని పని చేయాలి

విద్యాచందన. ఎంపీడీవో, కూసుమంచి



అనేక ప్రభుత్వ పథకాలను అమలులో పెడుతున్నాం. సమాజ పరిరక్షణ, వ్యక్తుల ఆరోగ్య పరిరక్షణకు అతిముఖ్యమైన సంపూర్ణ పారిశుద్ధ్యం సాధన లక్ష్యంగా కృషి సాగించాలనుకుంటున్నాం. అదే లక్ష్యంతో పనిచేస్తాం. ఈ ఏడాది అనేక కారణాల రీత్య ఈ ఏడాది అంతానికి ఫలితం సాధించలేకపోతున్నా. కొత్త సంవత్సరం మొదటి నెలలోనే లక్ష్యాన్ని సాధించే కృషి సాగిస్తాం. కొత్త సంవత్సరంలో లక్ష్యాన్ని సవాలుగా తీసుకుంటాం. ప్రజలు కూడా కొత్త సంవత్సరంలో ఒక నిర్ణయం తీసుకొని సహకరించాలి.


నిత్యం మార్పు అవసరం

రామసహాయం మాధవిరెడ్డి, సర్పంచి పాలేరు



రాజకీయాల్లోకి వచ్చి ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన మహిళలు రాణించాల్సిన అవసరం ఉంది. స్వయం నిర్ణయాధికారం తీసుకునే దిశగా పని విధానాన్ని మెరుగుపర్చుకోవాలి. ఇంట్లో అవసరాలను ఎలా తీర్చుకుంటున్నామో.. గ్రామ అవసరాలను తీర్చాలనే బాధ్యతను గుర్తించాలి. కుటుంబ సభ్యుల మాదిరిగా గ్రామ ప్రజల్లో ఉండాలి. వారి సాధక, బాధలు తెల్సుకుంటూ తగు ఏర్పాట్లు చేపట్టాలి. ఇలాంటి అంశంలో కొంత ఇప్పటివరకు పురోగతి లేదు. కొత్త ఏడాది నుంచి మార్పు కోసం ప్రయత్నం చేయాలి.

ఆరోగ్యమే మహాభాగ్యమనేది మరిచిపోవద్దు: డాక్టర్ కోటిరత్నం



దశాబ్దాలు గడుస్తున్నా.. ఏళ్లు మారుతున్నా.. మనలో మార్పు కన్పించడం లేదు. అదే ఆహారం. అవే అలవాట్లు. కొత్త ఏడాది కోసం కొత్త ఆలోచనలు చేయాలి. ఈ మేరకు కఠిన నిర్ణయం లేదా.. ఎవరికి వారే ప్రమాణం చేసుకోవాలి. అదేమంటే.. నడక, యోగా, వ్యాయామం లాంటి శరీర దృఢత్వాన్ని పెంచే వాటిపై దృష్టి సారించాలి. అలాంటి అలవాట్లు లేక ఆరోగ్యపరంగా అనేక అనర్థాలు ఎదురవుతున్నాయి. ఎలాంటి శక్తినివ్వని, కొవ్వును పెంచే పిజ్జా, బర్గర్, శీతలపానీయాలు తీసుకోవడం మానేయాలి. ఆహారంలో పాలిష్‌పట్టని బియ్యం, చిరుధాన్యాలు, గింజలు, ఆకుకూరలు తినడాన్ని అలవర్చుకోవాలి. ప్రతీ వ్యక్తి రోజుకు 5మి.గ్రా ఉప్పు, నెలకు 400 గ్రాముల నూనె ఆహారంలో మించకుండా చూసుకోవాలి. వీటిపట్ల సరైన నిర్ణయం తీసుకుంటే కొత్త సంవత్సరంలో ఆరోగ్యాన్ని పరిరక్షించుకునే అవకాశం ఉంటుంది.

నిరుద్యోగులకు అండ పీఎంకేకే

మీ కోసం

ఖానాపురం హవేలి, న్యూస్‌టుడే

భారత దేశంలో నిరుద్యోగతకు నైపుణ్యలేమి అని కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. ఈ నేపథ్యంలో నిరుద్యోగులకు పలు అంశాల్లో నైపుణ్యం పెంచి.. వారికి తర్ఫీదు ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రధాన మంత్రి కౌశల్ కేంద్రం(పీఎంకేకే) పథకాన్ని తీసుకొచ్చింది. ఈ పథకాన్ని పకడ్బందీగా అమలు జరిపేందుకు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లెర్నింగ్ ఎండ్ ఫైనాన్సిఎల్ సర్వీసెస్(ఐఎల్ ఎండ్ ఎఫ్ఎస్) అనే సంస్థతో ఒప్పందం చేసుకుంది. ఆ సంస్థ దేశమంతా పలు రాష్ట్రాల్లో జిల్లాకు ఒకటి చొప్పున ఈ కేంద్రాలను ఏర్పాటు చేసింది. వాటి ద్వారా నిరుద్యోగ యువతకు ఉచితంగా శిక్షణ ఇచ్చి, వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుంది. ఖమ్మం జిల్లాకు సంబంధించి ఒక్కటే కేంద్రం ఉంది. ఇది రోటరీనగర్‌లో ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఉంది. 6వ తరగతి గదులు, 6 ల్యాబ్‌లతో ఇక్కడ 6రకాల కోర్సుల్లో నిరంతరం 14 మంది సిబ్బంది యువతకు శిక్షణ ఇస్తుంటారు.



శిక్షణ పూర్తి చేసుకున్న నిరుద్యోగులతో సంస్థ సిబ్బంది

ఎవరు అర్హులు?

పదో తరగతి ఆపైన చదివి, 18-32 ఏళ్ల మధ్య వయస్సు కలిగి నిరుద్యోగులుగా ఉన్న వారు అర్హులు. అభ్యర్థులు అధార్ కార్డు, విద్యార్హత ధృవపత్రం, మూడు పాస్ పోర్టు సైజు ఫొటోలు అందించాలి.

ఉచితంగా భృతి కల్పిస్తూ...

కేవలం జిరాక్స్ పత్రాలు తీసుకుంటారు. కోర్సును బట్టి 40 రోజుల నుంచి 70 రోజుల వరకు శిక్షణ కాలం ఉంటుంది. అభ్యర్థులకు ఆసక్తి ఉంటే వారే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారు. ఉద్యోగంలో చేరిన తర్వాత యువతులకు రెండు నెలలు, యువకులకు నెల భృతి కల్పిస్తారు.

ఈ సంస్థను ఏప్రిల్ 2న ఖమ్మంలో ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు 468 మంది పేర్లు నమోదు చేసుకుంటే 212మంది శిక్షణ పూర్తి చేసుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వీరిలో 112 మందికి ప్రయివేటు ఉద్యోగాలు వచ్చినట్లు వివరించారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారు ఖమ్మం, విజయవాడ, హైదరాబాద్‌లో ఉద్యోగాలు సంపాదించారన్నారు. ఖమ్మం ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యవేక్షణ నిరంతరం ఉంటుందని వివరించారు.

యువతకు ఉచిత శిక్షణతోపాటుగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న సంస్థ

కోర్సులు.. శిక్షణ

ఎలక్ట్రీషియన్, హార్డ్‌వేర్ ఎండ్ నెట్‌వర్కింగ్, డాక్యుమెంటేషన్ అసిస్టెంట్, కాల్ సెంటర్ ట్రైనింగ్, టూ వీలర్ మెకానిక్, నర్సింగ్‌లో శిక్షణ ఇస్తారు. శిక్షణ కాలం పూర్తి అయిన తర్వాత పరీక్ష ఉంటుంది. అందులో ఉత్తీర్ణత సాధించిన వారికి ధ్రువపత్రం అందజేస్తారు.

యువత సద్వినియోగం చేసుకోవాలి: రామకృష్ణ, మేనేజర్



తమ శిక్షణ సంస్థలు దేశవ్యాప్తంగా ఉన్నాయి. ఖమ్మంలో ఏర్పాటు చేసి 9నెలలు అయింది. జిల్లాకు చెందిన నిరుద్యోగులు తమ శిక్షణ సంస్థలో చేరాలి. నైపుణ్యాన్ని పెంచుకుని ఉద్యోగ అవకాశాలు పొందాలి.



తరగతిలో నిరుద్యోగులకు శిక్షణ ఇస్తున్న దృశ్యం

స్వీట్లతో రూ.కోట్లు.. కుట్టులో పట్టు

స్ఫూర్తి



ఇల్లెందు సాంస్కృతికం, న్యూస్‌టుడే

'శ్రమ నీ ఆయుధమైతే విజయం నీ బానిసవుతుంది' అనడానికి నిదర్శనమిది. బతుకు పోరులో కష్టాలనే సంద్రంలో కన్నీళ్లతో కుంగిపోక పడిలేచిన కెరటాల్లా నిలిచారు ఈ నారీమణులు. స్వయం ఉపాధితో ఆర్థిక స్వావలంబన పొందుతూ నలుగురికి ఉపాధి కల్పిస్తున్నారు. మెప్మాలో స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా కొనసాగుతున్నారు ఇందు, జ్యోతి. బ్యాంకు రుణాలను పెట్టుబడులుగా పెట్టి విజయపథంలో పయనిస్తున్నారు. . పెద్ద చదువుల్లేవు.. ప్రత్యేక శిక్షణల్లేవు.. తెలిసిందొకటే రుచికరంగా వంటలు చెయ్యడమే. అదే ఇందుపాసీకి స్వయం ఉపాధికి తియ్యని బాటయింది. పట్టణంలోని 14నెంబరు బస్తీ, 16వ వార్డుకు చెందిన ఇందుపాసి మెప్మాలో 'నర్సింగ్ స్వయం సహాయక సంఘం'లో సభ్యురాలు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబానికి మెప్మా ద్వారా బ్యాంకు రుణం తీసుకుని ఆసరా అయింది. తీపి పదార్థాల తయారీని కుటీర పరిశ్రమగా నిర్వహిస్తున్నారు. ఆటుపోటుల్ని ఎదుర్కొంటునే కృషితో రూ.500 నుంచి నేడు రోజుకు రూ.12వేల మేర సరకు విక్రయిస్తున్నారు. అంటే... ఏడాదికి సుమారు రూ.కోట్ల ఆదాయం సమకూరుతోంది. సొంతంగా వాహనం(ఆటో) ఏర్పాటు చేసుకుని భర్త దుర్గాప్రసాద్, కుటుంబ సభ్యుల సహకారంతో పట్టణంతోపాటు ఖమ్మం, కొత్తగూడెం, పాల్వంచ, భద్రాచలం, మహబూబాబాద్ ప్రాంతాలకు రవాణా చేస్తున్నారు. జిలేబి, లడ్డూలు, కాజాలు, రసగుల్లలు, బాదుషాలు, చకోడీలు, మిక్చర్‌ను నాణ్యమైన సరకులతో రుచికరంగా తయారు చేస్తున్నారు. పట్టణంలోని కొంత మంది ఇక్కడ కొనుగోలు చేసి హైదరాబాద్‌లో ఉన్న బంధువులకు పంపిస్తున్నారు.

మాతో పాటు నలుగురికి ఉపాధి: ఇందుపాసీ

మా కుటుంబంతోపాటు మరో నలుగురు ఈ పనిలో ఉంటున్నాం. బ్యాంకు ద్వారా రుణాలు తీసుకుంటూ సక్రమంగా చెల్లిస్తున్నాం. కష్టాలు పోయి ఇప్పుడు సంతోషంగా ఉన్నాం. తయారీ అయిన రోజే ప్యాకింగ్ చేసి రవాణా చేస్తాం. నెంబరు.1 సరకులను పదార్థాల తయారీకి వాడుతాం. ముదురుపాకంతో చేసిన జిలేబీ మెత్తబడకుండా ఉంటుంది. మిక్చర్ రుచి కోసం నల్ల ఉప్పును వాడుతాం.

ఇష్టపడి... కష్టపడి

వైవాహిక బంధంలో ఆటుపోటులు, మనోవేదనతో కుంగిపోయిన ఉపరాపల్లి జ్యోతి(సూర్యలక్ష్మి) కొంతకాలం తర్వాత తేరుకున్నారు. ఇష్టపడి టైలరింగ్ నేర్చుకున్నారు. కలిసికట్టుగా కుట్టుపనిలో రాణిస్తున్నారు. స్థానిక ఆంబజార్‌లో మగ్గవర్క్, టైలరింగ్ చేస్తూ పలువురికి ఉపాధి కల్పిస్తున్నారు. మెప్మాలో 'సంతోషి మాత స్వయం సహాయక సంఘం'లో ఉపరాపల్లి జ్యోతి(సూర్యలక్ష్మి) సభ్యురాలు. చదివింది పదో తరగతైనా బ్యూటీషియన్, ఎంబ్రాయిడరీ, మగ్గం వర్క్‌లో శిక్షణలు పొంది స్వయం ఉపాధితో ఆర్థిక స్వావలంబన వైపు అడుగులు వేస్తున్నారు. సృజనాత్మకతతో డిజైనర్ బౌజెస్, చీరలను రూపొందిస్తున్నారు. పనిలో ఆనందాన్ని పొందుతూ ప్రతిభకు సానబెట్టుతున్నారు. అదే విజయానికి సోపానాలయ్యాయి. తనతోపాటు పలువురికి ఉపాధి మార్గమైంది. స్టేషన్‌బస్తీకి చెందిన గురజాత రమ, నెంబరు 2బస్తీకి చెందిన ముదిగొండ విజయలక్ష్మి, ఇందిరానగర్‌కు చెందిన శేషుకుమారి, పరదేశీ బస్తీకి చెందిన రేఖ కుట్టుపని ద్వారా నెలకు సగటున రూ.10వేలు ఆర్జిస్తున్నారు. వీరితో పాటు టేకులపల్లికి చెందిన అస్మా, సుజాత శిక్షణ పొందుతున్నారు. మరో ఇద్దరు కుట్టు నిపుణులు పని చేస్తున్నారు.

రూ.పదివేల పెట్టుబడితో..

ఉపరాపల్లి జ్యోతి



రూ.పది వేల పెట్టుబడితో కుట్టుపనికి సంబంధించిన సామగ్రిని సమకూర్చుకొని ప్రారంభించా. దీనికితోడు మెప్మా ద్వారా తీసుకున్న బ్యాంకు రుణం కొంత తోడ్పాటునందించింది. ఐదేళ్ల నుంచి ఈ వృత్తిని కొనసాగిస్తున్నా. డిజైనర్ వర్క్‌కు డిమాండ్ ఉండటంతో నాలుగు నెలలు ప్రత్యేక శిక్షణ తీసుకున్నా. నాతోపాటు మరి కొంత మందికి ఉపాధి లభించింది.



మగ్గం వర్క్ చేస్తున్న జ్యోతి, వర్కర్స్

హాయ్... నేస్తాలూ... బాగున్నారా... ప్చ్... 2017 ఇట్టే గడిచిపోయింది. హాయిగా ఆడుతూ పాడుతూ ఆనందంగా గడిపేశాం. సంవత్సరమంతా బోలెడు సంఘటనలు జరిగాయి. అందులో కొన్ని మనల్ని సంతోషపెడితే.. కొన్ని ఏడిపించేశాయి... మరికొన్ని మన ముఖాల్లో నవ్వులు పూయించి అలరించాయి. ఆశ్చర్యపరిచి... ఆటాడించి, మాయ చేసి... ఊరించి ఊరడించాయి ఇంకొన్ని. సరదాగా వీటికి అవార్డులు ప్రకటించేద్దామా... కొత్త ఏడాదిలో అడుగుపెట్టే ముందు... ఒక్కసారి మరొక్కసారి... ఆ ముచ్చట్లు గుర్తుకు చేసుకుందామా!

హాయ్! బుజ్జీ!!

ఎన్నెన్నో గుర్తులు!



మెరిశాడు!

హాలీవుడ్ హీరో...

ఆడుతూ పాడుతూ ఆడుకునే వయసులోనే మన నేస్తం హాలీవుడ్‌లో హీరో అయిపోయాడు. ఈ ఏడాది మెరిసిన చిన్నారిగా నిలిచాడు. ఎందుకంటే తను ఇంగ్లిష్ సినిమాలో పెద్ద పాత్రనే దక్కించుకున్నాడు. అవునూ! ఈ అబ్బాయి పేరు రోనీ ఆకురాతి. వీళ్ల సొంతూరు పశ్చిమ గోదావరి జిల్లాలోని తాడేపల్లిగూడెం. అయితే వీళ్ల అమ్మా నాన్నాలతో కలిసి అమెరికాలోని ఇల్లినాయిస్‌లో ఉంటాడు. నటన మీద తనకున్న ఆసక్తిని గ్రహించిన వాళ్ల అమ్మ రోనీని యాక్టింగ్ స్కూల్లో చేర్చారు. అక్కడే తను నటన పాఠాలు నేర్చుకున్నాడు. చివరికి 'గ్రోయింగ్ అప్ స్మిత్' సినిమాలో హీరోగా నటించే అవకాశాన్ని దక్కించుకున్నాడు. అదీ అంత తేలికగా ఏం రాలేదు. ఆ పాత్ర కోసం వెయ్యి మందికి పైగా పిల్లలు పోటీపడ్డారు. అందరికంటే రోనీ హావభావాలు దర్శకుడికి బాగా నచ్చడంతో చిత్రంలో నటించే అవకాశం వచ్చింది.

జీవి కొంచెం... ఆయుువు ఘనం!



ఆశ్చర్యపరిచింది!

శాస్త్రవేత్తలు ఎప్పుడూ పరిశోధనలు చేసి కొత్త కొత్త సంగతులు బయటపెడుతుంటారుగా. అలా ఈ ఏడాది ఓ ఆసక్తికరమైన విషయం తెలుసుకున్నారు. అదేంటంటే... సముద్రపు లోతుల్లో ఉండే ట్యూబ్ వార్మ్ అనే జీవుల్లో ఒకటైన 'ఎస్కర్పియా లామినటా' గురించి. దేహమంతా గొట్టాల్లా ఉండే ఈ జీవి ఏకంగా 300 ఏళ్ల కన్నా ఎక్కువే జీవిస్తుందట. అందుకే ఇప్పుడున్న జీవరాశులన్నింటిలో అత్యధికంగా బతికే ప్రాణి ఇదే కావచ్చని అనుకుంటున్నారు పరిశోధకులు. ఎక్కువగా గల్ఫ్ ఆఫ్ మెక్సికో సముద్రం లోపల ఉండే ఈ జీవి ఆకారం చిన్నది, దానికి తోడు లోతుల్లో ఉండటం వల్ల ఇప్పటి వరకు దీని గురించి తెలియలేదట. ఏది ఏమైనా భలే జీవి కదూ!



కొత్త కొత్త చాక్లెట్!



ఊరించింది!

చాక్లెట్... ఈ పేరు వింటేనే నోరూరిపోతుంది. అయితే ఇప్పటి వరకు వీటిల్లో డార్క్, మిల్క్, వైట్ చాక్లెట్లే మనకు తెలుసు. కానీ ఈ ఏడాదిలో కొత్త రంగు కొత్త రుచితో ఓ చాక్లెట్ వచ్చి వాటి పక్కన చేరిపోయింది. పేరు రూబీ చాక్లెట్. ఎరుపు గులాబీ రంగులు కల గలిపి ఉంటుంది. ఇప్పటికే తినే ఉంటారుగా. 'అదేంటీ? చిన్న చిన్న చాక్లెట్ బిళ్లలు చాలా రంగుల్లోనే ఉంటాయే మరి దీని ప్రత్యేకత ఏంటో' అనే సందేహం వచ్చిందా? అసలు విషయం ఏమంటే.. వాటన్నింటిలో కృత్రిమ రంగులు కలుపుతారు. కానీ డార్క్, మిల్క్, వైట్, రూబీ చాక్లెట్ రంగులు మాత్రం సహజసిద్ధమైనవి. ఎలాంటి రంగులు కలపకుండా తయారుచేసినవన్నమాట. రూబీ కోకో బీన్స్‌తో తయారు చేశారీ రూబీ చాక్లెట్‌ని. తెలుపు రంగు చాక్లెట్ బార్ మార్కెట్లోకి వచ్చాక అంటే దాదాపు 80 సంవత్సరాల తర్వాత మొదటిసారిగా చాక్లెట్లలో కొత్తరంగు వచ్చింది ఈ ఏడాదిలోనే.



ఆటాడించింది!

గిరగిరా తిప్పేసింది!

ఈ ఏడాదిలో పిల్లల దగ్గర్నించి పెద్దల వరకు ఎవరి చేతిలో చూసినా ఆ వస్తువే ఎక్కువగా కనిపించింది. అందరితో తెగ ఆడేసుకుంది.. ఆటాడించింది. అదేనండి... ఫిడ్జెట్ స్పిన్నర్. మీరూ కొనే ఉంటారుగా! 2017 మార్కెట్లోకి వచ్చిన బొమ్మలన్నింటిలో మొదటిస్థానం దీనిదే. ఆన్‌లైన్ వెబ్‌సైట్లలోనూ ఎక్కువగా కొనుగోలైందీ ఇదే. ఈ బొమ్మతో ఎలా ఆడాలో చూపిస్తూ చేసిన వీడియోలను కోట్ల మంది వీక్షించారు. చేతిలో పట్టేంత పరిమాణంలో మూడు రెక్కలతో ఉండే ఈ చిన్న బొమ్మ పరికరం బేరింగుల సాయంతో బొంగరంలా తిరిగేస్తుంది. ఆట విడుపుకే కాకుండా ఈ బొమ్మ ఒత్తిడిని దూరం చేస్తుందని పేరు తెచ్చుకుంది. ఈ ఏడాదిలో ఆకట్టుకున్న ఈ స్పిన్నర్‌ని ఎప్పుడో 1993లోనే కనిపెట్టారు.



అలరించింది!

ఎమోజీల సందడి..

ఈ ఏడాది వచ్చిన, పిల్లలకు ఎక్కువగా నచ్చిన.. యానిమేషన్ సినిమా 'ది ఎమోజీ'. ఫోను, మెసేజింగ్ యాప్‌ల్లో మనం ఎక్కువగా ఎమోజీల్ని వాడేస్తుంటాం. వాటికే నోరుంటే అవి మాట్లేడేస్తే ఎలాగుంటుంది? అదే ఈ సినిమాలో చూడొచ్చు. దీనిలో హీరో ఎమోజీ జీన్. తోటి ఎమోజీలన్నీ ఒక్కొక్క హావ భావాన్నే పలికిస్తే తాను మాత్రం చాలా రకాల హావ భావాల్ని పలికిస్తుంది. అయితే అదే తన గొప్పదనం అని గుర్తించకుండా పక్కవాటిలా మారాలనుకుంటుంది. అందుకు కోడ్ కనిపెట్టడం, చివరికి తనలా ఉండటమే ప్రత్యేకత అని తెలుసుకోవడం కథ. అయితే ఎమోజీ బొమ్మలు మాట్లాడుకోవడం, వాటి హావభావాలు, వేషధారణ... చూస్తుంటే అన్నీ భలే గమ్మత్తుగా అనిపిస్తాయి. అందుకే ప్రపంచ దేశాలన్నీ ఈ సినిమాని ఆసక్తిగా చూశాయి. సోనీ పిక్చర్స్ తీసిన ఈ సినిమాలో వేషధారణలు తమాషాగా ఉన్నాయి. అలాంటివి ధరించి కొంత మంది వీధుల్లో ఒక్కచోట చేరారు. గిన్నిస్ రికార్డు కొట్టారు.

ఆకు కాదిది జీవి..

మాయ చేసింది!



ఈ ఏడాది శాస్త్రవేత్తలు గుర్తించిన ఓ రకం కీటకం అందరినీ మాయ చేసింది. ఎందుకంటే అదిఅచ్చం ఆకులాగే ఉంటుంది. ఈ జీవి కాట్యాడిడ్ పురుగుల జాతిలో కొత్తది. దాని శరీరం, కాళ్లు.. శరీరభాగాలన్నీ చిగురుటాకుల్లాగే ఉంటాయి. కనుమాయ చేసేలా ఉన్న ఇది శాస్త్రవేత్తల కళ్ల నుంచీ ఇప్పటి వరకూ తప్పించుకుంది. చివరికి ఈ ఏడాదిలో మాత్రం దొరికిపోయింది. మలేసియాలో బోర్నియోలో ఈ వింత పురుగును గుర్తించారు. ఆకులు అలముల మధ్యలో ఉన్న దీన్ని పరిశీలనగా చూస్తే తప్ప ఇది జీవన్న విషయం ఎవ్వరికీ తెలియదు. వీటిల్లో ఆడకీటకాలు ఇలా గులాబిరంగులో నిగనిగలాడుతూ ఉంటాయి. మగవి ఆకుపచ్చ రంగులో ఆకులాగే ఉంటాయి.

పే...ద్ద ఫెర్రిస్ వీల్!



కిక్కిచ్చింది!

మనకు రైడ్లంటే భలే సరదా. వాటిల్లో ఎక్కాలన్నా... వాటి కబుర్లు వినాలన్నా మనకెంతో ఇష్టం మరి. అందుకే ప్రపంచంలో వింతైన భారీ రైడ్లు ఏర్పాటు చేస్తే ఆ సంగతులు వెంటనే చెప్పేసుకుంటాం. అలా ఈ ఏడాదిలో కొత్తగా వచ్చింది ఓ ఫెర్రిస్ వీల్. చైనాలోని వీఫాంగ్ నగరంలో ఏర్పాటు చేశారు దీన్ని. పెద్ద చక్రంలా ఉండి గుండ్రంగా రయ్యి రయ్యిమని తిప్పేసే ఫెర్రిస్ వీల్ తెలుసుగా. వాటిల్లోనే భిన్నమైందిది. ఆ ప్రత్యేకత ఏమిటంటే... చక్రం మధ్యలో చువ్వలు లేని ఏకైక ఫెర్రిస్ వీల్. పైగా ప్రపంచంలోని ఎత్తయిన వీల్స్‌లో ఒకటైన 'లండన్ ఐ' కన్నా ఇదే పెద్దది. 1,771 అడుగుల ఎత్తులో ఉన్న బైలాంగ్ రివర్ బ్రిడ్జ్‌పై కట్టిన ఈ జెయింట్ వీల్ ఎత్తు ఏకంగా 476 అడుగులు. మొత్తం 36 గదులతో భారీ ఉంగరంలా అందర్నీ ఆకర్షించింది. గిరగిరా తిరిగేస్తూ ఎక్కిన వారికి గుండె జారిపోయినట్టు గమ్మత్తయిన అనుభూతినిస్తోంది. తెగ ఆకట్టుకుంది.

ఎంత పనిచేసింది!



భయపెట్టింది!

ఈ ఏడాది కంప్యూటర్లు, ఫోన్లలో పిల్లల్ని భయభ్రాంతులకు గురిచేసిన గేమ్ బ్లూవేల్. బ్లూవేల్ ఛాలెంజ్ పేరుతో ఇది ఆటగాళ్లను ఆత్మహత్య చేసుకునేటట్లు ప్రేరేపించి వారి జీవితాల్ని బలితీసుకుంటుంది. నిజానికి ఈ బ్లూవేల్ డౌన్‌లోడ్ చేసుకుని ఆడే ఆట కాదు. సాఫ్ట్‌వేర్ కూడా కానే కాదు. ఇంటర్నెట్‌కు ఆకర్షితులైన పిల్లలకు ప్రత్యేక స్నేహితులుగా పరిచయం చేసుకుని రహస్యంగా ఆన్‌లైన్ ఛాలెంజ్‌లు ఇస్తుంది. బ్లేడుతో చేతిపై చిత్రాలు గీసుకోవడం లాంటి హింసతో కూడిన టాస్క్‌లతో ప్రాణాలు తీసేస్తుంది. ఈ ఏడాదే వచ్చిన ఈ ఆట కొంత మంది ప్రాణం తీసి వారి ఇంట్లో వారికి తీరని వేదనను మిగిల్చింది. తల్లిదండ్రుల్ని ఎక్కువ కలవర పెట్టిన ఈ గేమ్ ఈ ఏడాది మనల్ని చాలానే భయపెట్టేసింది. ఈ ఆటను నిషేధించే స్థాయికి తీసుకెళ్లింది.

'పంచ' ప్రాణాలే ఫణంగా..

క్లిక్.. క్లిక్



ప్రమాదమని తెలిసినా ద్విచక్ర వాహనాలపై యువతరం సర్కస్ ఫీట్లు ఆపడం లేదు. పోలీసులు నిత్యం తనిఖీలు చేపట్టినా, తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చినప్పటికీ యువతలో మార్పు రావడం లేదు. శనివారం బస్ డిపో రోడ్డులో ద్విచక్ర వాహనంపై ఒక్కరు కాదు.. ఇద్దరు కాదు.. ఏకంగా ఐదుగురు ప్రయాణించడాన్ని 'న్యూస్‌టుడే' క్లిక్‌మన్పించింది.

ఖమ్మం నగరపాలకం, న్యూస్‌టుడే

అర్ధాకలితో అలమటిస్తున్న గిరిజన విద్యార్థినులు

తిరుమలాయపాలెం, న్యూస్‌టుడే: 'మా వంటమనిషి వండుతున్న వంటలు తినలేకపోతున్నాం. ఆమెను మార్చాలని' స్థానిక ప్రభుత్వ గిరిజన బాలికల వసతి గృహం విద్యార్థినులు కొందరు శనివారం సాయంత్రం స్థానిక తహసీల్దారు కృష్ణవేణికి మొరపెట్టుకున్నారు. స్పందించిన తహసీల్దార్ బాలికలతో కలిసి ఎంపీడీవో వెంకటపతిరాజు వద్దకు చేరుకున్నారు. అక్కడ జరిగిన విషయాలను వసతిగృహ పర్యవేక్షకురాలు స్వరూపరాణి సమక్షంలో బాలికలతో మాట్లాడి విషయం తెలుసుకున్నారు. వెంటనే వసతి గృహాన్ని సందర్శించేందుకు వెళ్లి అక్కడ పరిశీలించి, వంటమనిషి పద్మను మందలించారు.

అసలేం జరిగిందంటే...

మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలికల వసతి గృహంలో దాదాపు 120విద్యార్థినులతో వసతి గృహం నిర్వహిస్తున్నారు. ఇక్కడ సిబ్బంది, అధికారుల పనితీరు ఇష్టానురీతిగా ఉంది. దీంతో విద్యార్థినులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. అన్నం నాణ్యంగా పెట్టాలని కోరితే దుర్భాషలాడుతూ... నీళ్లచారుతోనే సరిపెడుతూ... చాటుగా దాచుకోని ఇళ్లకు తీసుకెళ్తున్నారని బాలికలు ఆరోపించారు. సరిపడా భోజనం పెట్టడం లేదనీ, మాతోనే ఊడ్పిస్తున్నారనీ, గిన్నెలు తోమడం వంటి పనులు చేయించుకుంటారని బోరున విలపించారు. తాము తినే భోజనంలో ఏ రోజు మెనూ పాటించరని ఆరోపించారు. సిబ్బంది ఉదయం వచ్చి వంట చేసే వరకు సగానికి పైగా విద్యార్థినులు ఏమి తినకుండా ఖాళీ కడుపుతో మంచినీరు తాగి పాఠశాలకు వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాలను అనేకసార్లు సంబంధిత వార్డెన్‌కు తెలిపితే ఆమె పట్టించుకోవడం లేదన్నారు. సోప్ బిల్లు, దుస్తులను తమకు సకాలంలో సక్రమంగా అందించడం లేదని అధికారులకు విన్నవించారు. ఈ మేరకు ఎంపీడీవో, తహసీల్దారులు స్పందించి రాత్రిపూటకు తయారు చేసిన అన్నం, చారు, కూరలను పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బాలికలను కంటికి రెప్పలా చూడాల్సిన వారే ఇలా ప్రవర్తిస్తే ఎలాగని ప్రశ్నించారు. ఈ విషయం ఉన్నతాధికారులకు తెలియపరుస్తామన్నారు. మరోసారి ఇలా జరిగితే తమకు ఫిర్యాదు చేయాలని బాలికలకు తెలిపారు.



బాలికలతో మాట్లాడుతున్న అధికారులు



క్రీడాకారిణిని అభినందిస్తున్న ఏసీపీ నరేష్‌రెడ్డి

ప్రతిభ నిరూపించుకోండి

ఖమ్మం, క్రీడలు, న్యూస్‌టుడే: క్రమశిక్షణతో కూడిన సాధనతో క్రీడాకారులు అడుగులు వేయాలని, ఫలితాలే లక్ష్యంగా సాధనలో రాటుదేలాలని ఖమ్మం గ్రామీణ మండల ఏసీపీ పి.నరేష్‌రెడ్డి అన్నారు. శనివారం ఖమ్మం సర్దార్‌పటేల్ స్టేడియంలో జరిగిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలను ప్రారంభించి, అనంతరం క్రీడాకారులనుద్దేశించి మాట్లాడారు. అథ్లెటిక్స్‌లో రాణించాలనుకునే వారికి మంచి అవకాశాలు ఉన్నాయన్నారు. వ్యక్తిగత క్రీడాంశాలను ఎంచుకొని సాధన చేసే వారు మంచి ఫలితాలు సాధిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ఛైర్మెన్ ఎం.డి.ఖమర్, జిల్లా అథ్లెటిక్స్ సంఘం అధ్యక్షుడు మందుల వెంకటేశ్వర్లు, శిక్షకుడు గౌస్ ఇతర స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

మోదీ చిత్రపటానికి ముస్లిం మహిళల క్షీరాభిషేకం

ఖమ్మం నగరం, న్యూస్‌టుడే: ట్రిపుల్ తలాఖ్‌ను నిషేధిస్తూ లోక్‌సభలో బిల్లు ఆమోదింపజేయటాన్ని హర్షిస్తూ పలువురు ముస్లిం మహిళలు భాజపా నాయకులతో కలిసి శనివారం ఖమ్మంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా భాజపా జిల్లా అధ్యక్షుడు ఉదయ్ ప్రతాప్ మాట్లాడుతూ తమ ప్రభుత్వం ట్రిపుల్ తలాక్‌ను మత పరంగా చూడకుండా ముస్లిం మహిళలకు జరుగుతున్న అన్యాయాన్ని అడ్డుకునేందుకు రద్దు చేయాలని నిర్ణయించిందన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ముస్లిం మహిళలంతా ఆమోదించి ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో వీరభద్ర ప్రసాద్, షేక్ హసీనా, రిజ్వా, మీరాబీ, ఖాజీబీ, సరస్వతి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ముస్లిం మహిళలు

స్వచ్ఛ మండలంగా ముదిగొండ

● వందశాతం ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలి

ముదిగొండ, న్యూస్‌టుడే: బహిరంగ మలవిసర్జన రహిత మండలంగా ముదిగొండ మండలాన్ని శనివారం ఎంపీపీ పసుపులేటి లక్ష్మి, అధికారులు ప్రకటించారు. మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీపీ పసుపులేటి లక్ష్మి అధ్యక్షతన ప్రత్యేక సర్వసభ్య సమావేశం నిర్వహించి మండలాన్ని ఓడీఎఫ్ మండలంగా ప్రకటించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జడ్పీ ఛైర్‌పర్సన్ గడిపల్లి కవిత మాట్లాడుతూ వందశాతం మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టిన విధంగానే గ్రామాల్లో వందశాతం ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని సూచించారు. ముదిగొండ మండలం చైతన్యవంతమైన మండలమని అన్నారు. అన్ని గ్రామాల్లో వైకుంఠధామాల నిర్మాణం చేపట్టాలని అన్నారు. సమష్టి కృషితో వందశాతం మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేశారని పేర్కొన్నారు. గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దటానికి కృషి చేయాలని సూచించారు. సమావేశంలో జడ్పీటీసీ సభ్యుడు మందరపు నాగేశ్వరరావు, డీఆర్డీఏ జిల్లా అధికారిణి వసంతసేన, ఎంపీడీవో నర్మద, తహసీల్దార్ రమాదేవి, ముదిగొండ సర్పంచి ఉసికల సుధారాణి, ఈవోఆర్డీ శ్రీనివాస్‌రావు, ఏపీవో అజయ్‌కుమార్, ఈసీ కిరణ్, సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు బత్తుల వీరారెడ్డి, బాణాపురం ఎంపీటీసీ సీతారామయ్య, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న జడ్పీ ఛైర్‌పర్సన్ కవిత

జీళ్లచెర్వు నీటిశుద్ధి కేంద్రానికి చేరిన పాలేరు జలాలు

ఎక్కడా అవాంతరాలు లేకుండా 11.7కి.మీ. సాగిన నీటి సరఫరా

కూసుమంచి, న్యూస్‌టుడే: మిషన్‌భగీరథ పథకం పాలేరు సెగ్మెంట్ పథకం ఎలాంటి అవాంతరాలు ఏర్పడకుండా నీటిని చేరవేయడంలో విజయవంతమైంది. పాలేరు జలాశయం వద్ద నిర్మించిన ఇన్‌టేక్‌వెల్ పంప్‌హౌస్‌లో స్విచ్ ఆన్‌చేసిన మోటార్లు 11.70 కిలోమీటర్ల దూరంలోని జీళ్లచెర్వులో నిర్మించిన నీటిశుద్ధి కేంద్రానికి (డబ్ల్యుటీపీ) శనివారం సాయంత్రం నీటిని చేరవేశాయి. శుక్రవారం మధ్యాహ్నం స్విచ్ ఆన్‌చేసిన అధికారులు సాయంత్రం ఆరుగంటల వరకు మోటారు పనితీరు, పైపుల్లో నీటిప్రవాహ తీరును పరిశీలించి సాయంత్రం మోటారును నిలిపివేశారు. తిరిగి శనివారం ఉదయం 9గంటలకు మరో మోటారుకు ఇంజినీర్లు స్విచ్ ఆన్‌చేసి సాయంత్రం వరకు కొనసాగించారు. సాయంత్రం 6గంటల సమయంలో పాలేరు జలాలు జీళ్లచెర్వు డబ్ల్యుటీపీలో నిర్మించిన క్యాలిఫాక్యులేటర్‌కు చేరుకున్నాయి. క్యాలిఫాక్యులేటర్ నుంచి సంప్‌లోకి జాలువారాయి. నీరు జీళ్లచెర్వు కేంద్రానికి చేరిన రెండు గంటల అనంతరం ఇంజినీర్లు మోటారును నిలిపివేశారు. 11.7కిలోమీటర్ల దూరం నీటిని చేరవేసిన పైప్‌లైన్ ఎక్కడా లీకేజీగానీ, ఎయిర్‌వాల్వు లీకేజీగానీ జరగలేదని, పథకం సంపూర్ణంగా విజయవంతమైందని గజనిర్మాణ సంస్థ ఇంజినీర్ వెంకటేశ్వరరావు తెలిపారు. జీళ్లచెర్వులో నీటి ప్రవాహ పరిస్థితిని భగీరథ ఏఈ మురళి పర్యవేక్షించారు.

తెరాస నేతల సందర్శన

పాలేరులో విడుదల చేసిననీరు జీళ్లచెర్వు నీటి శుద్ధి కేంద్రానికి చేరిన సమాచారంతో తెరాస నాయకులు శనివారం సాయంత్రం పరిశీలించారు. సీడీసీ అధ్యక్షుడు జూకూరి గోపాలరావు, తెరాస జిల్లా నాయకుడు వీరవెల్లి నాగేశ్వరరావు, మండలశాఖ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, నాయకులు ముత్తయ్య తదితరులు ఆనందం వ్యక్తం చేశారు.



జీళ్లచెర్వులో క్యాలిఫాక్యులేటర్ కట్టడం పైనుంచి జాలువారుతున్న పాలేరు జలాలు

ఎడమ కాలువ రెండో జోన్‌కు నీరు విడుదల

కూసుమంచి, న్యూస్‌టుడే: కూసుమంచి మండలంలోని పాలేరు జలాశయం నుంచి సాగర్ ఎడమ కాలువ రెండో జోన్‌కు శనివారం సాయంత్రం అధికారులు నీటిని విడుదల చేశారు. రబీలో నీటి ఆరుతడి పంటల సాగుకు ప్రభుత్వం



నీరు విడుదల చేస్తున్న ఎస్ఈ సాయిబాబా

అనుమతించిన నేపథ్యంలో రెండో విడతగా ఎన్నెస్పీ ఎస్ఈ సి.సాయిబాబా నీటిని విడుదల చేశారు. పాలేరు జలాశయం వద్ద ఔట్‌ఫాల్ గేట్ల వద్ద స్విచ్ ఆన్‌చేసి నీటిని విడుదల చేశారు. 2,200 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు డీఈఈ అక్బర్‌బాషా తెలిపారు. కార్యక్రమంలో ఈఈ వెంకటేశ్వర్లు, ఏఈలు నరేందర్, పవన్ పాల్గొన్నారు.

పాలేరు జలాశయానికి చేరుతున్న సాగర్ జలాలు

నాగార్జునసాగర్ జలాశయంలో బుధవారం విడుదల చేసిన నీరు శుక్రవారం రాత్రి పాలేరు జలాశయానికి చేరుకున్నాయి. శనివారం ఉదయం వెయ్యి, మధ్యాహ్నం 2వేలు, సాయంత్రం 2,500 క్యూసెక్కుల నీరు చేరుతోంది. దీంతో పాలేరు జలాశయం నీటిమట్టం 21.70 అడుగులకు చేరుకుంది.

పాలేరు కాలువకూ... పాలేరు కాలువకు కూడా సాయంత్రం నీటిని విడుదల చేశారు. కాలువ ఆయకట్టు పరిధిలో అవసరాల మేరకు 150 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు.

సబ్ ఇన్‌స్పెక్టర్లకు ఉద్యోగోన్నతి, పోస్టింగులు

ఖమ్మంనేరవిభాగం, న్యూస్‌టుడే: ఉభయ జిల్లాల్లో పలువురు సబ్ ఇన్‌స్పెక్టర్లకు సర్కిల్ ఇన్స్‌పెక్టర్లుగా ఉద్యోగోన్నతితోపాటు పోస్టింగులు ఇస్తూ వరంగల్ నార్త్‌జోన్ ఐజీ నాగిరెడ్డి ఉత్తర్వులు విడుదల చేశారు. వారి వివరాలిలా ఉన్నాయి.

జిల్లా	పేరు	పోస్టింగ్
భద్రాద్రి కొత్తగూడెం	ఎన్.కరుణాకర్	ఇంటెలిజెన్స్
భద్రాద్రి కొత్తగూడెం	వడ్డెపల్లి మురళీ	డీటీసీ ఆదిలాబాద్
భద్రాద్రి కొత్తగూడెం	కన్నం కుమారస్వామి	కొత్తగూడెం వన్‌టౌన్
భద్రాద్రి కొత్తగూడెం	కొప్పుల సతీష్	డీసీఆర్‌బీ ఆదిలాబాద్
ఖమ్మం	పైండ్ల మల్లయ్య	ఎస్‌బీ రామగుండం
ఖమ్మం	ముసుగు అబ్బయ్య	అశ్వారావుపేట
ఖమ్మం	జాటోత్ వసంతకుమార్	ఖమ్మం కమిషనరేట్
ఖమ్మం	తాటిపాముల కరుణాకర్	ఇంటెలిజెన్స్
ఖమ్మం	మడిపల్లి నాగరాజు	ఎస్‌బీ భద్రాద్రి కొత్తగూడెం

అవివాహితులకు సువర్ణావకాశం

ఈనాడు పెళ్లిపందిరి.నెట్ వారి ఆధ్వర్యంలో అన్ని కులాల వారికి ఉచిత రిజిస్ట్రేషన్ కార్యక్రమం

ఈనాడు పెళ్లిపందిరి.నెట్ వారి ఆధ్వర్యంలో అన్ని కులాల వారి అవివాహితులైన యువతీ యువకుల కోసం ఉచిత రిజిస్ట్రేషన్ చేసుకొనే అవకాశం కల్పించటం జరిగింది. దీని ద్వారా వివాహ సంబంధాలు చూసుకోవడం మరింత సులభతరం అవుతుంది. ఆసక్తి గల యువతీ/యువకులు, తల్లిదండ్రులు వధూవరుల వివరాలను ఉచిత రిజిస్ట్రేషన్ చేసుకోవడం కోసం, యువతీ/యువకుల ఫోటో, ఐడీ ప్రూఫ్(ఆధార్ (లేదా) డ్రైవింగ్‌లైసెన్స్ (లేదా) ఓటరు కార్డు) తీసుకురాగలరు. తమ సందేహాలను నివృత్తి చేసుకోవటం కోసం ఈనెల 31వ తేదీన ఆదివారం ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు ఈ దిగువ చిరునామాలో సంప్రదించగలరు. డోర్ నెం:9-3-71, 3వఅంతస్తు, ఇ.ఆర్.ఆర్.కాంప్లెక్స్, స్టేషన్ రోడ్డు, ఖమ్మం. ఫోన్: 8008550131. నిరంతరం ప్రత్యక్ష సేవలు మరియు సమాచారం కోరువారికి నిర్ణీత రుసుముతో ప్యాకేజీలు కూడా లభ్యమవుతాయి.

ఎన్డీ నిరసన ప్రదర్శన

ఖమ్మంమయూరిసెంటర్, న్యూస్‌టుడే : సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ (చంద్రన్నవర్గం) కార్యకర్తలపై తప్పుడు కేసులు నమోదు చేశారని, వెంటనే వాటిని ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ శనివారం నగరంలో ఎన్డీ కార్యకర్తలు నిరసన ప్రదర్శన నిర్వహించారు. స్థానిక చండ్ర పుల్లారెడ్డి భవన్ నుంచి మయూరిసెంటర్, వైరా రోడ్డు మీదుగా ధర్నాచౌక్ వరకు నిరసన ప్రదర్శన కొనసాగింది. అనంతరం ధర్నాచౌక్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్డీ జిల్లా కార్యదర్శి కోలేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఖానాపురం హవేలి పరిధిలో ప్రభుత్వ భూమిని కాజేసేందుకు రియల్ ఎస్టేట్ మాఫియా కుట్రలు పన్నిందన్నారు. వాటిని అడ్డుకున్న ఎన్డీ కార్యకర్తలపై తప్పుడు కేసులు నమోదు చేశారని వెంటనే ఆ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎన్డీ నాయకులు తిమ్మిడి హనుమంతరావు, గిరి, కళాధర్, ఖాసీమ్, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: 2018 సంవత్సరం జయప్రదం కావాలంటే..., లక్ష్మీదేవి అనుగ్రహం కోసం సంప్రదాయరీత్యా 2018ని ఎలా స్వాగతించాలి?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్యకావ్యం) 11-00: జబర్దస్త్ (కామెడీ షో రిపీట్).

మధ్యాహ్నం

12-00: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్) 12-30: ఢీ-10 (సుప్రీం డాన్స్ షో) (రిపీట్), 2-00: సండే సూపర్‌హిట్ సినిమా: సామాన్యుడు (జగపతిబాబు).

సాయంత్రం

04-30: పుష్పకవిమానం (ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం...) కమల్‌హాసన్, రేవతి, ఊర్వశి నటించిన 'ఆడవాళ్ళకు మాత్రమే' - చిత్ర విశేషాలు, 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్), 07-00: స్వరాభిషేకం: సుమధుర స్వరకర్తలు అందించిన అపురూప గీతాలతో...

రాత్రి

09-00: ఈటీవీ న్యూస్, 9-30: ఇట్స్ టైమ్ టు పార్టీ 2018 (గ్రాండ్ ఈవెంట్) న్యూఇయర్ స్పెషల్ నవ్వుల నజరానా...

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం

11:00 పోవే..పోరా రిపీట్
12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00 పటాస్ పంచెస్ రిపీట్
03:00 కిర్రాక్ కిడ్స్ రిపీట్

సాయంత్రం

04:00 పటాస్ రిపీట్
05:00 సండే కామెడీ మూవీ.. 'శ్రీ కనక మహాలక్ష్మి రికార్డింగ్ డాన్స్ ట్రూప్ '

రాత్రి

07:30 పటాస్ పంచెస్ రిపీట్
08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30 నా షో నా ఇష్టం రిపీట్
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ సద్గురు సన్నిధిలో (ఉ.6:00)
- ★ మానస (ఉ.6:30, 7:00, 10:00, 10:30, 11:00)
- ★ సైజ్ జీరో (ఉ.7:30)
- ★ అమృతం (ఉ.8:00, మ.12:00, 1:00, సా.6:00, రా.8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.12:30, 1:30, సా.6:30, రా.08:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ.9:00, మ.2:00, రా.7:00, 9:00, 10:00)
- ★ డా.ఈటీవి (ఉ.9:30, మ.2:30, 3:30, రా.7:30, 9:30, 10:30)
- ★ అందరికి ఆరోగ్యం (మ.3:00)
- ★ అమృతం చిరుధాన్యాలు స్పెషల్ (రా.11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: మధురానగరిలో (శ్రీకాంత్, నిరోషా) 10-00: మార్నింగ్ షో: బ్రహ్మచారి (ఏఎన్నార్) మధ్యాహ్నం: 1-00: మాట్నీ: మగ మహారాజు (చిరంజీవి) సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: రాజ్‌కుమార్ (శోభన్‌బాబు) రాత్రి: 7-00: ఫస్ట్ షో: నర్తనశాల (ఎన్టీఆర్, సావిత్రి) 10-00: సూపర్‌మస్తీ: వండర్‌ఫుల్ ఈవెంట్.

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ఆకుకూర చిరుధాన్యాల పూరీ & బుల్గుర గోధుమ బెర్రీ క్రేప్స్, ఉ.8:30 వావ్ ఏమి రుచి - బొహెమియన్ సాస్ & ఆనియన్ రింగ్స్, ఉ.9.30: గోరు ముద్దలు - సూజీ & బ్రెడ్ పిజ్జా, ఉ.9.45: మమ్మీస్ కిచెన్ - కోకోనట్ కాజు మైసూర్ పాక్, ఉ.11.00: బాబాయ్ హోటల్ - తెలగపిండి ఎండు రొయ్యలు కూర & రొయ్యల కారం, ఉ.11.30: షాహీ దక్కని - తుటక్ & తల్వా ముర్గ్, మ.12.00, రా.8.30: సూపర్ భీమ్ - గేమ్ షో, మ.1.00, సా.5.30: అతిథి - మీ ఇంటింటి నేస్తం (న్యూ ఇయర్ స్పెషల్స్), మ.1.30, రా.10.30: ఆహారవీధిలో - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.2.00: చోటా షెఫ్ - పొటాటో వీల్స్, మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు - పుట్నాలపిండి పాపిడి & స్వీట్ ఊతప్పం, మ.2.45: పదండి విందుకు - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.3.15: టేస్ట్ ఆఫ్ ఇండియా (పంజాబీ క్యూసైన్) - మఖనీ ఔర్ పన్నీర్ మఖ్‌మలీ, సా.3.30: కారాలు, పొడులు - మెంతి గసాల కారం పొడి & మెంతి రోటి పొడి, సా.4.30: షాహీ దక్కని - తుటక్ & తల్వా ముర్గ్, రా.7.30: చటపట (అత్తమ్మ రుచుల స్పెషల్) - ఖీమ సమోసా, రా.7.45: డైట్ మెనూ - మష్రూమ్ ఆమ్లెట్, రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో - కోడిగుడ్డు శెనగల ఛాట్ & గోధుమగడ్డి బాదం పాన్‌కేక్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ం, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: కొత్త ఏడాది సరికొత్తగా..., 01-00 ఈటీవీ 360 ం, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: వైద్యరంగం@2017, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: శ్రీ మహాగణపతి దేవస్థానం, కల్పతి అగ్రహారం, పాలక్కడ్, కేరళ, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360ం, 09-00: మార్గదర్శి: హేమమాలిని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి!.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360ం, 08-30 యువ (రి), 09 -00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: కొత్త ఏడాది సరికొత్తగా..., 01-00 ఈటీవీ 360ం, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర, శ్రీ నందీశ్వరస్వామి దేవస్థానం, రాయచూర్, కర్ణాటక, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: వైద్యరంగం@2017, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360ం, 09-00: మార్గదర్శి: హేమమాలిని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!.

ఏ ఛానల్లో ఏముంది.. 31-12-2017

SVBC (TTD): **ఉదయం:** 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 వేదసూక్తం, 11-30 స్పెషల్ న్యూస్ - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 నరసింహ దివ్యక్షేత్రాలు, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్రనామామృతం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 విలువలు - విజ్ఞానం, 05-00 లైవ్ ఎస్.డి సేవ + స్పెషల్ న్యూస్ + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భవయామి రఘురామం, 08-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 అద్భుత ఆలయాలు - మురుడేశ్వర్ ఆలయం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 లైవ్ నామసంకీర్తనం.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీగణేశ సహస్రం, 6-30 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 అర్చన, 7-30 శ్రీ కనకధారస్తోత్రం, 8-00 పుణ్యక్షేత్రం, 9-00 వారఫలం, 10-00 వైకుంఠవైభవం, 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం.. జీవననాదం, 04-30 పుణ్యక్షేత్రం, 5-00 శ్రీకనక ధారస్తోత్రం, 5-30 శ్రీగణేశసహస్రం, 06-00 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 భక్తివిశేషాలు 7-30 అదృష్టం-2018, 8-30 వైకుంఠవైభవం, 9-00 వారఫలం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు 11-00 స్వాగతం-2018 (లైవ్).

జీ తెలుగు: **ఉదయం:** 06-30 టెలీషాపింగ్, 07-00 జీటియమ్- టెలీషాపింగ్, 07-30 ఓం కారం, 08-00 డా. సుభాష్ చంద్ర షో, 10-00 సినిమా: సుప్రీమ్, 9-00 జీ గోల్డెన్ అవార్డ్స్ 2017, **మధ్యాహ్నం:** 01-00 సినిమా: రారండోయ్ వేడుక చూద్దాం, 04-00 జీ గోల్డెన్ అవార్డ్స్ 2017 , **సాయంత్రం:** 06-00 సినిమా: శ్రీమంతుడు, **రాత్రి:** 09-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా, 10-00 గోల్డ్‌రష్ (రిపీట్), 11-00 పోలీస్ డైరీ.

మా: **ఉదయం:** 06-30 మ్యూజిక్ బాక్స్, 07-00 ఫిల్మ్ బేస్ట్, 07-30 విహారి, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 09-00 సినిమా: సింగం-3, **మధ్యాహ్నం:** 12-30 సినిమా: జనతా గ్యారేజ్, 04-00 సినిమా: మన్యం పులి, **సాయంత్రం:** 07-00 సినిమా: ఫిదా, 10-00 సాహో రే 2018.

జెమిని: **ఉదయం:** 06-30 టెలీషాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 స్పెషల్ ప్రోగ్రామ్, 08-30 సినిమా: కిట్టు ఉన్నాడు జాగ్రత్త, **మధ్యాహ్నం:** 11-20 సినిమా: అల్లుడు శీను, 02-25 సినిమా: టెంపర్, **సాయంత్రం:** 05-30 సినిమా: పైసా వసూల్, **రాత్రి:** 08-30 ఫిదా: మీ ఫేవరేట్ స్టార్‌తో.., 09-30 బ్లాక్ బాస్టర్, 10-30 హ్యాపీ హ్యాపీ 2018.

HBO: ఉదయం: 06-14 స్టార్ ట్రెక్, 08-19 బీతోవెన్, 09-57 ది డిక్టేటర్, 11-23 ఐరన్‌మ్యాన్, మధ్యాహ్నం: 01-36 ది హ్యాంగ్ ఓవర్ పార్ట్ 2, 03-19 మడ్‌గాస్కర్: ఎస్కేప్ 2 ఆఫ్రికా, సాయంత్రం: 04-58 ది డార్క్‌నైట్ రైజెస్, రాత్రి: 08-00 ట్రాన్స్‌ఫార్మర్స్ : రివెంజ్ ఆఫ్ ది ఫాలెన్, 10-43 జి.ఐ.జో :రిటాలియేషన్.

స్టార్ మూవీస్: **ఉదయం:** 06-16 పెర్సీ జాక్సన్: సీ ఆఫ్ మాన్‌స్టర్స్, 08-23 ది అడ్వెంచర్స్ ఆఫ్ టిన్‌టిన్, 10-30 జుమాంజి, **మధ్యాహ్నం:** 12-40 జూటోపియా, 02-46 ట్రోల్స్, **సాయంత్రం:** 04-34 ఇండిపెండెన్స్‌డే :రిసర్జెన్స్, **రాత్రి:** 07-06 కుంగ్ ఫూ పాండా 3, 09-00 రోగ్ వన్: ఎ స్టార్ వార్స్ స్టోరీ, 11-48 ఛాపి.

సోనీ పిక్స్: ఉదయం: 06-00 ది గార్డియన్, 07-50 2012, 11-15 ది షాలోస్, మధ్యాహ్నం: 01-00 ది మమ్మీ రిటర్న్స్, 03-51 బిగ్ హీరో 6, సాయంత్రం: 06-03 ది కరాటే కిడ్, రాత్రి: 09-14 లూసి, 11-00 హిట్స్.

స్టార్ గోల్డ్: ఉదయం: 05-30 లిటిల్ కృష్ణా 3: ది వండరస్ ఫీట్స్, 07-30 సింగం రిటర్న్స్, 10-35 సర్దార్‌జీ 2, మధ్యాహ్నం: 01-35 హౌస్‌ఫుల్ 2, సాయంత్రం: 05-00 సన్ ఆఫ్ సర్దార్, రాత్రి: 07-55 సింగం, 11-00 బజరంగీ బాయ్‌జాన్.

అన్నదాతలో...

రేపు ఉదయం 6.30 గం.లకు

1. రబీ వేరుశనగలో తిక్కా ఆకుమచ్చ తెగులు నివారణ
2. నాణ్యమైన బెల్లం తయారీ-అధిక బెల్లందిగుబడికి సూచనలు
3. పాలీహౌస్‌లో చామంతి సాగుతో లాభాలు పొందుతున్న రైతు దంపతులు

ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు.



టొమాటోలో నులిపురుగుల నివారణ: డైకోఫాల్ 2 మి.లీ. నీటికి కలిపి మొక్కలపై పిచికారి చేసుకోవాలి. నేల ద్వారా వ్యాపించే వ్యాధి కారకాలను నియంత్రించేందుకు.. నేలను ఒక నెల ముందు 37 శాతం ఫార్మాల్డిహైడ్‌తో సూక్ష్మజీవి రహితం (స్టెరిలైజేషన్) చేయాలి. మొజాయిక్ వైరస్ బారిన పడిన మొక్కలను వెంటనే పీకి కాల్చి వేయాలి.

జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

వరినారు పెంపకంలో జాగ్రత్తలు



యాసంగి వరినారు పెంపకంలో పాటించాల్సిన యాజమాన్య పద్ధతులను కంపసాగర్ కేవీకే శాస్త్రవేత్త శంకర్ సూచించారు. యాసంగిలో నారుమడికి ప్రత్యేక శ్రద్ధ అవసరం. నారుమడిని 10-12 రోజుల వ్యవధిలో మూడు దఫాలుగా దమ్ముచేసి చదును చేసుకోవాలి. రెండు గుంటల నారుమడికి 2 క్వింటాళ్ల కోళ్ళ ఎరువు లేదా వర్మి కంపోస్ట్ వేసి కలియదున్నాలి. దీనివల్ల చలి వాతావరణంలో కూడా నారు ఎదుగుదల బాగా ఉంటుంది.

విత్తనశుద్ధి: కిలో విత్తనానికి 3 గ్రా. కార్బండాజిమ్ కలిపి విత్తనశుద్ధి చేయాలి. తడి విత్తనానికి దంప నారుమడి అయితే లీటర్ నీటికి 1 గ్రా. కార్బండజిమ్ కలిపిన ద్రావణంలో విత్తనాలను 24 గంటలు నానబెట్టి ఒక రోజు మండె కట్టుకోవాలి. ఖరీఫ్‌లో పండించిన విత్తనాలను వెంటనే యాసంగిలో సాగు చేసే పక్షంలో, నిద్రావస్థను గమనించి విత్తుకోవాలి. నిద్రావస్థను తొలగించేందుకు లీటర్ నీటికి 6.6 మి.లీ. గాఢ నత్రికామ్లం కలిపిన ద్రావణంలో విత్తనాలను నానబెట్టాలి.

ఎరువుల యాజమాన్యం: రెండు గుంటల నారుమడికి 2 కిలోల నత్రజని చొప్పున.. కిలో విత్తనం చల్లే ముందు, మరో కిలో విత్తిన 12-14 రోజులకు వేయాలి. 2 కిలోల భాస్వరం, కిలో పొటాష్‌నిచ్చే ఎరువులు దమ్ములోనే వేయాలి.

రాత్రి వేళ్లలో ఉష్ణోగ్రతలు చాలా తక్కువగా ఉన్నప్పుడు.. నార్లు ఎర్రబడుతుంటాయి. దీనిని అధిగమించేందుకు వరి నారు మళ్ల పక్కన కర్రలు పాతి, పాలిథీన్ షీట్ లేదా ప్లాస్టిక్ సంచులతో కుట్టిన పట్టాలను రాత్రి వేళ కప్పి, ఉదయాన్నే తీసేయాలి. చలి ఎక్కువగా ఉన్నప్పుడు నారుమడిలో రాత్రి వేళ నీరు నిండుగా ఉంచి, తెల్లవారుజామున తీసేసి కొత్త నీరు పెట్టాలి. యాసంగిలో కాండంతొలుచు పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటుంది. కాబట్టి నారుదశ నుండి సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. నారు తీయడానికి వారం రోజుల ముందు రెండు గుంటల నారుమడికి (200 చ.మీ.) కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలు 800 గ్రాములు వేయాలి. ఈ చర్యల ద్వారా నారు చలి వాతావరణాన్ని తట్టుకొని, ఆరోగ్యంగా పెరిగి 25-30 రోజులలో, 3 ఆకులతో నాటు వేసే దశకు వస్తుంది. రబీలో జింక్ లోప లక్షణాలు కన్పిస్తే.. నివారణకు జింక్‌సల్ఫేట్ 2 గ్రా., లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలి.

– న్యూస్‌టుడే, త్రిపురారం

వ్యవసాయ పరిజ్ఞానం- క్విజ్

1. కింది పోషక ధాతువుల్లో పంట మొక్కలు, పండ్ల వృక్షాలకు తప్పనిసరిగా వాడాల్సిన అవసరం లేని సూక్ష్మపోషకం?
ఎ) మాంగనీసు బి) బోరాన్
సి) సోడియం డి) సున్నం

2. ఖనిజాలు అనేవి ముఖ్యంగా?
ఎ) పంటల సాగుకు అవసరమైనవి
బి) పునరుత్పత్తి చేయలేనివి
సి) పరిశ్రమాభివృద్ధికి డి) ఏదీకాదు

3. భారతదేశంలో అత్యల్ప వర్షపాతం ఉన్న ప్రాంతం?
ఎ) దక్కను పీఠభూమి బి) జైసల్మేర్
సి) అనంతపురం డి) జోధ్‌పూర్

4) పొగమల్లె బెడద లేకుండా చేసేందుకు శాశ్వత నివారణ చర్య ఏది?
ఎ) వేసవి లోతు దుక్కులు చేసి 2, 3 సంవత్సరాలు పంటమార్పిడి చేయాలి
బి) లోతుదుక్కులు చేసి వంగ టొమాటోతో పంట మార్పిడి చేయాలి
సి) లోతు దుక్కులు చేయాలి
డి) పంట విరామం పాటించాలి

5. సూక్ష్మజీవులను ఉపయోగించి కాలుష్య కారకాలను నిర్మూలించే విధానాన్ని ఏమంటారు?
ఎ) బయో అక్యుమలేషన్ బి) బయోలాజికల్ కంట్రోల్ సి) బయోరెమిటేషన్
డి) బయోమ్యాగ్నిఫికేషన్

6. తెలంగాణ ప్రాంతంలో ఎక్సాలి పంటగా చెరకు నాటేందుకు అనువైన సమయం?
ఎ) ఆగస్టు నుండి సెప్టెంబరు బి) డిసెంబరు నుండి జనవరి సి) జనవరి నుండి మార్చి
డి) జూన్ మొదటి వారం నుండి జులై ఆఖరు

7. నువ్వు పంటకు అనువైన సమయం ఏది?
ఎ) వర్షాకాలం బి) మాఘీ పంటకాలం
సి) చలికాలం డి) వేసవికాలం

8. కర్బూజ సాగుకు నేల ఉదజని సూచిక ఎంతుండాలి?
ఎ) 5.5 కంటే తక్కువ బి) 6.0 నుండి 7.0 వరకు మిక్కిలి అనుకూలం సి) 8.5 కంటే ఎక్కువ
డి) 4.0 నుండి 5.0 వరకు మిక్కిలి అనుకూలం

9. అగాకర జాతి మొక్కల ప్రత్యుత్పత్తి ఎలా?
ఎ) విత్తనం ద్వారా బి) 5 కణుపులున్న కొమ్మల ద్వారా సి) దుంపల ద్వారా
డి) వీలును బట్టి అన్ని విధానాలలో

సమాధానాలు

1) సి 2) బి 3) బి 4) ఎ 5) సి
6) బి 7) డి 8) బి 9) డి

కూర్పు: గొంటుముక్కల రామయ్య

రైల్వే కార్మికుల వాహన ర్యాలీ

ఖమ్మంకమాన్‌బజార్, న్యూస్‌టుడే : రైల్వే కార్మికుల సమస్యలపై అద్యయనం చేసేందుకు సౌత్‌సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. శనివారం ఖమ్మం రైల్వే స్టేషన్‌లో చేపట్టిన ర్యాలీనుద్దేశించి యూనియన్ హెడ్ క్వార్టర్ ఇంచార్జి సగ్గుర్తి రమేష్ మాట్లాడారు. కార్మికులపై అధికారుల వేధింపులు అధికమయ్యాయని ఆరోపించారు. కనీస వసతులు కల్పించకుండా హక్కులను కాలరాస్తున్నారని దుయ్యబట్టారు. లక్ష్యాలను నిర్దేశిస్తూ వందమంది చేయాల్సిన పనిని 20 మందితో చేయిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కన్వీనర్ అంజయ్య, నాయకులు రాజు, హరిలాల్, రమేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్లు దాఖలు

ఖమ్మం న్యాయవిభాగం, న్యూస్‌టుడే: జిల్లా న్యాయవాద సహకార సంఘానికి జనవరి 5న జరగనున్న 12 మంది డైరెక్టర్ల ఎన్నికలకు 23మంది న్యాయవాదులు శనివారం నామినేషన్లు దాఖలు చేశారు. జనవరి 2న నామినేషన్లు ఉపసంహరణ ప్రక్రియ ఉంటుందని ఎన్నికల అధికారి పి.వరప్రసాద్ తెలిపారు. అదే రోజు సాయంత్రం ఎన్నికల రంగంలో నిలిచే అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారు. 23 మందిలో 3మహిళా న్యాయవాదులు పోటీపడుతున్నారు. మొత్తం ఈ సహకార సంఘంలో 314 మంది న్యాయవాదుల ఓటర్లు ఉన్నారు. అత్యధికంగా ఓట్లు వచ్చిన ప్రాధన్యతా క్రమంలో 12మంది అభ్యర్థులను గెలుపొందిన వారిగా ప్రకటిస్తారు. ప్రతీ ఓటరు బ్యాలెట్ పేపర్‌లో 12మందికి మాత్రమే ఓటు వేయాల్సి ఉంటుంది. ఎక్కువ మందికి ఓటు వేస్తే మొత్తం ఓటు చెల్లకుండా పోతుంది.

ఎన్నెస్పీ మానిటరింగ్ ఈఈగా వెంకటేశ్వర్లు

ఖమ్మం నగరం, న్యూస్‌టుడే: ఖమ్మం ఎన్నెస్పీ డివిజన్ ఈఈగా కోట వెంకటేశ్వర్లును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఆయన నిర్మల్ జిల్లాలోని కడెం ప్రాజెక్టు ఈఈగా పనిచేస్తున్నారు. ఖమ్మంలోని ఎన్నెస్పీ మానిటరింగ్ డివిజన్ ఈఈగా పుల్లయ్య పనిచేస్తూ గత అక్టోబర్ 10 తేదీన గుండె పోటుతో మరణించారు. అప్పటి నుంచి డివిజన్ ఈఈ మంగళపుడి వెంకటేశ్వర్లు అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మధిర మండలం ఇల్లూరు గ్రామానికి చెందిన కోట వెంకటేశ్వర్లు గతంలో జిల్లాలోని దుమ్ముగూడెం ప్రాజెక్టులో పనిచేశారు.

బస్‌పాస్‌ల క్యాంపు

ఖమ్మం గట్టయ్యసెంటర్, న్యూస్‌టుడే: టీఎస్ ఆర్టీసీ ప్రయాణికులకు నూతన సంవత్సర శుభాకాంక్షలతో ఖమ్మం బస్టాండులో జనవరి 1, 2018 నుంచి ప్రత్యేకంగా క్యాట్‌కార్డు, వికలాంగుల బస్‌పాస్ క్యాంపును నిర్వహించనున్నామని, ఈ అవకాశాన్ని ప్రయాణికులు వినియోగించుకోవాలని డిపో మేనేజర్ జి.వి.ఎస్ నారాయణ తెలిపారు. వివరాలకు 73825 57547, 9959225965 నంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు.

విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలి: ఎంపీ పొంగులేటి

ఖమ్మం విద్యావిభాగం, న్యూస్‌టుడే: విద్యారంగంలో తన కంటూ ఓ ప్రత్యేకతను కలిగి విద్యార్థుల భవితను ఉన్నతంగా తీర్చిదిద్దుతున్న విద్యాసంస్థ న్యూవిజన్ అని ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం న్యూవిజన్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో శనివారం రాత్రి నిర్వహించిన మైల్‌స్టోన్ అకడమిక్ ఎక్స్‌లెన్స్ అవార్డుల ప్రధానోత్సవంలో ఎంపీ పొంగులేటి, ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ ముఖ్యఅతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ జిల్లా విద్యాగుమ్మంగా అలరారడానికి న్యూవిజన్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడుతూ మమత వైద్యకళాశాలలో ఇదే సంస్థకు చెందిన అనేక మంది విద్యార్థులు వైద్యవిద్యను చదువుతున్నారన్నారు. ప్రాథమిక దశ నుంచి పదోతరగతి వరకు కూడా పాఠశాల విజయవంతంగా నిర్వహిస్తూ ప్రతిభ కలిగిన విద్యార్థులను తయారు చేస్తున్నారని అన్నారు. న్యూవిజన్ విద్యాసంస్థల ఛైర్మన్ సీహెచ్‌జీకే ప్రసాద్ మాట్లాడుతూ గతంలో ఖమ్మంలో ఐఐటీ, ఎన్‌ఐటీ విద్యకు సరైన శిక్షణ ఉండేది కాదని, చాలామంది తల్లి దండ్రులు సుదూర ప్రాంతాల్లోని మహానగరాలకు పంపేవారని అన్నారు. సంస్థను స్థాపించి ఎందరినో ఐఐటీ,ఎన్ఐటీ, మెడికల్ విద్యార్థులుగా తయారు చేసిన ఘనత తమ విద్యాసంస్థకు దక్కుతుందన్నారు. విజేతలైన వారికి ప్రతిభ పురస్కారాలు అందజేయడం కోసం ఈకార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగిందని చెప్పారు. ప్రిన్సిపల్ ఎండి.ఆబాద్‌అలీ మాట్లాడారు. న్యూవిజన్ విద్యాసంస్థల డైరెక్టర్ సీహెచ్.గోపీచంద్, జూనియర్ కళాశాల డీన్ సంజయ్‌సింగ్, ప్రిన్సిపల్స్ మైఖేల్, వీవీఎస్ రాజు, మాధవి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.



విద్యార్థినికి నగదు పురస్కారాన్ని అందజేస్తున్న ఎంపీ పొంగులేటి, ఎమ్మెల్యే అజయ్, విద్యా సంస్థల ఛైర్మన్ ప్రసాద్ తదితరులు

ప్రతిభావంతులకు నగదు పురస్కారాలు

ఐఐటీ, ఎన్‌ఐటీ, మెడికల్ విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కలిగిన విద్యార్థులకు నగదు అవార్డులు అందజేశారు. 2015-16లో మెడికల్ ర్యాంకు పొందిన బి.శిల్పికకు రూ.లక్ష నగదు పురస్కారాన్ని అందజేశారు. 2015-16లో ఇంటర్ బైపీసీలో స్టేట్ టాపర్‌గా నిలిచిన ఆర్.శివానికి రూ.50వేల నగదు పురస్కారాన్ని, 2015-16లో ఐఐటీలో 350వ ర్యాంకు సాధించిన సీహెచ్.విష్ణుభరత్‌కు రూ.25వేల నగదు పురస్కారాన్ని, 750వ ర్యాంకు సాధించిన జి.ఉత్తమ్‌కు రూ.20వేల నగదు పురస్కారాన్ని అందజేశారు. అదే విధంగా ప్రతిభ చూపిన 220 మంది విద్యార్థులకు నగదు బహుమతులతో పాటు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందజేశారు.

డీసీసీబీ కాలమానిని ఆవిష్కరణ

ఖానాపురం హవేలి,న్యూస్‌టుడే: నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఛైర్మన్ మువ్వా విజయ్‌బాబు శనివారం జిల్లా ప్రధాన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిబ్బందికి, రైతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బ్యాంకు సీఈవో వసంతరావు, ఎదులాపురం సోసైటి ఛైర్మన్ మంకెన నాగేశ్వరరావు, డీజీఎంలు వేణుగోపాల్, పద్మావతి, ఆనందరావు ఏజీఎంలు, మేనేజర్‌లు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

ఖమ్మం నగరం, న్యూస్‌టుడే: గ్రానైట్ పరిశ్రమల యజమానుల సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన 2018 దైనందిని, కాలమానినిలను శనివారం రాత్రి ఖమ్మంలోని సంఘం కార్యాలయంలో ఆవిష్కరించారు. సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తాళ్లూరి మధుసూదన్, వేముల రవికుమార్, వజినేపల్లి శ్రీనివాసరావు, యలమద్ది శ్రీనివాసరావు, పారా నాగేశ్వరరావు, యుగంధర్, రాంబాబు వీటిని ఆవిష్కరించారు. అనంతరం సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ 2017లో గ్రానైట్ పరిశ్రమ అనేక ఆటుపోట్లు ఎదుర్కొందని, సంక్షోభంలో చిక్కుకున్న పరిశ్రమను అందరూ ఐక్యంగా పోరాడి ప్రమాదం నుంచి రక్షించుకున్నారని పేర్కొన్నారు. 2018లో పరిశ్రమకు మంచి రోజులు రావాలని, పరిశ్రమ అభివృద్ధి పథంలో పయనించాలని ఆకాంక్షించారు.

ఖమ్మంవిద్యావిభాగం,న్యూస్‌టుడే: యూటీఎఫ్ నూతన సంవత్సర కాలమానిని శనివారం ఖమ్మంలోని జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో డీఈవో వాసంతి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏడీ మురళీకృష్ణ, కార్యాలయ సూపరింటెండెంట్ పావన్‌రావు, యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జీవీ నాగమల్లేశ్వరరావు, ఎన్.వీరబాబు, నాయకులు రమాదేవి, మహబూబ్‌అలీ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



కాలమానిని ఆవిష్కరిస్తున్న మువ్వా విజయ్‌బాబు, సీఈవో తదితరులు



యూటీఎఫ్ కాలమానిని ఆవిష్కరిస్తున్న డీఈవో వాసంతి

పోలీసులకు ఉద్యోగోన్నతులు

ఖమ్మం నేరవిభాగం, న్యూస్‌టుడే: ఖమ్మం కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న నలుగురు ఏఎస్సైలకు ఎస్సైలుగా, 59మంది హెడ్ కానిస్టేబుళ్లకు ఏఎస్సైలుగా ఉద్యోగోన్నతులు లభించాయి. ఉద్యోగోన్నతి పొందిన పోలీసులను శనివారం సీపీ తఫ్సీర్ ఇక్బాల్ అభినందించారు. ఎస్సైలుగా ఉద్యోగోన్నతి పొందిన వారిలో ఎస్. కోటయ్య, ఎం. గోపాల్ రావు, ఆర్. దేవాదానం, ఎల్. ప్రభాకర్ ఉన్నారు.



ఉద్యోగోన్నతి పొందిన పోలీసులతో సీపీ

లకారం ఆధునికీకరణ పనులను పరిశీలించి మేయర్

ఖమ్మం నగరపాలకం,న్యూస్‌టుడే: నగరంలో చేపట్టిన లకారం ఆధునికీకరణ పనులను మేయర్ డాక్టర్ గుగులోత్ పాపాలాల్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్ధేశించిన సమయంలో ఆధునికీకరణ పనులు పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు, గుత్తేదారుకు సూచించారు. అనంతరం 11వ డివిజన్‌లోని మాణిక్య నగర్‌లో పారిశుద్ధ్య పనులను, కబేళాను పరిశీలించారు. కబేళా పరిసరాల్లో పరిశుభ్రంగా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని పారిశుద్ధ్య సిబ్బందికి సూచించారు. ఆయన వెంట కార్పొరేటర్ చావా నారాయణ రావు, తెరాస నాయకులు జశ్వంత్ తదితరులు ఉన్నారు.



లకారం పనులను పరిశీలిస్తున్న మేయర్ డాక్టర్ పాపాలాల్ తదితరులు

కారు డ్రైవర్ బలవన్మరణం

ఖమ్మం నేరవిభాగం, న్యూస్‌టుడే: మానసిక ఒత్తిడిలో ఓ కారు డ్రైవర్ బలవన్మరానికి పాల్పడిన ఘటన శనివారం నగరంలో చోటుచేసుకుంది. ఒకటవ పట్టణ ఎస్సై రామ్ తెలిపిన వివరాల ప్రకారం. పాకంబండ బజార్‌కు చెందిన లక్ష్మణ్‌గౌడ్(40) కారు డ్రైవర్‌గా పని చేస్తూ మద్యానికి బానిసయ్యాడు. ఈక్రమంలో కుటుంబ కలహాలు ఏర్పడ్డాయి. మానసిక ఒత్తిడిలో ఉన్న ఆయన ఇంట్లో పురుగు మందు తాగి ఆత్మహ్యాత చేసుకున్నాడు. మృతుని భార్య పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రహదారి మధ్యలో స్తంభం

ప్రమాదాలతో పలువురికి గాయాలు

అల్లీపురం(ఖమ్మం అర్బన్), న్యూస్‌టుడే: ఖమ్మం-కొదుమూరు ప్రధాన రహదారి మధ్యలో నగర 7వ డివిజను అల్లీపురం కూడలిలో ఉన్న విద్యుత్తు స్తంభం ప్రమాదకరంగా తయారయింది. ఇక్కడ రహదారి విస్తరణ పనులు జరుగుతున్నాయి. దీనిలో భాగంగా ఇక్కడ చేబట్టిన పనులతో స్తంభం రహదారి మధ్యలోకి వచ్చింది. ఈ స్తంభానికి చిన్న విద్యుత్తు నియంత్రిక కూడా ఉంది. దీనికి చిన్న రేడియం స్టిక్కరు వేసి అధికారులు చేతులు దులుపుకున్నారు. రాత్రివేళ ఎదుటి వాహనాల వెలుగులో ఇది కనిపించక వాహనదారులు తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. సమస్యపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందించడం లేదని స్థానికులు ఆరోపించారు. తక్షణమే దీనిని తొలగించాలని లేకుంటే రాస్తారోకో చేస్తామని వారు హెచ్చరిస్తున్నారు.



అల్లీపురం కూడలిలో రహదారి మధ్యలోనున్న విద్యుత్తు స్తంభం

చెరువులో పెరుగుతున్న కాలుష్యం



చెరువులోకి వస్తున్న మురుగు నీరు

ఖమ్మం అర్బన్, న్యూస్‌టుడే: నగరంలో ధంసలాపురం పెద్ద చెరువులోకి వచ్చే నీటి కాలుష్యం రోజురోజుకు పెరుగుతోంది. నగరంలోని వివిధ ప్రాంతాలలో వినియోగించే మురుగు నీరు వాగు ద్వారా ఈ చెరువులోకి వస్తోంది. ఈ నీటితో చెరువు కాలుష్యం బారిన పడి చేపలు మృతి చెందుతున్నాయని, పశువులు సైతం నీటిని తాగే పరిస్థితి లేకుండా పోయిందంటూ స్థానికులు ఇటీవలే ఆందోళన చేశారు. ప్రత్యామ్నాయం చేపడతామంటూ అధికారులు హామీ ఇచ్చినప్పటికీ ఆ దిశగా ఎటువంటి చర్యలు తీసుకోవడంలేదని పరిసరాలలో నివసించే ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

కబడ్డీ క్రీడాకారునికి అభినందనలు

కొత్తగూడెం (సింగరేణి), న్యూస్‌టుడే: కబడ్డీలో కోలిండియా స్థాయిలో జరిగిన పోటీల్లో తృతీయ స్థానం సాధించి, కొద్దిరోజుల కిందట కంపెనీ స్థాయిలో విజేతగా జట్టును నిలిపిన కెప్టెన్ కె.వీరభద్రంను డైరెక్టర్ (ప్రాజెక్టు, ప్లానింగ్) బి.భాస్కర్‌రావు అభినందించారు. శనివారం ఆయన తన ఛాంబర్‌లో వీరభద్రంకు అభినందనలు తెలిపి గౌరవ పారితోషికం రూ.1,000 చెక్కును అందించారు. కార్యక్రమంలో క్రీడా పర్యవేక్షకులు డి.సుందర్‌రాజ్, ఎంసీ పాస్‌నెట్ పాల్గొన్నారు.

చెరువుల ఆధునికీకరణకు నిధులు

ఖమ్మం నగరపాలకం, న్యూస్‌టుడే: మిషన్ కాకతీయ పథకం కింద ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో 60 చెరువుల ఆధునీకరణకు రూ.13.51 కోట్లు విడుదల చేస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. తద్వారా ఆయకట్టు పరిధిలోని 2,915 ఎకరాల భూమి సాగులోకి రానుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తాటిగూడెం మొట్లవాగుకు రూ.19.20 లక్షలు, జానంపేట ఎదిరాజుల కుంటకు రూ.17.30 లక్షలు, అశ్వారావుపేట కొనేరుచెరువుకు రూ.20.93 లక్షలు, మద్దికొండ బాపిరాజు చెరువుకు రూ.14.20 లక్షలు, నానిపాడు చిన్నచెరువుకు రూ.15.30 లక్షలు, ఉప్పాక ఎర్రమట్టు చెరువుకు రూ.16.55 లక్షలు, కౌలురు తాటికుంటకు రూ.24.41 లక్షలు, బుద్ధారం నిమ్మగూడెం చెరువుకు రూ.22.97 లక్షలు, తొగ్గుగూడెం కొమరంబోడమ్మ కుంటకు రూ.21.75 లక్షలు, చిన్నార్లగూడెం చింతలకుంటకు రూ.22.61 లక్షలు కేటాయించారు.

ప్రతిభ

2017 క్రీడలు

15 జులై



వింబుల్డన్ మహిళల సింగిల్స్ విజేతగా గార్బైన్ ముగురుజ (స్పెయిన్) నిలిచింది. రన్నరప్ వీనస్ విలియమ్స్ (అమెరికా).

29 అక్టోబరు



ఫ్రెంచ్ ఓపెన్ సూపర్ సిరీస్ బ్యాడ్మింటన్ టైటిల్‌ను ఆంధ్రప్రదేశ్ క్రీడాకారుడు కిదాంబి శ్రీకాంత్ నెగ్గాడు. తద్వారా ఒక ఏడాదిలో 4 సూపర్ సిరీస్ టైటిళ్లు సాధించిన ఏకైక భారత షట్లర్‌గా శ్రీకాంత్ రికార్డు సృష్టించాడు.

పాలీ ఉమ్రిగర్ అవార్డు విజేత...?

జనవరి

8: చెన్నై ఓపెన్ టెన్నిస్ టోర్నీ సింగిల్స్ టైటిల్‌ను రాబర్టో బౌటిస్టా అగట్ (స్పెయిన్) గెలుచుకున్నాడు.

22: భారత స్టార్ షట్లర్ సైనా నెహ్వాల్ మలేసియా మాస్టర్స్ గ్రాండ్ ప్రి గోల్డ్ టైటిల్ నెగ్గింది. ఫైనల్లో చోచువాంగ్ (థాయ్‌లాండ్)ను ఓడించింది.

28: ఆస్ట్రేలియన్ ఓపెన్ - 2017 మహిళల సింగిల్స్ విజేతగా సెరెనా విలియమ్స్ (అమెరికా) నిలిచింది. ఫైనల్లో అక్క వీనస్ విలియమ్స్‌పై నెగ్గింది.

✪ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను రోజర్ ఫెదరర్ (స్విట్జర్లాండ్) నెగ్గాడు. ఫైనల్లో రఫెల్ నాదల్ (స్పెయిన్)ను ఓడించాడు.

ఫిబ్రవరి

7: జాతీయ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను సౌరభ్‌వర్మ నెగ్గాడు. మహిళల సింగిల్స్ టైటిల్‌ను రితూపర్ణ దాస్ చేజిక్కించుకుంది.

12: భారత అంధుల క్రికెట్ జట్టు టీ20 ప్రపంచకప్ విజేతగా నిలిచింది. బెంగళూరులో జరిగిన ఫైనల్‌లో పాకిస్థాన్‌పై నెగ్గింది.

మార్చి

7: మొబైల్ తయారీ సంస్థ ఒప్పో అయిదేళ్ల కాలానికి రూ. 1079 కోట్లు చెల్లించి టీమిండియా స్పాన్సర్‌షిప్ సొంతం చేసుకుంది.

ఏప్రిల్

2: ఇండియా ఓపెన్ సూపర్ బ్యాడ్మింటన్ టోర్నీ మహిళల సింగిల్స్ విజేతగా పీవీ సింధు నిలిచింది. రన్నరప్ కరోలినా మరిన్ (స్పెయిన్).

23: మాంటెకార్లో మాస్టర్స్ సిరీస్ టోర్నమెంట్ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను రఫెల్ నాదల్ (స్పెయిన్) నెగ్గాడు. ఈ టోర్నీ విజేతగా నిలవడం నాదల్‌కు ఇది పదోసారి కావడం విశేషం. దీంతో క్లే కోర్టులపై అత్యధికంగా 50 సింగిల్స్ టైటిల్స్ నెగ్గిన క్రీడాకారుడిగా గుర్తింపు పొందాడు.

30: భారత స్క్వాష్ క్రీడాకారిణి జోష్న చిన్నప్ప ఆసియా స్క్వాష్ టైటిల్ గెలిచిన తొలి భారత ప్లేయర్‌గా నిలిచింది. చెన్నైలో జరిగిన ఫైనల్లో భారత్‌కే చెందిన దీపిక పల్లికల్‌పై నెగ్గింది.

మే

6: అజ్లాన్‌షా హాకీ టోర్నీ విజేతగా బ్రిటన్ నిలిచింది. మలేసియాలోని ఇఫోలో జరిగిన టోర్నీలో ఆస్ట్రేలియా రన్నరప్‌గా, భారత్ మూడో స్థానంలో నిలిచాయి.

21: ఐపీఎల్ -2017 (సీజన్ 10) విజేతగా ముంబయి ఇండియన్స్ నిలిచింది. హైదరాబాద్‌లో జరిగిన ఫైనల్లో రైజింగ్ పుణె సూపర్ జైంట్స్‌పై విజయం సాధించింది. మూడు ఐపీఎల్ టైటిళ్లు గెలిచిన తొలి జట్టుగా ముంబయి నిలిచింది.

28: దక్షిణ కొరియా జట్టు సుదిర్మన్ కప్ బ్యాడ్మింటన్ టోర్నీ విజేతగా నిలిచింది. ఫైనల్లో చైనాపై నెగ్గింది.

జూన్

4: తెలుగు తేజం భమిడిపాటి సాయి ప్రణీత్ థాయ్‌లాండ్ ఓపెన్ గ్రాండ్ ప్రి గోల్డ్ బ్యాడ్మింటన్ టైటిల్ నెగ్గాడు. సాయి కెరియర్‌లో ఇదే తొలి ప్రి గోల్డ్ టైటిల్.

10: ఫ్రెంచ్ ఓపెన్ మహిళల సింగిల్స్ టైటిల్ విజేతగా జెలెనా వోస్టాపెంకో (లాత్వియా) నిలిచింది. రన్నరప్ సిమోనా హలెప్ (రొమేనియా).

✪ పురుషుల సింగిల్స్ విజేతగా రఫెల్ నాదల్ (స్పెయిన్) నిలిచాడు. రన్నరప్‌గా వావ్రింకా (స్విట్జర్లాండ్) నిలిచాడు.

18: ఇండోనేషియా ఓపెన్ సూపర్‌సిరీస్ ప్రీమియర్ బ్యాడ్మింటన్ టోర్నీ విజేతగా తెలుగు తేజం కిదాంబి శ్రీకాంత్ నిలిచాడు. రన్నరప్ కజుమస సకాయ్ (జపాన్).

10 ఫిబ్రవరి



హైదరాబాద్‌లో బంగ్లాదేశ్‌తో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లి ద్విశతకం (204) నమోదు చేశాడు. తద్వారా వరుసగా 4 టెస్ట్ సిరీస్‌ల్లో డబుల్ సెంచరీలు సాధించిన ఏకైక బ్యాట్స్‌మన్‌గా రికార్డు సృష్టించాడు.

1 మార్చి

2015-16 సీజన్‌కు బీసీసీఐ వార్షిక అవార్డులను ప్రకటించింది. పాలీ ఉమ్రిగర్ అవార్డును విరాట్ కోహ్లికి ప్రకటించారు. 2011-12, 2014-15 లో కూడా ఈ అవార్డు గెలుచుకున్న కోహ్లి, మూడుసార్లు దీనికి ఎంపికైన తొలి భారత క్రికెటర్‌గా నిలిచాడు.

జులై

9: భువనేశ్వర్‌లో జరిగిన ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ 29 (12 + 5 + 12) పతకాలతో అగ్రస్థానంలో నిలిచింది.

15: వింబుల్డన్ పురుషుల సింగిల్స్ విజేతగా రోజర్ ఫెదరర్ (స్విట్జర్లాండ్) నిలిచాడు. లండన్‌లో జరిగిన ఫైనలో మారిన్ సిలిచ్ (క్రొయేషియా)పై నెగ్గాడు.

23: మహిళల క్రికెట్ ప్రపంచకప్ విజేతగా ఇంగ్లండ్ నిలిచింది. లండన్‌లోని లార్డ్స్‌లో జరిగిన ఫైనల్లో 9 పరుగుల తేడాతో భారత్‌పై నెగ్గింది. భారత్ జట్టు కెప్టెన్‌గా మిథాలీ రాజ్ వ్యవహరించారు.

24: యూఎస్ ఓపెన్ గ్రాండ్ ప్రి గోల్డ్ టోర్నీ పురుషుల సింగిల్స్ టైటిల్ విజేతగా భారత్ షట్లర్ హెచ్ఎస్ ప్రణయ్ నిలిచాడు. రన్నరప్ - భారత క్రీడాకారుడు పారుపల్లి కశ్యప్.

ఆగస్టు

6: లండన్‌లో జరిగిన ప్రపంచ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో 100 మీటర్ల పరుగులో అమెరికా అథ్లెట్ జస్టిన్ గాట్లిన్ స్వర్ణం నెగ్గాడు. ఉసేన్ బోల్ట్ (జమైకా) తన చివరి రేసులో కాంస్యానికే పరిమితమయ్యాడు.

17: బల్గేరియా ఓపెన్ టెన్నిస్ టోర్నీ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను భారత్‌కు చెందిన లక్ష్యసేన్ నెగ్గాడు.

27: ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ మహిళల సింగిల్స్ టైటిల్‌ను ఒకుహర (జపాన్) నెగ్గింది. రన్నరప్‌గా పీవీ సింధు నిలిచింది. పురుషుల సింగిల్స్ టైటిల్‌ను విక్టర్ అక్సెల్‌సన్ (డెన్మార్క్) నెగ్గాడు.

సెప్టెంబరు

5: వరల్డ్ రెజ్లింగ్ ఎంటర్‌టైన్‌మెంట్‌లో పాల్గొన్న తొలి భారతీయురాలిగా హరియాణాకు చెందిన కవితాదేవి చరిత్ర సృష్టించింది.

7: కామన్వెల్త్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో రాగాల వెంకట రాహుల్, రాగాల వరుణ్ స్వర్ణాలు నెగ్గారు.

10: యూఎస్ ఓపెన్ మహిళల సింగిల్స్ టైటిల్‌ను స్లోన్‌స్టీవెన్స్ (అమెరికా) గెలిచింది. ఫైనల్లో మాడిసన్ కీస్‌పై నెగ్గింది.

✪ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను రఫెల్ నాదల్ (స్పెయిన్) నెగ్గాడు. రన్నరప్ - కెవిన్ ఆండర్సన్ (దక్షిణాఫ్రికా).

17: కొరియా ఓపెన్ సూపర్ సిరీస్ విజేతగా పీవీ సింధు నిలిచింది. సియోల్‌లో జరిగిన ఫైనల్లో ఒకుహర (జపాన్)పై నెగ్గింది.

అక్టోబరు

22: ఆసియాకప్ హాకీ టోర్నీ విజేతగా భారత్ నిలిచింది. ఢాకాలో జరిగిన ఫైనల్లో 2-1 తో మలేసియాపై నెగ్గింది.

✪ డెన్మార్క్ ఓపెన్ సూపర్ సిరీస్ విజేతగా కిదాంబి శ్రీకాంత్ నిలిచాడు. రన్నరప్ లీ హ్యూన్ (దక్షిణ కొరియా).

28: భారత్ తొలిసారిగా ఆతిథ్యమిచ్చిన ఫిఫా అండర్ -17 ప్రపంచకప్ విజేతగా ఇంగ్లండ్ నిలిచింది. కోల్‌కతాలో జరిగిన ఫైనలో 5-2 గోల్స్‌తో స్పెయిన్‌ను ఓడించింది.

30: బ్రిటన్ రేసర్ లూయిస్ హామిల్టన్ ఫార్ములావన్ ప్రపంచ ఛాంపియన్ షిప్ టైటిల్ విజేతగా నిలిచాడు.

నవంబరు

5: మహిళల ఆసియాకప్ హాకీ టోర్నీ విజేతగా భారత్ నిలిచింది. జపాన్‌లోని కకామిగహరలో జరిగిన ఫైనల్లో చైనాపై నెగ్గింది.

8: జాతీయ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో పురుషులు, మహిళల విభాగాల్లో హెచ్ఎస్ ప్రణయ్, సైనా నెహ్వాల్ విజేతలుగా నిలిచారు.

27: భారత స్టార్ పంకజ్ అద్వాణీ ఐబీఎస్ఎఫ్ ప్రపంచ స్నూకర్ టైటిల్ విజేతగా నిలిచాడు. పంకజ్ కెరియర్‌లో ఇది 18 వ ప్రపంచ టైటిల్.

డిసెంబరు

8: ప్రతిష్ఠాత్మక గోల్డెన్ బాల్ అవార్డును పోర్చుగల్ ఫుట్‌బాల్ దిగ్గజం క్రిస్టియానో రొనాల్డోకు పారిస్‌లో ప్రదానం చేశారు. రొనాల్డో ఈ అవార్డు గెలుచుకోవడం ఇది అయిదోసారి.

27: దక్షిణాఫ్రికాలోని పోర్ట్ ఎలిజబెత్‌లో ఐసీసీ ప్రయోగాత్మకంగా నిర్వహించిన మొట్టమొదటి నాలుగు రోజుల టెస్టు మ్యాచ్‌లో ఆతిథ్య దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్ 120 పరుగుల తేడాతో జింబాబ్వేను ఓడించింది.

28: సౌదీ అరేబియాలోని రియాద్‌లో జరిగిన ప్రపంచ ర్యాపిడ్ చెస్ ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను విశ్వనాథన్ ఆనంద్ గెలుచుకున్నాడు.

2017 పర్యటనలు

జనవరి

7: ఏడు రోజుల పర్యటన నిమిత్తం పోర్చుగల్ ప్రధానమంత్రి ఆంటోనియో కోస్టా దిల్లీ చేరుకున్నారు. ప్రధాని మోదీతో సమావేశమయ్యారు.

11: భారత పర్యటనలో భాగంగా కెన్యా అధ్యక్షుడు ఉహూరు కెన్యాట్టా రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ, ప్రధాని మోదీలతో దిల్లీలో సమావేశమయ్యారు.

ఫిబ్రవరి

21: అమెరికా నుంచి వచ్చిన 26 మంది శాసనకర్తల బృందం ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమైంది. అమెరికాలో ప్రభుత్వం మారిన నేపథ్యంలో ఈ బృందం రావడం ప్రాధాన్యం సంతరించుకుంది.

✪ భారత పర్యటనలో భాగంగా మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

మార్చి

6: ఉపరాష్ట్రపతి మహ్మద్ హమీద్ అన్సారీ రెండు రోజుల పాటు జకార్తాలో పర్యటించారు. మొట్టమొదటి ఐఓఆర్ఏ (ఇండియన్ ఓషన్ రిమ్ అసోసియేషన్) నాయకత్వ సదస్సులో పాల్గొన్నారు.

7: ఉగాండా ప్రధానమంత్రి రుహాకనా రుగుండా అయిదు రోజులపాటు భారత్‌లో పర్యటించారు.

ఏప్రిల్

8: బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

10: భారత్‌లో పర్యటిస్తున్న ఆస్ట్రేలియా ప్రధాని మాల్కమ్ టర్న్‌బుల్ మోదీతో సమావేశమయ్యారు.

28: సైప్రస్ అధ్యక్షుడు నికోస్ అనస్తాషియెస్ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

మే

11: ప్రధాని మోదీ రెండు రోజులపాటు శ్రీలంకలో పర్యటించారు. కొలంబోలో నిర్వహించిన అంతర్జాతీయ వేసక్ దినోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

31: ప్రధాని మోదీ స్పెయిన్ పర్యటనలో భాగంగా అధ్యక్షుడు మారియానో రజోయ్‌తో సమావేశమయ్యారు. ఏడు ఒప్పందాలపై సంతకాలు చేశారు.

జూన్

1: మోదీ రష్యా పర్యటనలో భాగంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో సమావేశమయ్యారు. నాగ్‌పుర్-సికింద్రాబాద్ మధ్య అత్యంత వేగవంతమైన రైలు సర్వీసు ఏర్పాటుకు ఈ సందర్భంగా ఒప్పందం కుదిరింది.

3: ఫ్రాన్స్ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్‌తో పారిస్‌లోని అధ్యక్ష భవనం ఎల్సీ ప్యాలెస్‌లో సమావేశమయ్యారు.

9: కజకిస్థాన్ రాజధాని ఆస్తానాలో జరిగిన షాంఘై సహకార సంస్థ వార్షిక సదస్సుకు ప్రధాని మోదీ హాజరయ్యారు.

24: ప్రధాని మోదీ పోర్చుగల్ పర్యటనలో భాగంగా పోర్చుగల్ ప్రధాని ఆంటోనియా కోస్తాతో సమావేశమయ్యారు.

27: మూడు రోజుల అమెరికా పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ వాషింగ్టన్‌లోని శ్వేతసౌధంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో సమావేశమయ్యారు. సీమాంతర ఉగ్రవాదంపై ఇరువురు నేతలు ప్రధానంగా చర్చించారు.

✪ అమెరికా పర్యటన తర్వాత మోదీ నెదర్లాండ్స్ చేరుకుని, ప్రధాని మార్క్ రూత్‌తో సమావేశమయ్యారు.

జులై

5: ప్రధాని మోదీ మూడురోజుల ఇజ్రాయెల్ పర్యటనలో భాగంగా ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో జెరూసలేంలో చర్చలు జరిపారు. అధ్యక్షుడు రూవెన్ రివ్లిన్‌తోనూ సమావేశమయ్యారు. ఇజ్రాయెల్ సందర్శించిన తొలి భారత ప్రధానిగా మోదీ చరిత్ర సృష్టించారు.

7: జర్మనీలోని హాంబర్గ్‌లో జరిగిన జీ-20 శిఖరాగ్ర సదస్సులో మోదీ పాల్గొని ప్రసంగించారు.

ఆగస్టు

24: నేపాల్ ప్రధాని షేర్ బహదూర్ దేవుబా భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు. ఎనిమిది ఒప్పందాలు కుదిరాయి.

31: స్విట్జర్లాండ్ అధ్యక్షురాలు డోరిస్ లూథర్డ్ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

సెప్టెంబరు

4: చైనాలోని షామన్‌లో జరిగిన బ్రిక్స్ కూటమి శిఖరాగ్ర సదస్సులో ప్రధాని మోదీ పాల్గొన్నారు.

12: బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకషెంకో భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో సమావేశమయ్యారు.

14: రెండు రోజుల భారత పర్యటనలో భాగంగా జపాన్ ప్రధాని షింజో అబే ప్రధాని మోదీతో గాంధీనగర్‌లో ద్వైపాక్షిక చర్చలు జరిపారు.

అక్టోబరు

4: రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నాలుగు రోజుల తొలి విదేశీ పర్యటనలో భాగంగా అధ్యక్షుడు ఒమర్‌గులేహ్‌తో జిబూతీలో సమావేశమయ్యారు.

24: అఫ్గనిస్థాన్ అధ్యక్షుడు అష్రాఫ్ ఘనీ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ, రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌లతో విడివిడిగా సమావేశమయ్యారు.

30: ఇటలీ ప్రధానమంత్రి పవోలో జెంటిలోని భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

నవంబరు

1: భారత పర్యటనలో భాగంగా భూటాన్ రాజు జిగ్మేఖేసర్ నాంగ్యల్ వాంగ్‌చుక్ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌తో దిల్లీలో సమావేశమయ్యారు.

13: మనీలాలో 'ఆసియాన్' వాణిజ్యవేదిక సమావేశాన్ని ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు.

14: మనీలాలో నిర్వహించిన 15 వ ఆసియాన్-భారత్ సదస్సులో ప్రధాని మోదీ ప్రసంగించారు.

డిసెంబరు

13: కామన్‌వెల్త్ సెక్రటరీ జనరల్ పెట్రీషియా స్కాట్‌ల్యాండ్ నాలుగు రోజులపాటు భారత్‌లో పర్యటించారు.

23: రష్యా ఉపప్రధాని దిమిత్రీ రొగోజిన్ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

రచయిత – సీహెచ్ కృష్ణప్రసాద్

1 ఏప్రిల్

భారత్‌లో ఆరు రోజుల పర్యటనకు వచ్చిన మలేసియా ప్రధానమంత్రి నజీబ్ అబ్దుల్ రజాక్ ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.



30 మే

ప్రధాని మోదీ నాలుగు దేశాల పర్యటనలో భాగంగా జర్మనీ ఛాన్సలర్ ఏంజెలా మెర్కెల్‌తో బెర్లిన్‌లో సమావేశమయ్యారు. 12 ద్వైపాక్షిక ఒప్పందాలపై సంతకాలు చేశారు.



6 సెప్టెంబరు

ప్రధాని నరేంద్ర మోదీ ద్వైపాక్షిక పర్యటన నిమిత్తం మొదటిసారిగా మయన్మార్ చేరుకున్నారు. ప్రభుత్వ సలహాదారు ఆంగ్‌సాన్ సూచీతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు.



5 అక్టోబరు

రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఇథియోపియా పర్యటన సందర్భంగా అధ్యక్షుడు మాలాతు తెషోమేతో రాజధాని అడీస్ అబాబాలో చర్చలు జరిపారు.



Beesula Rajaiah, Mahadevpur

Q: Respected sir, please explain the meanings of the following words in Telugu with examples.

1. Perception 2. Perpetuate 3. Crave for
4. Take leave of 5. Supervision 6. Astonishment
7. Case of

A: 1) దేన్నైనా మనం అర్థం చేసుకునే తీరు. Eg: My perception of his nature is different from the others' perception of his nature.

2. Do something bad. Eg: He perpetuated the murder.

3. పరితపించి పోవడం. Eg: Having lost his mother in his early age, he is craving for a mother's love.

4. వీడ్కోలు పలకడం. Eg: He took leave of his father before going to America.

5. పర్యవేక్షణ. Eg: Under his supervision the work was done well.

6. విపరీతమైన ఆశ్చర్యం. Eg: I was filled with astonishment when I heard that I won a lakh rupees in the lottery.

7. The correct expression is 'in case of' = ఆ పరిస్థితిలో


Eg: In case of serious illness go to a doctor.

ప్రతిభ

స్పోకెన్ ఇంగ్లిష్ పాత సంచికల కోసం చూడండి.. www.eenadupratibha.net

Wish strongly for something...

VOCABULARY



1. Expedite = Speed up. (వేగవంతం చేయడం)

Eg: The manager wanted the setting up of another branch of the company expedited.

✪ Expedite X Slow down (తాత్సారం చేయడం).

Eg: The progress of the work on the bridge has slowed down.

2. Interrupt = To cause a break (అంతరాయం కలిగించడం).

Eg: To announce something, he interrupted the programme.

✪ Interrupt X Continue (కొనసాగించడం).

Eg: They continued the programme without any interruption.

3. Sedentary = Not moving / seated at a place / stationary (ఒకేచోట కూర్చుని చేసే పని)

Eg: A clerk's job is a sedentary job (because they are seated most of the time and do not move).

✪ Sedentary X mobile (moving) (కదిలే).

Eg: A police constable's job is mobile.

4. Transparent = a) Allowing light to pass through so that objects on the other side can be seen (పారదర్శకమైన).

Eg: Glass is transparent X opaque (కాంతిని అడ్డుకునే)

b) Easy to understand (సులభంగా అర్థం చేసుకునే).

Eg: His ideas are very transparent

✪ Transparent X dark / difficult to understand (అర్థం కాని).

5. Adequate = Enough (చాలినంత)

Eg: He has adequate money to buy a house.

✪ Adequate X Inadequate / meagre (తక్కువైన).

Eg: His earnings are so meagre that he cannot buy a house.



Writer
- M. Suresan

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...

స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.
Email your questions to:
pratibhadesk@eenadu.net

Chinna Gowd

Q: Sir, please define the following words in Telugu with some examples.

1. Conjugation of tenses
2. Voice (active& passive)
3. Transcoding information
4. Vowel 5.Consonant 6. Dipthongs
7. Semi-vowels 8. Spotting errors
9. Paranyms 10. Aspect.

A: 1) Conjugation of tenses means forming the present tense, the past tense and the future tense of a verb, along with the subdivisions - the simple, continuous, the perfect and the perfect continuous tenses of a verb. (ఒక verb కు Tenses ఏర్పరచడాన్ని conjugation అంటారు. ప్రస్తుతం, ఎప్పుడూ, అలవాటు ప్రకారం చేసేది present tense. గతంలో ఉండటం, జరిగిన వాటిని past tense అంటాం. భవిష్యత్‌లో జరిగేదాన్ని future tense అంటాం.

2. In the active voice, we say, somebody does something, and in the passive voice, we say something is done by somebody (Active voice అంటే ఒకరు ఒక పని చేశారు అని చెప్పడం. Passive voice అంటే ఒకరి చేత ఒక పని చేయబడింది అని చెప్పడం).

Eg: Active Voice: Ramana says something. Passive voice: Something is said by Ramana.

Only verbs with objects have passive voice, except in the case of imperative sentences like, orders, requests, etc. (ఆజ్ఞలు, విన్నపాలు లాంటి వాక్యాలకు తప్ప, object లేని verbs కు passive voice ఉండదు.)

3. Transcoding information is adapting information to the digital version. This is technical, and however much it may be explained here, it is difficult to understand. (డిజిటల్ పద్ధతిలో సమాచారాన్ని మార్చడాన్ని Transcoding అంటారు. ఇది పూర్తిగా సాంకేతికం.)

4. Vowel sounds are sounds which we utter

SPOKEN ENGLISH
ఆంగ్లభాషణ 972

with our mouths open, vowel sounds అంటే తెలుగులో అచ్చులు. and the tongue or the lips not touching the other parts of the mouth. Vowels are not letters but the sounds of speech made by the organs of the mouth. (అచ్చులు అంటే అక్షరాలు కావు. నోటితో ఉచ్చరించే శబ్దాలు. In English the sounds represented by a, e, i, o, and u are vowel sounds. ఆంగ్లంలో a, e, i, o, u లు తెలిపే శబ్దాలను vowels అంటారు).

5. Consonant sounds are those which are made by the contact of one organ of the mouth with another organ of the mouth. Except the sounds represented by a, e, i, o and u are consonants. Consonants అంటే హల్లులు. ఆంగ్లంలో a, e, i, o, u లతో లేని శబ్దాలను consonants అంటాం.


6. Diphthongs are sounds formed by a combination of two vowels in a single syllable, in which the sound begins as one vowel, and moves towards another. Eg: Coin, loud, side. In coin, the sound begins with o and moves towards i. So here, the combination of the sounds of 'o' and 'i' is a diphthong.

7. A semivowel is a sound that is between a vowel and a consonant. Eg: H and Y.

8. Spotting errors means finding out the mistakes in a sentence.

9. Paranyms are euphemisms, that is, expressing an unpleasant matter in a pleasant manner. Eg: He is not such a fool as to be cheated by anybody.

10. Aspect is the positioning of something - it has other meanings too.



Kaja Syamala

Q: Please let me know the following in English

ఈ రోజుల్లో వచ్చే సినిమా హీరో, హీరోయిన్స్‌ను చూడలేకపోతున్నాం. చూడటానికి ఎవరూ బాగుండటం లేదు - ఈ వాక్యాన్ని ఇంగ్లిష్‌లో ఏమనాలి?

A: We find it difficult to see / we cannot see the heroes and heroines of today, as none of them is good looking.

Raju Surla

Q: Dear sir, please explain the following words in Telugu with examples.

1. Convulsed with 2. Convicted of
3. Convinced of 4. Distinguish from
5. Die for

A: 1. బాగా వణికిపోవడం, మన అదుపు లేకుండా

Eg: Because of a high fever, he was convulsing.

2. Punished (శిక్షపడటం). **Eg:** The judge convicted him to six months in jail.

3. This is the same as No 2.

4. Make a difference (వ్యత్యాసం చూపడం).

Eg: The teacher distinguished him from the others in the class because he was very clever.

5. Wish strongly for something.

Eg: Having lost his parents he is dying for parental love.

Grammar & Usage



In the last lesson we have seen the uses of was/were, the past doing word (Eg: saw, went, took, loved, linked, etc.) Now we are going to see the past perfect forms and the past perfect continuous forms.

Examples of the past perfect continuous tense: a) Had been, b) had + PP (past participle / V3).

'Had been' talks of an earlier of two past states of being (గతంలో రెండు ఉండటాలు ఉన్నప్పుడు, ముందర ఉన్నదానికి had been వాడతాం.)

He had been an MLA, before he was a minister. (అతడు మంత్రిగా ఉండే ముందు MLA గా ఉన్నాడు. అంటే ఇప్పుడు మంత్రిగా కూడా లేడు).

He had been in Vijayawada and then he was in Mumbai (మొదట విజయవాడలో ఉన్నాడు. తర్వాత ముంబయిలో ఉన్నాడు - ఇప్పుడు ముంబయిలో కూడా లేడు)

'Had been' అనేది 'be' form కదా, అంటే అది ఉండటాన్ని తెలుపుతుంది. ఇప్పుడు had + PP (V3) గురించి తెలుసుకుందాం. ఉదా: had seen, had gone, had done, etc. This verb talks about an action earlier than another past action. అంటే గతంలో రెండు చర్యల్లో ముందు జరిగిన చర్యకు had + PP (V3) వాడతాం.

Eg: a) He told me yesterday that he had seen the movie. (నిన్న నాతో చెప్పాడు తాను ఆ సినిమా (అంతకు ముందే) చూశానని - గమనించండి: ఇక్కడ గతంలో జరిగిన రెండు చర్యల్లో ముందు జరిగిన చర్యకు had + PP (V3) వాడతాం.

b) The train had left before I entered the station (నేను స్టేషన్లోకి ప్రవేశించకముందే రైలు వెళ్లిపోయింది) - ఇక్కడ కూడా, రెండు గతంలో జరిగిన పనులు ఉన్నాయి. ముందు జరిగింది రైలు వెళ్లిపోవడం, తర్వాత నేను ప్రవేశించడం. ఇదీ had + PP (V3) ఉపయోగం. తర్వాతి verb, had been + ing: ఇది గతంలో ముందు ప్రారంభమై, రెండో పని జరిగేవరకు కొనసాగిన పనిని తెలుపుతుంది.

Eg: She had been working here until she got transferred (ఆమె బదిలీ అయ్యేవరకు ఇక్కడే పని చేస్తూ ఉండేది). ఇక్కడ ఆమె పని చేయడం, ఆమె బదిలీ అయ్యేవరకు కొనసాగింది. అందుకని ఒక పని ముందర ప్రారంభమై, రెండో పని జరిగే వరకు కొనసాగిన పనిని had been + ing form లో తెలుపుతాం. ఇవన్నీ కూడా past tense forms. మరి కొన్ని వివరాలు వచ్చేవారం.

న్యూ ఇండియా పథకంతో జిల్లాకు అదనపు నిధులు

కేంద్ర ప్రభుత్వ అదనపు కార్యదర్శి రాజీవ్ రాజన్ మిశ్రా



సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర ప్రభుత్వ అదనపు కార్యదర్శి రాజీవ్ రాజన్ మిశ్రా పక్కన కలెక్టర్ లోకేశ్‌కుమార్

ఖమ్మం నగరం, న్యూస్‌టుడే: దేశంలో అత్యంత వెనుకబడిన 115 జిల్లాలను అభివృద్ధి పథంలోకి తీసుకొచ్చి 2022 నాటికి న్యూ ఇండియా సాధించడం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పథకం అమలులోకి తెచ్చిందని కేంద్ర ప్రభుత్వ అదనపు కార్యదర్శి రాజీవ్ రాజన్ మిశ్రా అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నీతి ఆయోగ్ నోడల్ అధికారిగా నియమితులైన ఆయన శనివారం ఖమ్మంలోని టీటీడీసీ భవనంలో రెండు జిల్లాల అధికారులతో సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం దేశంలో వెనుకబడిన 115 జిల్లాలను న్యూ ఇండియా పథకంలో ఎంపిక చేయగా అందులో రాష్ట్రం నుంచి ఉమ్మడి ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్ జిల్లాలున్న విషయం విధితమే. కలెక్టర్ లోకేశ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మిశ్రా మాట్లాడుతూ జిల్లాను న్యూ ఇండియా పథకంలో చేర్చడం వల్ల అదనంగా నిధులు వస్తాయన్నారు. గతంలో తాను భద్రాచలం సబ్ కలెక్టర్‌గా పనిచేసినట్లు తెలిపారు. అభివృద్ధి అంటే ఆర్థిక పరమైన అంశాలు మాత్రమే కాదని, మానవాళికి ఉపయోగపడే మౌలిక వసతుల సదుపాయాలు కల్పనలో ముందుండాలన్నారు. మానవాభివృద్ధి దయనీయంగా ఉన్న ప్రాంతాల్లో ఈ నిధులు వెచ్చించాలని ఉందన్నారు. అందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. పిల్లల పౌష్టికాహార లోపం, ఆరోగ్య సమస్యలు, నిరక్షరాస్యత వంటి సమస్యలు రూపుమాపాలన్నారు. ఇందుకోసం నిధులు ఎక్కడ వినియోగించాలో ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. తొలుత క్షేత్రస్థాయిలో పరిశీలన జరపాలన్నారు. విద్య, వైద్యం, విద్యుత్తు, తాగునీరు, మరుగుదొడ్లు, రవాణా సౌకర్యాలు లేని మారుమూల ప్రాంతాలను మొదట ఎంచుకోవాలన్నారు. పేదరిక నిర్మూలనకు 25 శాతం, ఆరోగ్యానికి 30 శాతం, విద్యకు 15 శాతం, వెయిటేజ్ ఇచ్చి జిల్లాకు ర్యాంకులు ఇస్తామన్నారు. ఒక్కో జిల్లాకు కేంద్ర సర్వీస్‌లోని అదనపు, సంయుక్త కార్యదర్శుల్లో ఒకరిని జిల్లాకు ఇన్‌ఛార్జిగా నియమించినట్లు తెలిపారు. అంగన్‌వాడీ వర్కర్లు, ఆశా వర్కర్ల వేతనాలు పెంచిన అనంతరం మంచి ఫలితాలు వస్తున్నట్లు తెలిపారు. వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ లోకేశ్‌కుమార్ మాట్లాడుతూ మౌలిక సదుపాయాల కల్పనలో జిల్లా ముందంజలో ఉందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెరిగిందన్నారు. కేసీఆర్ కిట్, పౌష్టికాహార పథకం, ఆర్థిక సహకారం వంటి అనేక అంశాలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు పెరిగేందుకు దోహద పడ్డాయన్నారు. సమావేశంలో శిక్షణ ఐఏఎస్ హన్మంత్ కొడింబా, నీటిపారుదల శాఖ సీఈ సుధాకర్, సీపీఓ రాందాస్, డీఎంహెచ్ఓ కొండల రావు, ఐసీడీఎస్ పీడీ వరలక్ష్మి, జేడీఏ ఝాన్సీలక్ష్మీకుమారి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



జలాశయం వద్ద నిర్మించిన ఇన్‌టేక్‌వెల్

నేడు 'భగీరథ' ప్రయోగాత్మక పరుగు

వైరాలో ప్రారంభించనున్న మంత్రి తుమ్మల

వైరా, న్యూస్‌టుడే: ఇంటింటికీ తాగునీరు అందించేందుకు ప్రవేశపెట్టిన మిషన్ భగీరథ పథకంలో వైరా జలాశయం వద్ద ఆదివారం ప్రయోగాత్మక (ట్రయల్ రన్) పరుగును నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. జలాశయం వద్ద భారీ ఇన్‌టేక్ వెల్‌ను నిర్మించగా.. ఇక్కడ్నుంచి సుమారు 11 మండలాలకు తాగునీరు అందించేందుకు రెండేళ్లుగా నిర్మాణ పనులు జరుగుతున్నాయి. జలాశయంలో నీటిని అందించి శుద్ధిచేసేందుకు కొణిజర్ల మండలం ముక్రి గుట్టలు, కల్లూరులోని కనకగిరి గుట్టల వద్ద రెండు నీటి శుద్ధి కేంద్రాలను నిర్మించారు. ఈ నేపథ్యంలో ఉదయం పది గంటలకు ట్రయల్ రన్‌ను ప్రారంభించేందుకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, స్థానిక ఎమ్మెల్యే బాణోత్ మదన్‌లాల్ సహా ఉన్నతాధికారులు రానున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. గుట్టల వద్ద నిర్మించిన నీటిశుద్ధి కేంద్రాల వరకు జలాశయం నీటిని పంపించి పరిశీలించనున్నట్లు చెప్పారు. ఇందు కోసం ముక్రి గుట్టలకు నీటిని అందించేందుకు 240 అశ్వక సామర్థ్యం గల మూడు మోటార్లు, కల్లూరు నీటి శుద్ధి కేంద్రానికి నీటిని అందించేందుకు 170 అశ్వక సామర్థ్యం సామర్థ్యం ఉన్న మరో రెండు మోటార్లను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రయోగాత్మక పరుగును నాలుగైదు రోజుల పాటు పరిశీలించనున్నారు. మొదటిసారిగా పరీక్షిస్తుండటంతో నీటిని చాలా తక్కువ వేగంతో పైపుల ద్వారా నిర్దేశిత ప్రాంతానికి పంపిణీ చేయనున్నారు. మార్గం మధ్యలో ఏమైనా లీకులు ఉంటాయా? ఇతర అవాంతరాలు తలెత్తుతాయా? లేదా అని పరిశీలించనున్నారు.

వైరా కేంద్రంగా 'భగీరథ' స్వరూపం ఇలా..

- అంచనా వ్యయం: రూ.575 కోట్లు
- నీటిశుద్ధి కేంద్రాలు: 2
- కల్లూరు పరిధిలో: కల్లూరు, పెనుబల్లి, వేంసూరు, ఏన్కూరు, జూలూరుపాడు, తల్లాడ
- ముక్రి గుట్టల పరిధిలో: కొణిజర్ల, చింతకాని, బోనకల్లు, మధిర, ఎర్రుపాలెం
- గ్రామాలు : 462
- జనాభా: సుమారుగా 5.7లక్షలు
- రోజుకు అందించే తాగునీరు : సుమారు 10 కోట్ల లీటర్లు.

పాఠాలే... జోల పాటలు!



బడిలో విద్యార్థులకు భోదించే పాఠాలే ఆ పాపాయికి జోలపాటలు.. విధి నిర్వహణలో మహిళలకు ఎన్నో ఇబ్బందులు ఎదురౌతుంటాయి. చంటి బిడ్డ తల్లులకైతే మరీనూ... తన ఏడాది పాపాయిని వదిలి విధులకు వెళ్లలేని ఒక ఉపాధ్యాయురాలు పాఠశాలకు బిడ్డను తీసుకువెళ్లి ఇదిగో ఇలా ఊయల కట్టి అందులో పాపాయిని బజ్జుండబెట్టి తాను విధి నిర్వహణలో నిమగ్నమైంది. ఆ పాఠాల జోలపాటలో చిన్నారి ఊయలలో నిద్రిస్తోంది. ఈ దృశ్యం శనివారం పండువారిగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో 'న్యూస్‌టుడే' కెమేరాకు చిక్కింది. – న్యూస్‌టుడే, అశ్వారావుపేట గ్రామీణం

రూ.20 కోట్ల 'స్త్రీనిధి' రుణాలు మంజూరు

జూలూరుపాడు, న్యూస్‌టుడే: స్త్రీనిధి కింద జిల్లాలో ఈ ఏడాది మార్చి నుంచి డిసెంబరు వరకు రూ.20 కోట్లు రుణాలు ఇచ్చినట్లు స్త్రీనిధి జిల్లా మేనేజర్ గోకినపల్లి రామకృష్ణ పేర్కొన్నారు. శనివారం జూలూరుపాడులోని సెర్ప్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ.. వచ్చే ఏడాది మార్చి 31 నాటికి మరో రూ.27 కోట్ల రుణాలు ఇచ్చేందుకు ప్రణాళికను సిద్ధం చేసినట్లు చెప్పారు. దీనికి సంబంధించి క్లస్టర్ల వారీగా ఉన్న సమాచారాన్ని సేకరిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన సంఘాలు, సభ్యులను గుర్తించి వారి వివరాలు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో పంపాలన్నారు. గత నాలుగేళ్లుగా ఈ పథకం కింద ఇచ్చిన రుణాల్లో రూ.1.32 కోట్లు బకాయిలు పడినట్లు చెప్పారు. వీటిని వసూళ్లు చేసేందుకు సెర్ప్ సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి సంఘాలను కలసి చైతన్యపరచాలన్నారు. ఈ సమావేశంలో ఇల్లెందు క్లస్టర్ స్త్రీనిధి మేనేజర్ కె.రమ్యకృష్ణ, ఏపీఎం సత్యనారాయణరాజు, సీసీలు పాల్గొన్నారు.



సెర్ప్ సిబ్బందితో మాట్లాడుతున్న స్త్రీనిధి జిల్లా మేనేజర్ రామకృష్ణ

ఆదివాసీ, బంజారాల మధ్య వివాదం ప్రభుత్వం కుట్రే

ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెచ్చల రంగారెడ్డి

పాల్వంచ సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఆదివాసీ, బంజారా తెగల మధ్య వివాదం చెలరేగడానికి ప్రభుత్వమే కుట్ర పన్నిందని అఖిలభారత రైతు కూలీ సంఘం(ఏఐకేఎంఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెచ్చెల రంగారెడ్డి, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి పోటు రంగారావు ఆరోపించారు. పట్టణంలోని వర్తక సంఘ భవనంలో 'ఆదివాసీ-లంబాడీల మధ్య విభేదాలు' అనే అంశంపై శనివారం జిల్లా కమిటీ సభ్యుడు ముద్దా భిక్షం అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆదివాసీ, బంజారా తెగల మధ్య జరుగుతున్న వివాదాలు, ఆందోళనలకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఘర్షణ, విద్వేషపూరిత విధానం మానుకొని రెండు తెగల నాయకులు శాస్త్రీయ పద్ధతిలో సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. అటవీ సంపద మీద తరతరాలుగా ఆదివాసీలకే హక్కు ఉందన్నారు. బ్రిటిష్ పాలకుల నుంచి నేటి కార్పొరేట్ పాలకుల వరకు ఆదివాసీలకు, అడవి బిడ్డలకు తీరని అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. ఆదివాసీల చేతుల్లో భూమిపై, ఆవాసాల కింద ఖనిజాలు ఉన్నందున వారిని అడవి నుంచి వెళ్లగొట్టడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆరోపించారు. విద్యా, వైద్యం, ఉద్యోగాలు, చట్టసభలో ఆదివాసీ ఐదు వర్గాలకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. ఆదివాసీలకు తోడుగా లంబాడీలను ఎస్టీ జాబితాలో చేర్చి రిజర్వేషన్ పెంచకుండా అన్యాయం చేశారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ రిజర్వేషన్‌ను 12 శాతం పెంచాలని, ఆదివాసీ జనాభా ప్రకారం వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎన్డీ జిల్లా నాయకులు నూపా భాస్కర్, కల్లూరి కిశోర్, కెచ్చెల కల్పన, కల్లయ్య, రాము, దుర్గమ్మ, లక్ష్మణ్, సత్యనారాయణ పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న కెచ్చల రంగారెడ్డి

ఖమ్మం

ఉత్తమ క్లబ్బులకు నగదు పురస్కారం

ఖమ్మం సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఉభయ జిల్లాల్లో వాసవీక్లబ్ 106ఏలో ఆరో రీజియన్ పరిధిలో అగ్రస్థానంలో నిలిచిన క్లబ్బులకు సరస్వతి పథకం కింద నగదు పారితోషకాన్ని జిల్లా గవర్నర్ గెల్లా జగన్మోహన్‌రావు అందించారు. శనివారం నగరంలోని జిల్లా కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆయా క్లబ్బులు అందించిన సేవల ఆధారంగా ఒక్కో క్లబ్బుకు రూ.5వేలు చొప్పున అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో వాసవీక్లబ్ ఉప గవర్నర్ జగన్నాథం, రీజియన్ జోన్ అధ్యక్షుడు జి.శ్రీనివాస్, నరేష్, మాధవి, కె.జగన్నాథం పాల్గొన్నారు.

అమరుల స్ఫూర్తితో భవిష్యత్ పోరాటాలు

ఖమ్మంమయూరిసెంటర్, న్యూస్‌టుడే : విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేసి అసువులు బాసిన అమరుల త్యాగాల చరిత్ర ఎస్ఎఫ్ఐ సొంతమని ఆసంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్ అన్నారు. శనివారం నగరంలోని ఏఎస్ఆర్ ప్రభుత్వ పాఠశాలలో ఎస్ఎఫ్ఐ 48వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అమరుల స్ఫూర్తితో భవిష్యత్ ఉద్యమాలు నిర్మిస్తామని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు భవాని, రమ్య, విజయ్, కుమార్ పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి: ఎమ్మెల్యే

రఘునాథపాలెం, న్యూస్‌టుడే: పేద, బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఖమ్మం శాసనసభ్యుడు పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ఎన్నికల హామీలో భాగంగా రఘునాథపాలెం మండలం పంగిడి గ్రామంలో 22 మంది దళితులకు మూడెకరాల భూ పంపిణీ చేసినట్లు తెలిపారు. వారికి ప్రస్తుతం పెట్టుబడిగా ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. శనివారం నగరంలో తన క్యాంపు కార్యాలయంలో దళిత రైతులకు పెట్టుబడి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 11 మంది మహిళా రైతులకు రూ.9,45,665ల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాళోతు శాంత, జడ్పీటీసీ సభ్యుడు అజ్మీరా ఈరూనాయక్, తహసీల్దారు డి.తిరుమలాచారి, ఏవో భాస్కరరావు, నాయకులు మందడపు నరసింహారావు, బత్తుల మురళీప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.


చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే అజయ్‌కుమార్

ధంసలాపురంలో మమత వైద్య శిబిరం

ఖమ్మం అర్బన్, న్యూస్‌టుడే: పువ్వాడ ఫౌండేషన్, మమత ఆసుపత్రుల ఆధ్వర్యంలో నగర 13వ డివిజను ధంసలాపురం కాలనీలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని మమత విద్యా సంస్థల ఛైర్మన్, శాసనసభ్యుడు పువ్వాడ అజయ్‌కుమార్ ప్రారంభించారు. వాతావరణ మార్పులతో వ్యాధులు విజృంభిస్తున్నాయని, ప్రజలు జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు. మొత్తం 711 మందికి పలురకాల వైద్య పరీక్షలు నిర్వహించి, చికిత్స అందించారు. అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా రోగులకు రూ.59వేల విలువైన మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటరు ఆళ్ల నిరీషారెడ్డితో సహా కాలనీకి చెందిన పలువురు యువత రక్తదానం చేశారు. కార్యక్రమంలో ఉపమేయరు బత్తుల మురళీ ప్రసాదు, కార్పొరేటర్లు కమర్తపు మురళి, ఆళ్ల నిరీషా రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

గొల్లగూడెం(ఖమ్మం అర్బన్), న్యూస్‌టుడే: విద్యార్థుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, వారి ఆరోగ్య పరిరక్షణకు మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని శాసనమండలి సభ్యుడు బాలసాని లక్ష్మీనారాయణ, శాసనసభ్యుడు పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. నగర 8వ డివిజను గొల్లగూడెంలోని వెలుగుమట్ల పాఠశాలలో ఎమ్మెల్సీ బాలసాని నిధులు రూ.లక్షతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను శనివారం వారు ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ.. పేద విద్యార్థుల చదువుతో పాటు ఇతర అంశాలలో ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం ద్వారా దాతలు పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు ముందుకు వస్తున్నారని అన్నారు.

విద్యార్థులు లక్ష్య సాధనకు కృషి చేయాలి

ఖమ్మం విద్యావిభాగం, న్యూస్‌టుడే: విద్యార్థులు ప్రతీక్షణం లక్ష్య సాధన కోసం కృషి చేయాలని వ్యక్తిత్వ వికాస నిపుణుడు జి.సైదులు అన్నారు. జిల్లా ఎన్ఆర్ఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం గుట్టలబజారులోని రామకృష్ణ విద్యాలయంలో విద్యార్థులకు ప్రేరణ తరగతులు నిర్వహించారు. పాఠాలను కష్టంగా చదవకుండా ఇష్టంగా చదవాలన్నారు. ప్రతి విద్యార్థిలోనూ సృజనాత్మకత దాగి ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎంఈవో ఎం.శ్రీనివాస్, లక్ష్మినారాయణ, శ్రీనివాస్, నాగేశ్వరరావు, పురుషోత్తం, రాజారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యాహక్కు చట్టం నిర్వీర్యం

ఖమ్మంమయూరిసెంటర్, న్యూస్‌టుడే : ప్రైవేటు విద్యా సంస్థల్లో ఫీజు నియంత్రణ కోసం ఏర్పాటు చేసిన ఆచార్య తిరుపతిరావు కమిటీ కొండను తవ్వి ఎలుకను పట్టినట్లుగా సిఫారసులు చేసిందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తాళ్ళ నాగరాజు విమర్శించారు. శనివారం నగరంలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సిఫారసులు ప్రైవేటు యాజమాన్యాలు ఫీజులను మరింత పెంచుకునే వీలు కల్పించనున్నట్లు ఉందన్నారు. విద్యాహక్కు చట్టానికి విరుద్ధంగా, ఆ హక్కును నిర్వీర్యం చేసే విధంగా ఉందని ఆరోపించారు. సమావేశంలో భవాని, రమ్య, విజయ్, గాయత్రి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలి

ఖమ్మంమయూరిసెంటర్, న్యూస్‌టుడే : ప్రజల అవసరాల కోసం నిర్మిస్తున్న నూతన బస్టాండ్ పనులను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని సీపీఎం రెండవ పట్టణ కార్యదర్శి వై.విక్రమ్ కోరారు. శనివారం సీపీఎం ప్రతినిధి బృందం బస్టాండ్ నిర్మాణ పనులను పరిశీలించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బస్టాండ్ నిర్మాణం కోసం సీపీఎం ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకరావాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు నర్రా రమేష్, బుర్రి వెంకట్‌కుమార్, తాళ్ళూరి రాము, వీరభద్రం, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

అనుమతిలేని ఫ్లెక్సీల తొలగింపు


ఫ్లెక్సీలను తొలగిస్తున్న నగరపాలక ప్రణాళిక విభాగం సిబ్బంది

ఖమ్మంనగరపాలకం,న్యూస్‌టుడే: నగర పాలకంలో వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన అనుమతిలేని ఫ్లెక్సీలను నగర ప్రణాళిక విభాగం అధికారులు యుద్ధ ప్రాతిపదికన తొలగిస్తున్నారు. కమిషనర్ సందీప్ కుమార్‌ఝా ఆదేశాల మేరకు వివిధ పార్టీలు, సంస్థలు, కార్మిక సంఘాల వారు ఎటువంటి అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను శనివారం ఉదయంనుంచే తొలగించే ప్రక్రియను ప్రారంభించారు. ఐటీహబ్ నుంచి ప్రారంభమైన ప్రక్రియ వైరారోడ్డు, బుర్హాన్‌పురం, జడ్పీ సెంటర్, బైపాస్‌రోడ్డు, రాపర్తినగర్ ప్రాంతాల్లో ఉన్న ఫ్లెక్సీలను తొలగించారు.

ఎల్ఐసీ ఏజెంట్ ఎల్.వెంకన్నకు ఘనసన్మానం

ఖానాపురం హవేలి, న్యూస్‌టుడే: ఎల్ఐసీ వరంగల్ డివిజన్‌లో మొదటిసారిగా డబుల్ ఎండీఆర్టీ చేసి ఖమ్మం బ్రాంచికి అరుదైన ఘనత సాధించిన ఏజెంట్ ఎల్.వెంకన్నను శనివారం ఖమ్మంలో చీఫ్ మేనేజర్ కూచిపుడి సుధాకర్‌బాబు సన్మానించారు. కార్యక్రమంలో బీఎన్ సుధాకర్, ఏబీఎం పి.బాను, డెవలెప్‌మెంట్ ఆఫీసర్ ఎ.రాజేందర్‌రెడ్డి, ఏవో ప్రసాద్ పాల్గొన్నారు.


ఎండీఆర్‌టీ ఏజెంట్ ఎల్.వెంకన్నను సన్మానిస్తున్న చీఫ్ మేనేజర్ కూచిపూడి సుధాకర్‌బాబు

ర.భ.శాఖ ఈఈ ధనుంజయ్ బదిలీ

ఖమ్మం నగరం, న్యూస్‌టుడే: రహదారులు భవనాల శాఖ ఖమ్మం డివిజన్ ఈఈ ధనుంజయ్ పదోన్నతిపై భదిలీ అయ్యారు. మెదక్ ర.భ. సర్కిల్ ఎస్ఈగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఆయన శనివారం సాయంత్రం ఖమ్మంలో రిలీవ్ అయ్యారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ర.భ.శాఖ డివిజన్ ఈఈ రాజేశ్వరరెడ్డికి ఖమ్మం ఈఈగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇప్పటికే ఖమ్మం జిల్లాలో సత్తుపల్లి ఈఈ పోస్టు ఖాళీగా ఉంది. ఖమ్మం ఎస్ఈ రవీందర్, డిప్యూటీ ఎస్ఈ కృష్ణయ్య జనవరి 31 తేదీన ఉద్యోగ విరమణ పొందనున్నారు. ఈ నేపథ్యంలో ర.భ.శాఖలో ఈఈ, ఎస్ఈ పోస్టింగ్‌ల కోసం పలువురు ప్రయత్నాలు సాగిస్తున్నట్లు తెలుస్తోంది.

క్యాంటీన్ స్వాధీనం

ఖమ్మం వ్యవసాయం, న్యూస్‌టుడే: నగరంలోని హోల్‌సేల్ కూరగాయల మార్కెట్లో యజమాని అద్దె చెల్లించకుండా, గడువు పూర్తయినా ఖాళీ చేయకుండా ఉన్న క్యాంటిన్‌ను శనివారం మార్కెటింగ్‌శాఖ అధికారులు తాళాలు పగులగొట్టి స్వాధీనం చేసుకున్నారు. ఎన్ని సార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ స్పందించకపోవడంతో అధికారులు ఈ చర్యలు తీసుకున్నారు. జిల్లా మార్కెటింగ్‌శాఖ అధికారి ఆర్.సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో ద్వితీయశ్రేణి కార్యదర్శి బజారు, ఆర్ఐ ప్రసాద్ పంచనామా నిర్వహించి హోటల్ లోపల ఉన్న సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.

'ఈనాడు' క్రికెట్ పోటీల విజేతకు ప్రోత్సాహకం


క్రికెట్ జట్టును అభినందిస్తున్న జి.కృష్ణ

ఖమ్మం, క్రీడలు, న్యూస్‌టుడే: ఈనాడు క్రికెట్ కప్ సీనియర్ విజేత ఆర్జేసీ డిగ్రీ కళాశాల జట్టును శనివారం ఖమ్మంలోని ఆ కళాశాల ప్రాంగణంలో యాజమాన్యం ఘనంగా సత్కరించింది. ఇక్కడ జరిగిన కార్యక్రమంలో విద్యాసంస్థల అధిపతి జి.కృష్ణ మాట్లాడుతూ.. క్రికెట్ పోటీలు లేక క్రీడాకారులు నిరాశపడుతున్న తరుణంలో 'ఈనాడు' నిర్వహించిన పోటీలు కొత్త ఉత్సాహాన్ని నింపాయన్నారు. క్రికెట్ జట్టుకు నిర్వాహకులు పదివేల నగదు బహుమతి ఇచ్చారని, అంతే మొత్తాన్ని కళాశాల క్రీడాకారులకు ప్రోత్సాహక బహుమతిగా ప్రకటిస్తూ పదివేలు జట్టుకు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, సిబ్బంది, నగరంలోని సీనియర్, జూనియర్ క్రికెటర్లు పాల్గొన్నారు.

అర్హులందరూ ఓటు హక్కును పొందాలి

కామేపల్లి, న్యూస్‌టుడే: అర్హులందరూ ఓటు హక్కును పొందాలని ఎంపీపీ సరిరాం నాయక్ , జడ్పీటీసీ మల్లిబాబు యాదవ్ అన్నారు. శనివారం మండల విద్యావనరుల భవనంలో సాక్షర భారత్ ఆధ్వర్యంలో ఓటు హక్కు ప్రాముఖ్యత-వ్యవసాయం పశుపోషణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ టి. వేణుగోపాల్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కుకు ఎంతో ప్రాధాన్యత ఉంటుందన్నారు. అనంతరం ఓటు ప్రాముఖ్యతను తెలియాజేస్తూ గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు. ఎంపీడీవో విజయ, ఈవోపీఆర్డీ ఉమాకుమారి, ఎంసీవో రమేశ్, వీసీవోలు అంజలి, ఖాజా, విజయ, ప్రసాద్, సతీశ్ పాల్గొన్నారు.

తెరాస ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలి

ఖమ్మంమయూరిసెంటర్, న్యూస్‌టుడే : రాష్ట్రంలో మున్సిపల్ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం కక్ష పూరితంగా వ్యవహరిస్తుందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్యాణం వెంకటేశ్వరరావు అన్నారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా 6వ మహాసభ స్థానిక మంచికంటి భవన్‌లో శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికులకు జీతాలు పెంచకుండా నిర్లక్ష్యంగా పాలన సాగిస్తున్న ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ కార్మికుల్లో అధిక సంఖ్యలో దళితులు ఉన్నారని, వారిని ప్రభుత్వం శ్రమ దోపిడీ చేస్తుందని ఆరోపించారు. అనంతరం సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా తుమ్మా విష్ణువర్దన్, జె.శ్రీనులు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో లక్ష్మీనర్సయ్య, పద్మ, వై.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్యాణం వెంకటేశ్వరరావు

కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలి

కామేపల్లి, న్యూస్‌టుడే: చదువు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని జడ్పీటీసీ సభ్యుడు మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు. శనివారం కామేపల్లి, ముచ్చర్ల-జాస్తిపల్లి ఉన్నత పాఠశాలలో ఎన్ఆర్ఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని పదో తరగతి విద్యార్థులకు ప్రేరణ తరగతులు నిర్వహించారు. పరీక్షలకు ఏ విధంగా సమాయత్తం కావలనే విషయంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎంఈవో ప్రసాదరావు పాల్గొన్నారు.

ఖమ్మం

ఎన్టీఆర్ సేవా సమితి కాలమానిని ఆవిష్కరణ

రఘునాథపాలెం, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ సేవా సమితి ఆధ్వర్యంలో రఘునాథపాలెంలో శనివారం నూతన సంవత్సర కాలమానిని(క్యాలండర్)ను ఆవిష్కరించారు. స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమానులు వీరబాబు, ఉపేందర్, ఉపేందర్, నరేందర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఉపాధి బిల్లులను తక్షణమే చెల్లించాలి: వ్యకాస

రఘునాథపాలెం, న్యూస్‌టుడే: ఉపాధి హామీ కూలీలకు పెండింగులో ఉన్న బిల్లులను తక్షణమే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. సంఘం ఆధ్వర్యంలో రఘునాథపాలెం ఎంపీడీవో ఏలూరి శ్రీనివాసరావుకు శనివారం వినతిపత్రం అందజేశారు. ఉపాధి హామీ పథకంలో మేట్లను తొలగించాలనే నిర్ణయాన్ని తక్షణమే ప్రభుత్వం విరమించుకోవాలని కోరారు. అర్హులైన పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించి అందించాలని వారు వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్. నవీన్, ఎన్. పుల్లయ్య, నరేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



ఎంపీడీవో శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

సమస్యలపై టీ-మాస్ రాజీలేని పోరాటం

అణగారిన వర్గాల సమస్యలపై టి-మాస్ ఆధ్వర్యంలో రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్నామని జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు నందిపాటి మనోహర్ తెలిపారు. టీ-మాస్ మండల సమావేశం శనివారం రఘునాథపాలెంలో జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో 90 శాతం ఉన్న వెనుకబడిన వర్గాల సంక్షేమంపట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఛైర్మన్ జోయినబోయిన పాపయ్య, ఎస్. నవీన్, ప్రతాపనేని వెంకటేశ్వర్లు, శ్రీనివాసాచారి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్యశిబిరం

ఖమ్మం సాంస్కృతికం,న్యూస్‌టుడే: లయన్స్‌క్లబ్ ఆఫ్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో నగరంలోని మామిళ్లగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శనివారం ఉచిత కంటిపరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం విద్యార్థులకు అవసరమైన మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు కె. విశ్వేశ్వరరావు, కిరణ్‌కుమార్, నాగేశ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

భౌతిక కాయం దానం

ఖమ్మం వైద్యవిభాగం, న్యూస్‌టుడే : నేలకొండపల్లికి చెందిన అడుసుమల్లి జగన్మోహన్‌రావు శుక్రవారం రాత్రి మరణించారు. ఆయన కోరిక మేరకు కుటుంబ సభ్యులు మృతుడి భౌతికకాయాన్ని వైద్యవిద్యార్థుల పరిశోధన నిమిత్తం మమత వైద్య కళాశాలకు అప్పగించారు.

స్థలం కేటాయింపునకు వినతి

రఘునాథపాలెం, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన రఘునాథపాలెం గ్రామంలో ఎస్సీలకు ప్రస్తుతం ఉన్న శ్మశాన వాటిక స్థలం సరిపోవడం లేదని, తమ అవసరాలకు అనుగుణంగా స్థలం కేటాయించాలని గ్రామ సర్పంచి రెంటాల ప్రసాద్ ఆధ్వర్యంలో తహసీల్దారు తిరుమలాచారికి శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కుందేసాహెబ్, రమేష్, వెంకటేశ్వర్లు, శివ తదితరులు పాల్గొన్నారు.

వాహన మరమ్మతులకు చర్యలు

ఈనాడు కథనానికి స్పందన

ఖమ్మం నగరపాలకం,న్యూస్‌టుడే: 'చెత్తవేయలేరు... తీయలేరు, మూలన పడిన డంపర్‌బిన్ వాహనాలు' శీర్షికన ఈ నెల 16వ తేదీన ఈనాడులో ప్రచురించిన కథనానికి నగరపాలక సంస్థ కమిషనర్ సందీప్‌కుమార్‌ఝా స్పందించారు. వాహనాలకు మరమ్మతులు చేసేందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాల్సిందిగా రవాణా శాఖాధికారులకు లేఖరాయడం జరిగిందని తెలిపారు.

చికిత్స పొందుతూ యువకుని మృతి

రాంక్యాతండా(రఘునాథపాలెం), న్యూస్‌టుడే: రఘునాథపాలెం మండలం రాంక్యాతండా గ్రామానికి చెందిన భూక్యా మోహన్(20) అనే యువకుడు పురుగు మందు తాగి చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. ఏఎస్సై హుస్సేన్ కథనం ప్రకారం.. మోహన్ పుట్టుకతో వికలాంగుడు. మానసిక స్థితి సక్రమంగా లేక ఈనెల 27వ తేదీన పురుగుమందు తాగాడు. నాటి నుంచి చికిత్స పొందుతూ శుక్రవారం అర్ధరాత్రి మృతి చెందాడు. మృతుని సోదరుడు భాస్కర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఏఎస్సై వివరించారు.

తెదేపా డివిజన్ల నూతన కమిటీ ఎన్నిక

ఖానాపురం హవేలి,న్యూస్‌టుడే: తెదేపా సంస్థాగత ఎన్నికల్లో భాగంగా శనివారం నగర శివారు 7వ డివిజన్‌లోని రుద్రంకోటలో 7, 8 డివిజన్‌ల ఎన్నికలు నిర్వహించారు. ఖమ్మం తెదేపా అడ్‌హక్ కమిటీ కన్వీనర్ కూరపాటి వెంకటేశ్వర్లు, తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు గొల్లపూడి హరికృష్ణ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. 7వ డివిజన్‌కు అధ్యక్ష, కార్యదర్శులుగా పసుపులేటి కృష్ణయ్య, పత్తిపాటి సత్యనారాయణలను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. 8వ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులుగా చిత్తారు సింహాద్రి యాదవ్, షేక్ అక్బర్ పాషాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సభ్యులు ఏలూరి శ్రీనివాసరావు, గొడ్డెటి మాధవరావు, రాయిపూడి జైకర్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

సమసమాజ నిర్మాణానికి విద్యార్థులు ఉద్యమించాలి

ఖమ్మంమయూరిసెంటర్, న్యూస్‌టుడే : సమసమాజ నిర్మాణం కోసం విద్యార్థులు ఉద్యమించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తాళ్ల నాగరాజు పిలుపునిచ్చారు. స్థానిక మంచికంటి పంక్షన్‌హాల్‌లో గాయత్రి అధ్యక్షతన జరిగిన ఎస్ఎఫ్ఐ 2వ పట్టణ కమిటీ మహాసభలో ఆయన మాట్లాడారు. నాడు బ్రిటిష్ పాలకుల సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా చిన్నవయస్సులోనే తన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన భగత్‌సింగ్ లాంటి అమరుల ఉద్యమ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. దేశవ్యాప్తంగా నేడు నెలకొన్న విద్యా అసమానతలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. మహాసభలో ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి విజయ్, నాయకులు సాగర్, చక్రి, శ్రీను, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

తిరుపతిరావు సిఫారసు ప్రతుల దహనం

ఖమ్మంమయూరిసెంటర్, న్యూస్‌టుడే : రాష్ట్రంలోని ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీ అరికట్టకుండా ఆచార్య తిరుపతిరావు నివేదిక ఉందని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి ఎన్. ఆజాద్ అన్నారు. శనివారం స్థానిక బైపాస్ రోడ్డులో నివేదిక ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తిరుపతిరావు కమిటీ సిఫార్సులు యాజమాన్యాలకు అనుకూలంగా ఉన్నాయని, విద్యార్థులు వారి తల్లిదండ్రుల సూచనలు, అభిప్రాయాలు పరిగణలోకి తీసుకోకుండా నివేదిక రూపొందించారని ఆరోపించారు. వెంటనే కమిటీ సిఫారసులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు వెంకటేష్, తిరుపతిరావు, చందు, ఉమా, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

మేట్‌లను ఉద్యోగులుగా గుర్తించాలి

ఎరుపాలెం: న్యూస్‌టుడే: మేట్‌లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, జీఓ నెం 1786ను రద్దు చేసి, పెండింగ్‌లో ఉన్న బకాయిలను విడుదల చేయాలని తెలంగాణా వ్యకాస మండల అధ్యక్షుడు గామాసు జోగయ్య డిమాండ్ చేశారు. ఎర్రుపాలెంలో శనివారం జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధి పథకంలో పాత సంఘాలను తొలగించవద్దని కోరారు. ఈ సమావేశంలో ఎన్.వెంకట్రామయ్య, వీరయ్య, అచ్చయ్య పాల్గొన్నారు.

గడ్డి వాము దగ్ధం

ఎరుపాలెం: న్యూస్‌టుడే: మండలంలోని అయ్యవారిగూడెంలో సర్పంచి వేమిరెడ్డి చిలకమ్మకు చెందిన పది ఎకరాల వరిగడ్డి వాముకు మంటలు వ్యాపించాయి. ఇంటికి దగ్గరగా ఉన్న వరి గడ్డి వాముకు అకస్మాత్తుగా మంటలు రావడంతో స్థానికులు బిందెలతో, మోటార్లతో నీళ్లు చల్లి మంటలను ఆర్పివేయగా, మధిర నుంచి వచ్చిన ఫైర్ ఇంజిన్ చుట్టూ నీళ్లు చల్లి మంటల వ్యాప్తిని అరకట్టింది. నష్టం రూ.10,000 ఉంటుందని లీడింగ్ ఫైర్‌మెన్ వై.వెంకటేశ్వరరావు విలేకర్లతో తెలిపారు.

ఎంపీ కృషితో గ్రామాల్లో శ్రమదానం

ఎరుపాలెం: న్యూస్‌టుడే: ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు పొంగులేటి శ్రీనివాసరెడ్డి కృషితో పీఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా గ్రామాల్లో అంతర్గత రహదారులు శుభ్రపడుతున్నాయని తెరాస జిల్లా నాయకులు లింగాల కమలరాజు, అయిలూరి వెంకటేశ్వరరెడ్డి పేర్కొన్నారు. ఎర్రుపాలెంలోని శ్మశాన వాటికల్లో పొక్లెయిన్ కంప తొలగింపు పనులను శనివారం వారు ప్రారంభించి మాట్లాడారు. ఇప్పటికే 24 రోజులుగా శ్రమదాన పనులు జరుగుతున్నాయన్నారు. సర్పంచి గుర్రాల విజయ, ఎంపీటీసీ సభ్యుడు చిప్పా మధుసూదన్, తెరాస మండల అధ్యక్షుడు గూడూరు రమణారెడ్డి, బుర్రా వెంకటనారాయణ, గుర్రాల పుల్లారెడ్డి, డి.రవి, త్రివేణి, ప్రసాదరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ దైనందిని ఆవిష్కరణ



దైనందని, కాలమానినిలను ఆవిష్కరిస్తున్న నాగేశ్వరరావు నాగమల్లేశ్వరరావు

బోనకల్లు, న్యూస్‌టుడే: నూతన సంవత్సర టీఎస్ యూటీఎఫ్ దైనందిని, కాలమానినిలను శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చిట్టుమోదు నాగేశ్వరరావు, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాగమల్లేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ... యూటీఎఫ్ ఉపాధ్యాయులు కొత్త సంవత్సరం తమ సమస్యలపై పోరాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేయాలన్నారు. సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు యనమద్ది శ్రీనివాసరావు, గుగులోతు రామకృష్ణ నాయకులు ఏసోబు, నాగరత్నం, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ కాలమానిని ఆవిష్కరణ

మధిర, న్యూస్‌టుడే: యూత్ కాంగ్రెస్ మధిర మండల అధ్యక్షుడు అద్దంకి రవికుమార్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర కాలమానిని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, స్థానిక ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ ప్రజలకు ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మండల అధ్యక్షుడు సూరంశెట్టి కిశోర్, పట్టణ అధ్యక్షుడు ఎం.వి.రమణగుప్తా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు, కర్నాటి రామారావు, బొమ్మకంటి హరిబాబు, వెంకయ్యబాబు, కోట కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

ఎరుపాలెం: న్యూస్‌టుడే: మండలంలో నారాయణపురం ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుడు బొగ్గుల సీతారామిరెడ్డి విద్యార్థులకు దుస్తులు వితరణ చేశాడు. నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని పాఠశాలలో చదువుతున్న 20 మంది విద్యార్థులకు రూ.6000 విలువ కలిగిన దుస్తులు అందించినట్లు వివరించారు. పాఠశాల అభివృద్ధిలో సహకరిస్తున్న గ్రామ పెద్దలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

పేదింట ప్రతిభా స్వాతిముత్యం

మధిర పట్టణం, న్యూస్‌టుడే

పేదింట పుట్టినా చదువులోనే కాదు ప్రతిభా పాటవాల్లోనూ ముందుంటూ వస్తోంది ఈ చిన్నారి. తరగతిలో తోటి విద్యార్థుల కన్నా అత్యధిక మార్కులు సాధిస్తూ ఉండటమే కాదు ఏ పోటీ పరీక్షకు హాజరైనా సరే బహుమతి పొందడం ఈ విద్యార్థిని ప్రత్యేకత. ఈ ఏడాది కాలంలోనే ఇప్పటికి 13 పర్యాయాలు మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో జరిగిన ప్రతిభా పోటీలకు హాజరై ప్రతి చోటా బహుమతి సాధించి తనదైన ప్రత్యేకతను చాటుకుంది. గ్రామీణ ప్రాంత నేపథ్యమున్నప్పటికీ ఆర్థిక అవరోధాలను అధిగమిస్తూ ప్రతిభా పాటవాలు చాటుతూ ఆదర్శంగా నిలుస్తున్న పమ్మి స్వాతి అనే విద్యార్థినిపై 'న్యూస్‌టుడే' అందిస్తున్న ప్రత్యేక కథనమిది.

నగర పంచాయతీ పరిధిలోని మడుపల్లి గ్రామానికి చెందిన పమ్మి స్వాతి మధిరలోని నారాయణ బెస్ట్ ఫౌండేషన్ పాఠశాల్లో 9వ తరగతి చదువుతోంది. తండ్రి వీరభద్రాచారి చిన్నపాటి కిరాణా దుకాణాన్ని నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. తల్లి సునిత గృహిణి. తాను చదివే తరగతిలో తోటి విద్యార్థులకన్నా అధిక మార్కులు సాధించడమే కాకుండా పోటీకి వెళ్లిన ప్రతిసారీ బహుమతి సాధించడం స్వాతి ప్రత్యేకత. ఈ ఏడాదిలోనే మండలస్థాయిలో జరిగిన చెకుముకి ప్రతిభా పరీక్షలో ప్రథమ, జిల్లాస్థాయి చెకుముకిలో ద్వితీయ, ఓటర్ల దినోత్సవం సందర్భంగా జరిగిన క్విజ్ పోటీల్లో ప్రథమ, జిల్లా స్థాయిలో ద్వితీయ, రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతులు గెల్చుకుంది. ప్రయివేటు పాఠశాలల అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో ప్రథమ, క్విజ్‌లో ద్వితీయ, తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా మండల స్థాయిలో శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన వకృత్వ పోటీలో ద్వితీయ, పాటల పోటీలో ప్రోత్సాహక, ఎంపీడీవో కార్యాలయంలో మండలస్థాయిలో నిర్వహించిన వక్తృత్వంలో ప్రథమ, వ్యాస రచనలో తృతీయ, నగర పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన వకృత్వ పోటీలో ప్రథమ బహుమతులు సాధించింది. ప్రతిష్ఠాత్మకంగా జరిగిన అబ్దుల్‌కలాం టాలెంట్ టెస్ట్‌లో ఖమ్మం జిల్లా స్థాయిలో తృతీయ స్థానంలో నిలిచి రూ.10 వేల నగదు బహుమతి గెల్చుకుంది.



సాధించిన బహుమతులతో స్వాతిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

పోటీకి వెళ్తే బహుమతి పట్టాల్సిందే

స్ఫూర్తి



జిల్లాస్థాయి ప్రతిభా పరీక్షలో రూ.10 వేల నగదు బహుమతి అందుకుంటున్న స్వాతి

తల్లితండ్రులు, ఉపాధ్యాయులు ఇస్తున్న ప్రోత్సాహంతోనే..

పమ్మి స్వాతి, 9వ తరగతి విద్యార్థిని



తరగతి పుస్తకాలను చదవడంతో పాటు ఇతరత్రా విజ్ఞానాన్ని పెంపొందించే పుస్తకాలు చదువుతూ ఉంటాను. ముఖ్యంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అందిస్తున్న ప్రోత్సాహంతోనే ప్రతిభా పోటీల్లో పాల్గొంటూ బహుమతులు గెల్చుకోగలుగుతున్నా. 7వ తరగతి చదివేటప్పుడు మొదటిసారిగా వ్యాసరచన పోటీల్లో పాల్గొని మండల స్థాయిలో ప్రథమ బహుమతి సాధించా. అప్పటి నుంచి పోటీ పరీక్షల్లో పాల్గొనడంపై ఆసక్తి పెంపొందింది. 8లో జిల్లాస్థాయి చెకుముకి పోటీలో ప్రథమ బహుమతి సాధించా. ఈఏడాది 9వ తరగతిలో ఇప్పటికి 13 పోటీ పరీక్షల్లో పాల్గొని ప్రతి దానిలో బహుమతి గెల్చుకోవడం సంతోషంగా ఉంది.

యన్నం ఆశయాలను నెరవేర్చాలి

సంతాప సభలో భట్టి, అయితం



యన్నం చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే భట్టి, అయితం సత్యం నాయకులు

ఎర్రుపాలెం: న్యూస్‌టుడే: మండలంలో, మీనవోలులో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సీనియర్ నాయకుడు యన్నం వెంకటేశ్వరరెడ్డి చేసిన సేవలు మరువలేనివని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అయితం సత్యం పేర్కొన్నారు. శనివారం మీనవోలులో జరిగిన యన్నం సంతాప సభలో ఆయన మాట్లాడారు. వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందన్నారు. విత్తనాభివృద్ధి సంస్థ అధ్యక్షులు కొండబాల కోటేశ్వరరావు, మధిర బార్ అధ్యక్షు' వాసంశెట్టి కోటేశ్వరరావు, తెరాస జిల్లా నాయకులు లింగాల కమలరాజు, అయిలూరి వెంకటేశ్వరరెడ్డి, చావా రామకృష్ణ, వైకాపా రాష్ట్ర కార్యదర్శి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి నివాళులు అర్పించారు.

సీపీఐ నాయకుడు వెంకటేశ్వరరావు మృతి

బోనకల్లు, న్యూస్‌టుడే: సీపీఐ సీనియర్ నాయకుడు వనమా వెంకటేశ్వరరావు(73) శనివారం ఆయన స్వగ్రామం రాయన్నపేటలో చనిపోయారు. సీపీఐ నాయకుడు తూము ప్రకాశరావు సహచరునిగా అనేక ఉద్యమాల్లో పని చేశారు. ఆయనకు భార్య ఒక కుమార్తె ఒక కుమారుడు ఉన్నారు. ఆయన మరణ వార్త తెలియగానే సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మందడపు నాగేశ్వరారవు రాయన్నపేట వచ్చి భౌతికాయాన్ని సందర్శి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వెంకటేశ్వరరావు మారణం పార్టీకి తీరని లోటని అన్నారు. పార్టీ కోసం ఆయన చేసిన సేవల్ని కొనియాడారు. నివాళులు అర్పించిన వారిలో మండల నాయకులు బొమ్మినేని హనుమంతరావు, నాగేశ్వరరావు, ఏలూరి పూర్ణచంద్, కొంగర రామారావు, బొమ్మినేని కొండలు, మరీదు ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.



వెంకటేశ్వరరావు మృతదేహానికి నివాళులు అర్పిస్తున్న నాగేశ్వరరావు

సహకార బ్యాంకు ద్వారా రుణాలు పంపిణీ

ఎర్రుపాలెం, న్యూస్‌టుడే: మీనవోలులోని సహకార బ్యాంకు ద్వారా తక్కెళ్ళపాడు సహకార సంఘం సభ్యుడైన విజయభాస్కరరెడ్డికి పౌల్ట్రీ ఏర్పాటుకు దీర్ఘకాలిక రుణం కింద రూ.8,90,000 సంఘం అధ్యక్షుడు అయిలూరి వెంకటేశ్వరరెడ్డి, బ్యాంక్ మేనేజర్ మగినం వీరభద్రం శనివారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సహకార బ్యాంకుల ద్వారా రైతులకు ట్రాక్టర్‌లు, ఆయిల్ ఇంజన్‌లు, విద్యుత్ మోటార్‌లు అందిస్తున్నట్లు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో సీఈఓ కె.రామారావు, పంబి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

సృజనాత్మకత పెంపొందించుకుంటేనే ఉన్నత భవిత సొంతం

మధిర పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థి దశ నుంచే సృజనాత్మకతను పెంపొందించుకుంటే మంచి భవిష్యత్తు సొంతమవుతుందని మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క సూచించారు. భరత్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో మధిర, ఎర్రుపాలెం, బోనకల్లు, కల్లూరు మండలాల స్థాయిలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల విద్యార్థులకు శనివారం మెగా టాలెంట్ సెర్చ్ టెస్ట్‌తో పాటు నృత్య పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన భట్టి మాట్లాడుతూ... ప్రస్తుత పోటీ ప్రపంచంలో గ్రామీణ ప్రాంత విద్యార్థులు సైతం అత్యుత్తమ ప్రతిభను చాటుతూ రాణించడం ప్రశంసనీయమన్నారు. విద్యార్థుల్లో దాగిన ప్రతిభా పాటవాలను వెలికితీసేందుకు ఇటువంటి పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలకు చెందిన పదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన 90 నిమిషాల వ్యవధితో 75 ప్రశ్నలతో కూడిన ప్రతిభా పరీక్షలో వై.ఆదిత్య జడ్పీహెచ్ఎస్ గోవిందాపురం ప్రథమ, ఎస్‌కే నాగుల్‌మీరా జడ్పీహెచ్ఎస్ మోటమర్రి ద్వితీయ, ఎస్.రాధ జడ్పీహెచ్ఎస్ మడుపల్లి తృతీయ బహుమతులను గెల్చుకోగా నృత్య పోటీల్లో ఎ.బిందు ప్రథమ, ఎం.గాయని ద్వితీయ, బి.గాయత్రి తృతీయ బహుమతుల్ని భరత్ పాఠశాల విద్యార్థులు గెలుపొందారు. విజేతలకు కళాశాల అధినేత శీలం వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే భట్టి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ జింకల కోటేశ్వరరావు, ఎస్‌కే పాషా, రవీందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం

మధిర పట్టణం, న్యూస్‌టుడే: ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం మధిరలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ముందుగా ఆ సంఘం జిల్లా నాయకులు వడ్రాణపు మధు సంఘం పతాకాన్ని ఆవిష్కరించారు. సంఘం నాయకులు సందీప్, జ్యోతి, రాణి, నిహారిక పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక

మధిర పట్టణం, న్యూస్‌టుడే: ఎస్ఎఫ్ఐ మధిర పట్టణ నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్ష, కార్యదర్శులుగా అలవాల గోపాలకృష్ణ, వడ్రాణపు మధుతో పాటు కోటి, కళ్యాణ్, కరుణ్, నవీన్, వినోద్, సందీప్‌తో సహా మొత్తం 17 మంది కమిటీ సభ్యులతో నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీ బాధ్యులు మాట్లాడుతూ... విద్యారంగ సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పని చేస్తామని పేర్కొన్నారు.

మధిర

సర్దార్‌కు ఏఎస్సైగా పదోన్నతి

చింతకాని, న్యూస్‌టుడే: చింతకాని పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్న సర్దార్‌కు ఏఎస్సైగా పదోన్నతి లభించింది. ఈ సందర్భంగా స్టేషన్‌లో శనివారం జరిగిన ఒక కార్యక్రమంలో సర్దార్‌ను ఎస్సై మొగిలి, పోలీస్ సిబ్బంది అభినందించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రాజు, సిబ్బంది సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల అక్రమాలపై దద్దరిల్లిన మండల సమావేశం

ఇళ్లకు విద్యుత్ కట్ చేయడంపై ఎంపీపీ ఆగ్రహం

బోనకల్లు, న్యూస్‌టుడే

స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ మండలంగా ప్రకటించేందుకు వంద శాతం మరుగుదొడ్లు నిర్మించే విషయంలో ఉపాధి సిబ్బంది అక్రమాలకు పాల్పడుతున్నారంటూ పలువురు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు ఉపాధి హామీ పథకం ఏపీవోపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఉపాధి పనుల గురించి ఏపీవో బోజెడ్ల అప్పారావు వివరిస్తుండగా ఎంపీపీ చిట్టుమోదు నాగేశ్వరరావు కల్పించుకొని మాట్లాడారు. మరుగుదొడ్లు నిర్మించుకోకపోతే విద్యుత్ కట్ చేసే అధికారం గ్రామ పంచాయతీ కార్యదర్శులకు ఉపాధి సిబ్బందికి ఎవరు ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరుగుదొడ్లకు ఇచ్చే రూ.12 వేలలో ఉపాధి సిబ్బంది కార్యదర్శులు కమీషన్లు తీసుకొంటే పేదవారు ఎలా నిర్మించుకుంటారని ప్రశ్నించారు. తూటికుంట్ల ఎంపీటీసీ సభ్యులు గుమ్మా ముత్తారావు, పెద్దబీరవల్లి, బోనకల్లు సర్పంచులు చింతలచెర్వు కోటేశ్వరరావు, చావా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... మరుగుదొడ్లు నిర్మించుకునే వారికి ట్రాక్టర్ ఇసుక రూ.2,500లకు తోలాలని నిర్ణయించగా తూటికుంట్ల ఈజీఎస్ క్షేత్ర సహాయకుడు రూ.4,000 వేలు ఎలా తీసుకున్నాడని ప్రశ్నించారు. ఇలా అయితే ఎలా వందశాతం పూర్తవుతాయని ప్రశ్నించారు. దీని గురించి క్షేత్ర సహాయకుణ్ని అడిగితే అదనంగా తీసుకున్న రూ.1500లలో అందరికి వాటాలు ఉన్నాయని చెప్పాడని ఎంపీటీసీ సభ్యుడు ముత్తారావు తెలిపారు. దీనిపై ఏపీవో అప్పారావు సమాదానం ఇస్తూ రూ.4,000 తీసుకున్నట్లు తమ దృష్టికి వచ్చిందని వెంటనే అదనంగా తీసుకున్న రూ.1500 వసూలు చేసి తిరిగి లబ్ధిదారులకు ఇప్పించామన్నారు. జడ్పీటీసీ సభ్యుడు బాణోతు కొండ, ఎంపీపీ, సర్పంచులు మాట్లాడుతూ.. తీసుకున్న డబ్బుల సంగతి అందరికి తెలిసిందని వారిపై చర్యలు ఎందుకు తీసుకోరని ప్రశ్నించారు. ఎంపీడీవో విద్యాలత మాట్లాడుతూ.. అతడిపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్నారు. ఉపాధి హామీ ద్వారా పాఠశాలల్లో మంజూరైన మరుగుదొడ్లు, వంట గదులు నిర్మించిన సమయం కన్నా ఎంబీ చేసి డబ్బులు ఇవ్వడానికి పడుతుందా? అని బోనకల్లు సర్పంచి చావా వెంకటేశ్వరరావు ప్రశ్నించారు. పని ఒత్తిడి వల్ల చేయలేకపోయామని ఏపీవో చెప్పడంతో అందుకే ప్రభుత్వ పథకాలకు సంబంధించి పనులు చేయడానికి సర్పంచులు ముందుకు రావడం లేదన్నారు. చేసిన వాళ్లకు డబ్బులు ఇవ్వకపోతే ఎవరు చేస్తారని ప్రశ్నించారు. వెంటనే ఇప్పించే ప్రయత్నం చేస్తామని ఎంపీడీవో చెప్పారు.



మరుగుదొడ్ల నిర్మాణంలో అక్రమాలపై ఈజీఎస్ ఏపీవోని నిలదీస్తున్న సర్పంచులు

ముందు దరఖాస్తు చేసుకున్నవాళ్లకే ట్రాక్టర్లా?

ప్రభుత్వం సబ్సిడీపై ఇచ్చే వ్యవసాయ ట్రాక్టర్లు ఎవరు ముందు దరఖాస్తు చేసుకుంటే వారికే ఇస్తారా? అని ప్రజాప్రతినిధులు ప్రశ్నించారు. వ్యవసాయ శాఖ నివేదికను ఏవో వాహిని చెబుతూ మండలానికి 14 ట్రాక్టర్లు ఇస్తున్నట్లు చెప్పగా ఎవరికి ఇస్తున్నారని ప్రజాప్రతినిదులు ప్రశ్నించారు. గ్రామాల వారీగా ఇస్తున్నట్లు పేర్లు చదివారు. వారిని ఏ ప్రాతిపదికన ఎంపిక చేశారని ప్రశ్నించగా ఏవో ముందు దరఖాస్తు చేసుకున్నవారికి ఇచ్చినట్లు చెప్పారు. ఒకే ఊరి నుంచి 14 మంది ముందు దరఖాస్తు చేస్తే అన్ని ట్రాక్టర్లు ఒక్క ఊరికే ఇస్తారా? అని బోనకల్లు సర్పంచి చావా వెంకటేశ్వరరావు, పెద్ద బీరవల్లి సర్పంచి చింతలచెర్వు కోటేశ్వరరావు జడ్పీటీసీ సభ్యుడు బాణోతు కొండ ప్రశ్నించారు. ఇంకా ఎంపిక జరగలేదని అన్ని గ్రామాలకు వచ్చేలా చూస్తామని ఏవో చెప్పగా ఇప్పటికే ఎంపికైన వారి జాబితా జిల్లా కార్యాలయం ప్రకటించిందని బోనకల్లు సర్పంచి అన్నారు. గ్రామానికి ఒకటి చొప్పున అయినా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

సాగర్ కాలువలకు నీళ్లు ఏప్రిల్ వరకు ఇవ్వాలి

ఏప్రిల్ వరకు సాగర్ కాలువలకు నీళ్లు ఇవ్వాలని మండల సమావేశం తీర్మానం చేసింది. ఆళ్లపాడు మేజర్‌కు వెళ్లే తూముని కాలువల ఆధునికీకరణ పనులలో భాగంగా ఎత్తు పెంచడం వల్ల ఆ కాలువ కింద ఉన్న 2500 ఎకరాలకు సాగునీరు అందడం లేదని ఎన్నెస్పీ డీఈని బోనకల్లు, ఆళ్లపాడు సర్పంచులు ప్రశ్నించారు. బీబీసీలో ఆ తూము సమీపంలో గోడ నిర్మాణం అయినా చేయాలి లేదనా తూము కిందికి అయినా దింపాలని కోరారు. డీఈ సమాధానం ఇస్తూ అక్కడ రెగ్యులేటర్‌కు ప్రతిపాదనలు పంపాం రాగానే రెగ్యులేటర్ నిర్మాణం చేస్తామన్నారు. సమగ్ర భూమి రికార్డుల ప్రక్షాళన కార్యక్రమం 80 శాతం పూర్తైందని తహసీల్దార్ సుదర్శన్‌రావు తెలిపారు. మిగిలిన 20 శాతం ఇనామ్ భూములకు ఓఆర్సీ ఇవ్వం, ప్రభుత్వ భూములలో ఉన్న వారు అర్హులైతే పట్టాలు ఇవ్వం చేస్తే వంద శాతం పూర్తవుతుందన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ చిట్టుమోదు నాగేశ్వరరావు జడ్పీటీసీ సభ్యుడు బాణోతు కొండ, ఎంపీడీవో విద్యాలత, తహసీల్దార్ సుదర్శన్‌రావు, అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు: సీఐ

మధిర, న్యూస్‌టుడే: ఆదివారం సాయంత్రం 5 గంటల నుంచి సోమవారం ఉదయం 5 గంటల వరకు మధిర సర్కిల్ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ సీహెచ్ శ్రీధర్ హెచ్చరించారు. శనివారం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మధిర సర్కిల్‌లోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. జిల్లాలో పోలీసు బృందాలు స్థానిక, సంచార బృందాలుగా ఏర్పడి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తారని తెలిపారు.

యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా స్వర్ణాకర్

మధిర పట్టణం, న్యూస్‌టుడే: భాజపా అనుబంధ యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా మధిరకు చెందిన మర్సకట్ల స్వ0ర్ణాకర్ నియమితులయ్యారు. జిల్లా కమిటీలో మధిరకు చెందిన రామిశెట్టి నాగేశ్వరరావు జిల్లా ఉపాధ్యక్షుడిగా, అమీర్ జిల్లా కార్యవర్గ సభ్యులుగా నియమితులయ్యారు. జిల్లా కమిటీలో మధిర ప్రాంతానికి స్థానం కల్పించడం పట్ల భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్లపల్లి విజయరాజు, చిలువేరు సాంబశివరావు, మండల, పట్టణ కమిటీల అధ్యక్షుడు బాడిస అర్జునరావు, పాపట్ల రమేష్, ఇతర బాధ్యులు హర్షం వ్యక్తం

వివేకానంద జయంతి సందర్భంగా క్రీడలు

బోనకల్లు, న్యూస్‌టుడే: స్వామి వివేకానంద జయంతి సందర్భంగా శనివారం బోనకల్లులో ఏబీవీపీ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడల్ని నిర్వహించారు. వీటిని ఎస్సై ఇంద్రసేనారెడ్డి, బోనకల్లు సర్పంచి చావా వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... భారతదేశ కీర్తి ప్రతిష్ఠలను, వైభవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అన్నారు. విద్యార్థులు, యువకులు ఆయనని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఏబీవీపీ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడారు. ఆటలపోటీలు నిర్వహించారు. విజేతలకు జనవరి 3న బహుమతులు అందజేయనున్నట్లు చెప్పారు. సామాజిక సమరసభ రాష్ట్ర కార్యదర్శి జైపాల్‌రెడ్డి, కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ రమాదేవి, భాజపా కిసాన్ మోర్చ జిల్లా కార్యదర్శి రాఘవ తదితరులు పాల్గొన్నారు.

రావూరి కుటుంబానికి పరామర్శ

మాటూరుపేట(మధిర), న్యూస్‌టుడే: తెరాస నాయకులు రావూరి శ్రీనివాసరావు కుటుంబాన్ని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, తెరాస రాష్ట్ర నాయకులు నలమల వెంకటేశ్వరరావు, సీపీఎం రాష్ట్ర నాయకులు పోతినేని సుదర్శన్‌రావు పరామర్శించారు. ఇటీవల శ్రీనివాసరావు మాతృమూర్తి హైమావతి ఆకస్మికంగా మృతి చెందారు. దీంతో ఆమెకు శనివారం పెద్దకర్మ నిర్వహిస్తుండగా నాయకులు వెళ్లి పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు.

నివేదికను వెనక్కి తీసుకోవాలి

ఎరుపాలెం: న్యూస్‌టుడే: ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలకు యాజమాన్యాలకు అనుకూలంగా ప్రభుత్వానికి నివేదించిన ఆచార్య తిరుపతిరావు కమిటీని వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చింతల రమేశ్ డిమాండ్ చేశారు. ఎర్రుపాలెంలోని ఎస్‌జేకేఎం జూనియర్ కళాశాలలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫీజుల నియంత్రణ చట్టం గురించి లేదని, జీఓ నెం 1 రద్దు లేదని వివరించారు. జిల్లా కార్యదర్శి మధు, గోపాలకృష్ణ, మహేష్, శిరీష్, నీరజ తదితరులు పాల్గొన్నారు.

శౌచాలయాలతోనే సామాజిక అభివృద్ధి

చింతకాని, న్యూస్‌టుడే: ప్రతి ఇంటా శౌచాలయాలు నిర్మించినప్పుడే సామాజిక అభివృద్ధి జరుగుతోందని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ కొండబాల కోటేశ్వరరావు పేర్కొన్నారు. జిల్లాలో మొదటి ఓడీఎఫ్ మండలంగా ప్రకటించేందుకు కృషి చేసిన పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులను చింతకాని మండల పరిషత్తు కార్యాలయంలో శనివారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. మండల వ్యాప్తంగా నూరుశాతం మరుగుదొడ్ల నిర్మాణానికి కృషి చేసిన ప్రతి ఒక్కరినీ సభాముఖంగా అభినందించారు. చింతకాని మండలం తొలి ఓడీఎఫ్ మండలంగా గుర్తింపబడి ఉభయ జిల్లాలో ఆదర్శవంతంగా నిలుస్తుందని జిల్లా పరిషత్తు అధ్యక్షురాలు కవిత పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మరుగుదొడ్ల నిర్మాణంలో చింతకాని ముందంజలో ఉండటం శుభపరిణామమని రాష్ట్ర ఐడీసీ ఛైర్మన్ బేగ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది, పలువురు సర్పంచులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ దాసరి సామ్రాజ్యం, జడ్పీటీసీ సభ్యురాలు కూరపాటి తిరీష, తహసీల్దార్ కారుమంచి శ్రీనివాస్, ఎంపీడీవో నవాబ్‌పాషా, ఎస్సై మొగిలి, ఈవోఆర్డీ రామయ్య, భానుమూర్తి, బొమ్మెర రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ మధిర సాకారంలో భాగస్వాములవ్వాలి

మధిర పట్టణం, న్యూస్‌టుడే: స్వచ్ఛ మధిర సాకారంలో ప్రతీ పౌరుడూ భాగస్వామి కావాలని నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ నాగరాణి, కమిషనర్ దేవేందర్ సూచించారు. నగర పంచాయతీలోని 2, 4, 18, 19, 20 వార్డుల్లో శనివారం స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా పాలకవర్గం, అధికారులు శనివారం పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని అడిగి తెలుసుకుని అప్పటికప్పుడే పారిశుద్ధ్యం సిబ్బందితో దగ్గరుండి పనులు చేయించారు. కార్యక్రమంలో వైస్ ఛైర్ పర్సన్ దిరిశాల వినోద, కౌన్సిలర్లు బొడ్డు నాగేశ్వరరావు, తాండ్ర జ్యోతి, వేముల శ్రీను పాల్గొన్నారు.

శ్రీవారి ఆలయంలో అన్నగోవిందం

మధిర, న్యూస్‌టుడే: స్థానిక వర్తక సంఘం ఆవరణలో వేంచేసి ఉన్న శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం అన్నగోవిందం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జుజ్జూరి ప్రఫుల్‌కుమార్, నర్సింహారావు, సునీత, చుంచు జయప్రద, వేముల సౌభాగ్యం, రామ్మూర్తి, సామినేని శేషగిరిరావు జ్ఞాపకార్థం కుమారులు శివాజీరావు ఆర్థిక సహకారాన్ని అందించారు.

★ స్థానిక శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో ఆదివారం స్వామివారికి గంధంతో అలంకరించి భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు ఆలయ అర్చకులు శ్రీనివాసుల జనార్థనాచార్యులు తెలిపారు. ఉదయం 5 గంటలకు స్వామివారికి చందనోత్సవం ఉంటుందన్నారు. ద్వార పాలకులను మేల్కొల్పే కార్యక్రమంలో భాగంగా స్వామివారికి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.

★ స్థానిక వర్తక సంఘం ఆవరణలో వేంచేసి ఉన్న శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శనివారం ఇంటింటికీ గోదా అమ్మవారు కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఉదయం ఆలయ ప్రాంగణంలో గోదా అమ్మవారికి ఎం.వి.రమణ గుప్తా పాసురాన్ని సమర్పించగా మహంకాళి వాసుదేవరావు కంఠమాలను అందజేశారు. ఇంటింటా గోదా అమ్మవారు కార్యక్రమంలో భాగంగా వేముల దుర్గారావు ఇంట్లో గోదా అమ్మవారి విగ్రహాన్ని ఉంచి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వికాస తరంగణి సభ్యులు, శ్రీరామరామానుజ సుప్రభాత సేవా సంఘం, ఆలయ నిర్వాహక కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



మధిర: అన్నదానం చేస్తున్న భక్తులు

బంజారాకాలనీ(మధిర పట్టణం), న్యూస్‌టుడే: పేదల కడుపు నింపే అన్నదానం అన్ని దానాలకన్నా మహాదానం అని బంజారాకాలనీ శ్రీలక్ష్మీపద్మావతీ సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడు కళ్యాణం పుల్లారావు పేర్కొన్నారు. మధిర బంజారాకాలనీ ఆలయం వద్ద శనివారం పేదలకు ఏర్పాటు చేసిన అన్నదానాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. దాతలు చేడే అర్జున్, లక్ష్మీ శ్వేత, లక్కిరెడ్డి శ్రీనివాసరెడ్డి, వెంకటనర్సమ్మ, దోసపాటి ప్రభాకర్‌రావు, లక్ష్మీ, గూడూరు మధుబాబు, అనురాధ, యరమల శ్రీనివాసరెడ్డి, సరస్వతి, పి.సూరిబాబు ఆర్థిక వితరణతో ఈ అన్నదానాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు శ్రీనివాసుల అనంతాచార్యులు, గంగవరపు వీరారెడ్డి, గడ్డం జ్యోతి, రాజేశ్వరి, కృష్ణసూరి పాల్గొన్నారు.